విశాలాంధ్ర
పాఠకులకు
ప్రకటనకర్తలకు
ఏజెంట్లకు
రచయితలకు
మా ఉగాది
శుభాకాంక్షలు

VISALAANDHRA Phone No 75301 **** Regd No H/VJ47

విశాలాంధ్ర

సంపుటి 26 సంచిక 322 | విజయవాడ 20—3—1977 ఆదివారం | 10 పేజీలు 40 పైసలు

203904

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన
కలంకారీ వస్త్రములు
విజయవాడ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో నెం. 180 స్టాలుకు దయచేయండి కలంకారీ బెడ్‌షీట్లు చీరలు లుంగీలు టేబిల్ కవర్లు, లెనిన్ బొమ్మలు ప్రాచీన డిజైన్లు, నవీనమైన డిజైన్సులో స్టాకు వచ్చినది
మచిలీపట్నం వెజిటబుల్ కలంకారీ ఆర్ట్సు
ప్రొడక్షన్ సెంటర్, పోలవరం, కృష్ణాజిల్లా.

దేశవ్యాపితంగా 140 స్థానాలలో పోలింగ్: ఎన్నికల మూడవఘట్టం పూర్తి

న్యూఢిల్లీ, మార్చి 19

పది రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలోని 140 పార్లమెంటరీ నియోజక వర్గాలలో నేడు మూడవ ఘట్టం పోలింగ్ ముమ్మరంగా జరిగింది

నేటి మధ్యాహ్నానికే 35 శాతానికిపైగా పోలింగ్ జరిగినట్లు వివిధ ప్రాంతాలనుండి వార్తలందాయి:

మార్చి 16న జరిగిన ఎన్నికలలో ఘర్షణలవల్ల నేడు తిరిగి పోలింగు జరుగుతున్న 18 పోలింగ్ బూత్‌లలో కూడా భారీగా పోలింగ్ జరుగుతున్నట్లు తెలిసింది పశ్చిమ బెంగాల్‌లో ఐదు బూతులలో, బీహార్‌లో 11 బూత్‌లలో, హర్యానా, ఉత్తర ప్రదేశ్ లలో ఒక్కొక్క బూత్‌లో నేడు తిరిగి పోలింగు జరిగింది.

గుజరాత్‌లో

గుజరాత్‌లోని 13 నియోజక వర్గాలలో నేడు పోలింగ్ ప్రారంభమైన మొదటి నాలుగు గంటలలో 25 నుండి 35 శాతం వరకూ పోలింగ్ జరిగింది.

గాంధీనగర్ నియోజకవర్గంలో మధ్యాహ్నానికి 35 నుండి 40 శాతం పోలింగ్ జరిగింది అహ్మదాబాద్ నియోజకవర్గంలోని మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రాంతాలైన రాయ్‌పూర్ - ఖాడియాలలో మొదటి మూడు గంటల లోనే 40 శాతం ఓట్లు పోలయ్యాయి.

బరోడా, సూరత్ రాజ్‌కోట భావనగర్ జామ్‌నగర్ నియోజక వర్గాలలో కూడా పోలింగ్ ముమ్మరంగా ప్రారంభమైంది మధ్యాహ్నానికి 30 శాతం ఓట్లు పోలయ్యాయి.

మధ్యప్రదేశ్‌లో మధ్యాహ్నానికల్లా 35 శాతం పోలింగ్

భోపాల్ మార్చి 19

మధ్యప్రదేశ్‌లోని 15 నియోజకవర్గాలలోను మరో రెండు ప్రాంతాలలో నేడు జరిగిన రెండవ తుదిదఫా పోలింగ్‌లో మధ్యాహ్నానికల్లా 90 లక్షల మంది ఓటర్లలో సగటున 30 నుండి 35 శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు

పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నట్లు ఇక్కడికందిన వార్తలు తెలిపాయి

పోలింగ్ ప్రారంభమైన వెంటనే కొన్ని బూత్‌లలో మందకొడిగా సాగినట్లు తెలుస్తున్నది.

విదిశ హోషంగాబాద్ ఉజ్జయినీ, జబల్‌పూర్, రాయపూర్‌లలో పోలింగ్ ముమ్మరంగా సాగుతున్నట్లు తెలుస్తున్నది

కేంద్ర సమాచార, ప్రసార శాఖమంత్రి శ్రీ వి. సి. శుక్లా వివిధ పోలింగ్ బూత్‌లను సందర్శించినట్లు రాయపూర్ నుండి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

20వ తేదీన పోలింగ్‌లో బీహార్, యు. పి. స్థానాలు

న్యూఢిల్లీ, మార్చి 19

మార్చి 20వ తేదీన బీహార్, ఉత్తర ప్రదేశ్‌లలో ఎన్నికలు జరిగే స్థానాలు ఈ క్రింది విధంగా వున్నాయి

బీహార్: బగహ (ఎస్.సి.) శివాన్ ఛప్రా, హాజీపూర్ (ఎస్. సి.) జహంగర్ పూర్, మాధేపుర, పూర్ణియా గోడ్డా భగల్ పూర్, మాంఘీర్, పాట్నా, బక్సర్, గయ (ఎస్. సి.) రాంచి జెంషెడ్‌పూర్ పలమౌ [ఎస్ సి] [మొత్తం 16 స్థానాలు] లలో ఎన్నికలు జరుగుతాయి.

ఉత్తర ప్రదేశ్: బిజ్‌నోర్ (ఎస్ సి) కంథారి జలాలాంపూర్ జలీలాబాద్ గోరఖ్‌పూర్, సాలెంపూర్, లాల్‌గంజ్ (ఎస్ సి) సైద్‌పూర్ (ఎస్ సి.) చందౌలి ఘాజీపూర్ (మొత్తం 10)

రెండవసారి చివరిగా అన్లా మిశ్రిఖ్ షాహాబాద్ బిల్హౌర్, బండా, ఫతేపూర్, కాన్పూర్ ఫరూకాబాద్, మైన్‌పురి ఇటావా, అలీఘర్, ఖుర్జా (ఎస్ సి) బులంద్‌షాహర్ హరిద్వారా (మొత్తం 14).

మూడవది చివరి పోలింగు బరేయిల్లీ, రాబర్ట్స్ గంజ్‌లలో జరుగుతుంది.

ఎన్నికల ఫలితాల ప్రకటన సమయాలు

హైదరాబాద్ మార్చి 19

ఆంధ్ర ప్రదేశ్‌లో మార్చి 16న పోలింగ్ జరిగిన 42 పార్లమెంటరీ నియోజక వర్గాల్లోని అధిక నియోజకవర్గాల ఫలితాలు మార్చి 20వ తేదీన ఈ క్రింద తెలిపిన సమయాల్లో తెలువగలవని తెలుస్తున్నది

మార్చి 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు సికింద్రాబాద్, నిజామాబాద్ ఆదిలాబాద్ పెద్దపల్లి కరీంనగర్ హన్మకొండ, వరంగల్ స్థానాలు 5½ గంటలకు పార్వతీపురం, బొబ్బిలి, మచిలీపట్నం, విజయవాడ స్థానాలు. 6 గంటలకు, శ్రీకాకుళం, కాకినాడ రాజమండ్రి మెదక్, ఖమ్మం స్థానాల ఫలితాలు ప్రకటించవచ్చు.

హిందూపూర్, అనంతపూర్, సిద్దిపేట సాయంత్రం ఏడు గంటలకు, అమలాపురం, 7½ గంటలకు, నెల్లూరు, నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్ 8 గంటలకు, తెనాలి, గుంటూరు నరసరావుపేట కర్నూలు నంద్యాల 9 గంటలకు, అనకాపల్లి 10 గంటలకు విశాఖపట్నం 11 గంటలకు తిరుపతి చిత్తూరు. 11½ గంటలకు ప్రకటిస్తారు

కడప నియోజకవర్గ ఫలితం 21వ తేదీ ఉదయం 8 గంటలకు, హైదరాబాద్ నియోజకవర్గ ఫలితం 21వ తేదీ ఉదయం 9 గంటలకు నల్గొండ, మిర్యాలగూడ, భద్రాచలం. నర్సాపూర్. ఏలూరు, రాజంపేట ఫలితాలు 21 ఉదయం 10 గంటలకు ప్రకటిస్తారు.

బాపట్ల, ఒంగోలు ఫలితాలు 21వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ప్రకటించబడతాయి

కేరళలో మధ్యాహ్నానికే 35 శాతానికి పైగా పోలింగ్

తిరువనంతపురం మార్చి 19

నేడు కేరళలో ఒకేసారి జరుగుతున్న లోకసభ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో మధ్యాహ్నానికల్లా 1 కోటి 14 లక్షల 60 వేల మంది ఓటర్లలో 3వ వంతుకు పైగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమైన అనంతరం 5 గంటలలోనే 35 శాతం మంది పోలింగ్‌లో పాల్గొన్నట్లు అంచనా

20 లోక్‌సభ స్థానాలు 140 శాసనసభ స్థానాలకు జరుగుతున్న పోలింగు ముమ్మరంగాను ప్రశాంతంగాను సాగుతున్నట్లు యిక్కడి అధికారవర్గాలు తెలిపాయి

మొత్తం ఓటర్లలో సగానికన్నా ఎక్కువగా వున్న మహిళలు పెద్ద సంఖ్యలో పోలింగులో పాల్గొంటున్నారు

తిరువనంతపురంలో నేటి ఉదయం ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్, విద్యుత్ మంత్రి శ్రీ యం యన్. గోవిందన్ నాయర్, వర్క్స్ మంత్రి శ్రీ కె పంకజాక్షన్, ఆర్చిబిషప్ మార్ గ్రెగరిస్, కేంద్ర మాజీమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్‌లు వున్నారు.

ఎర్నాకుళం ఆర్చిబిషప్ డాక్టర్ జోసెఫ్ కొచ్చిన్‌లోని ముస్లిం పాఠశాల బూత్‌లో ఓటు వేశారు. కేంద్ర సహాయమంత్రి శ్రీ ఎ సి జార్జి ఎర్నాకుళం సమీపంలో ఎడపల్లిలోని బూత్‌లో ఓటు వేశారు.

కోజికోడ్ జిల్లాలో పోలింగు ప్రారంభమైన మొదటి 3½ గంటలలోనే దాదాపు 30 శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి

ప్రిసైడింగ్ అధికారి మార్పు

కోజికోడ్, మార్చి 19

బల్లుసెరి నియోజక వర్గంలోని ఒక పోలింగ్ బూత్ ప్రిసైడింగ్ అధికారి ప్రవర్తన సరిగా వుండక పోవడంతో నేడు పోలింగ్ ప్రారంభం కావడానికిముందు మరో అధికారిని నియమించారు

అదే నియోజకవర్గంలో మరో పోలింగ్ బూత్‌కు ఓటు వేయడానికి వచ్చిన ఒక మార్క్సిస్టుపార్టీ కార్యకర్తను ప్రశ్నించడానికి కస్టడీలోకి తీసుకున్నారు. అతనివద్ద ఒక కత్తి మరికొన్ని మారణాయుధాలు దొరికాయి.

కన్ననూరు జిల్లాలో పరింగలం నియోజక వర్గంలో దొంగ ఓటు వేయడానికి వచ్చిన ఒక వ్యక్తిని అరెస్టు చేశారు.

ఉగాదిశుభాకాంక్షలతో
నటీ నటులు కావలెను
M. H S ప్రొడక్షన్స్‌వారు సమర్పించు
జీవన బాట
ఈ చిత్రం పాత క్రొత్త నటీనటుల సమ్మేళనముతో నిర్మించబడుతుంది.
ఏప్రిల్ నెలలో సెట్స్‌కు వెళ్ళనున్న ఈ చిత్రంలో జమిందార్, హీరో, హీరోయిన్స్ డ్యాన్సరు ఎస్ ఐ, విలన్స్ పాత్రలకు ఉత్సాహ వంతులైన నటీనటులు ఈ క్రింది చిరునామాకు తెలకాగితంపై అనుభవము, చదువు, వయస్సు ఎత్తు ఫుల్ ఫోటో ఆఫ్ (బస్ట్) ఫోటో లను జతపరిచి 29-3-77 తేదీ లోగా పంపగోర్రాము. నాటక అనుభవము లేనివారుకూడా పంపవచ్చును నటీనటులు మద్రాస్ ఆఫీసుకు డైరక్టుగా వచ్చి మాట్లాడవచ్చునని నిర్మాతలు సంకల్పించారు ఆంధ్రలో పూర్తిగా అవుట్‌డోర్‌నే నిర్మిస్తారు
ఇట్లు,
స్క్రీన్‌ప్లే దర్శకత్వం ·
మాటూరి హేమచంద్రసర్కార్
M H S ప్రొడక్షన్స్
వెస్ట్ స్ట్రీట్, భగవతి నివాస్, 23 నాగార్జుననగర్,
రంగరాజపురం మద్రాస్ - 24
నిర్మాతలు: ఎ. ప్రసాదరావు, మాటూరి హేమచంద్ర సర్కార్
పర్యవేక్షణ ? సంగీతం ? ఫోటోగ్రఫి ?

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు
SRMT
ఉగాది శుభాకాంక్షలు
శ్రీ రామవాసు మోటారు ట్రాన్స్‌పోర్టు ప్రయివేట్ లిమిటెడ్
కాకినాడ-1

విశాలాంధ్ర

1977 మార్చి 20 ఆదివారం

సహకార రంగంలో పరపతి

గ్రామీణ ప్రాంతాలలో బలహీనవర్గాలవారి వివిధ అవసరాలకు తగు పరపతి సౌకర్యాల కల్పనకు వీలుగా సహకార సంఘాల ఆర్థిక సౌష్ఠవాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యిటీవలి కాలంలో కొన్ని నిర్ణయాలు చేశాయి. 20 అంశాల కార్యక్రమంలో భాగంగా గ్రామీణ రుణభారాన్ని దశలవారీగా రద్దు చేయాలన్న ప్రతిపాదన మేరకు భూమిలేని వ్యవసాయ కార్మికులు, చేతివృత్తులవారు పేద రైతాంగం చెల్లించాల్సిన రుణాలపై ముందు మారిటోరియం తర్వాత పూర్తిగా రద్దుచేస్తూ వివిధ రాష్ట్రాలు చట్టాలు చేశాయి మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు యిలాంటి అప్పులు సుమారు ఆరుకోట్ల రూపాయల మొత్తాలను రాబట్టుకోడానికిగాను కోర్టుల్లో వివిధ దశల్లో వున్న సుమారు 25 వేల దావాలకు దీనిని వర్తింప చేయడం జరిగింది

గ్రామీణ రుణభార విమోచన అన్నది సమగ్ర వ్యూహంతో సమర్థవంతమైన కార్యాచరణతో లక్ష్యశుద్ధి, దీక్షలతో పూనుకొన్నపుడు మాత్రమే పరిష్కారం కాగల క్లిష్టసమస్య సాంప్రదాయకంగా వడ్డీవ్యాపారులు భూస్వాములపై ఆధారపడుతోన్న నిరుపేద వర్గాలకు మారిటోరియం వగైరా చర్యలవల్ల తొలిదశలో కొంత వెసులుబాటు కలిగిన మాట వాస్తవమే కాని ప్రత్యామ్నాయ పరపతి సౌకర్యాలను రూపొందించడంలో జరిగిన, జరుగుతున్న జాప్యంవల్ల ఏర్పడిన శూన్యస్థితి కొన్ని కొత్త యిబ్బందులను సృష్టించిందనడం కూడా అంతే యథార్థం. నిత్యనైమిత్తికాది వినిమయావసరాలకు, అలాగే ఉత్పాదక అవసరాలకు ఈ వర్గాలకు వ్యవస్థాగతమైన పరపతి సౌకర్య విస్తరణకు సంబంధించి ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ బి. శివరామన్ నాయకత్వాన ఉన్నతాధికార సంఘం పరిశీలించి ఒక నివేదికను తయారుచేసింది అందులోని ప్రతిపాదనలలో సహకార రంగంలో పరపతి ఏర్పాట్లను పెంపొందించడం ద్వారా మారిటోరియం అనంతర కాలంలో గ్రామీణ పేదవర్గాలు ఎదుర్కొంటున్న యిబ్బందులను తొలగించాలన్నది ముఖ్యమైనది.

ఈ విషయమై తగు చర్యలు తీసుకోడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక మంత్రులు సమావేశం నిరుడు బెంగుళూరులో జరిగింది ఈ సందర్భంగా గ్రామీణ పేద వర్గాలకు ప్రాధాన్యం కలిగించేవిధంగా సహకారసంఘాల పునర్వ్యవస్థీకరణ, అలాగే వాటి ఆర్థిక సౌష్ఠవాన్ని మెరుగుపరచడం మొదలైన అంశాలకు సంబంధించి కొన్ని నిర్ణయాలు రూపొందించబడ్డాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనా సంబంధమైన, శాసన పరమైన కొన్ని చర్యలు తీసుకొన్నాయి సహకార సంఘాల ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు పెట్టుబడుల పెంపుదలకు అదనపు సాయం యివ్వడానికి తాజాగా రిజర్వ్ బ్యాంక్ తీసుకొన్న నిర్ణయం కూడా యిందు కనుగుణమైనదే కేవలం ఆర్థిక వనర్ల పెంపుదల వల్లనే సహకార సంఘాలు బలహీన వర్గాల ప్రయోజనాలను పరిరక్షణలో కృతకృత్యం కాలేవు వ్యవస్థాగతమైన మార్పుల ద్వారా వారికి ఈ సంఘాల నిర్వహణలో నిర్ణయాత్మకంగా వ్యవహరించ గల అవకాశాలు కలిగించినపుడే గ్రామీణ రుణభార విమోచన లక్ష్యం దిశగా పురోగతి సాధ్యం.

తన స్వంత బలంపైనే నిలిచిన కమ్యూనిస్టుపార్టీ

ఖమ్మం నియోజకవర్గంలో పోటీలు చేసిన పార్టీల తీరుతెన్నులు

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం, మార్చి 18

పార్లమెంటు ఎన్నికలలో ఖమ్మం నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ తన స్వంత బలంపైననే ఆధారపడి పోటీచేసి చివరిదాకా పోరాడి తన ఓట్లను పోలు చేయించుకున్నది ఎన్నికల ప్రారంభంలో కొంతమందికాంగ్రెస్ అసమ్మతి వర్గీయులు కమ్యూనిస్టుపార్టీకి సహాయపడతారనుకున్న వారంతా చివరకు జనతాగాలిలో కొట్టుకొనిపోయి మార్క్సిస్టు పార్టీ అభ్యర్థికి బాహాటంగా ప్రచారంచేశారు చివరకు కమ్యూనిస్టుపార్టీ ఒంటరిగానే రంగంలో నిలిచింది పార్టీ కార్యకర్తలంతా పట్టుదలగా పనిచేసి పేద ప్రజల ఓట్లు పోలు చేయించుకున్నారు. పార్టీకి శాఖలు లేని గ్రామాల్లో కూడా ఎన్నికల ప్రచారంతో పూర్తిగా శాఖలు ఏర్పాటుచేసుకునే అవకాశం చిక్కిందని కార్యకర్తలు చెప్పారు.

మార్క్సిస్టు పార్టీ

ఉభయ పార్టీలు కలిస్తే కాంగ్రెసును ఓడించవచ్చని కమ్యూనిస్టుపార్టీ ఎంత చెప్పినా వినిపించుకోకుండా జనతాపార్టీ అండతో మార్క్సిస్టుపార్టీ పోటీలో దిగింది. నామినేషను వేసిన తొలిరోజుల్లో ఇప్పటి "జనతా"గాలి అంతగా లేకపోయినా ఒక సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి ప్రచారం ఉధృతమయ్యేసరికి ఇప్పటి కమ్యూనిస్టు వ్యతిరేకతంతా రంగంలో దిగి మార్క్సిస్టు పార్టీ అభ్యర్థిని బలపరిచారు అనేకమంది భూస్వాములు పెట్టుబడిదారులు, బ్లాక్ మార్కెటుదారులు తమకున్న అర్థబలం, అంగబలంతో రంగంలోకిదిగి మార్క్సిస్టుపార్టీ అభ్యర్థికి ప్రచారం చేశారు ఇప్పటిదాకా నక్సలైట్లుగా వున్నవారంతా తమ చొక్కాలకు జైప్రకాశ్ బ్యాడ్జీలతోపాటుగా 'సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు' కలిగిన ఎన్నికలగుర్తు పెట్టుకొని బాహాటంగా పనిచేశారు. చివరకు ఏనాడూ కమ్యూనిస్టుపార్టీని సమీపంలోకి రానీయకుండా కాంగ్రెసు భక్తులుగావున్న ఖమ్మం వర్తక సంఘంవారు కూడా తీర్మానించుకొని తమ జేబులకు "ఆవు-దూడ" గుర్తు పెట్టుకొని మార్క్సిస్టుపార్టీకి ఓటు వేయించారు.

కాంగ్రెసు జీపుల్లో — మార్క్సిస్టుపార్టీ ప్రచారం

పోలింగు సమీపిస్తున్న చివరి రెండు రోజుల్లో ఇప్పటి అంతకు ముందు కాంగ్రెసుకు ప్రచారకులుగా వున్నవారు అనేకమంది కాంగ్రెసు జీపుల్లో వెళ్ళి మార్క్సిస్టు పార్టీకిప్రచారంచేశారు ముఖ్యంగా కాంగ్రెస్ శాసనసభ్యుడుగావున్న శ్రీచేకూరి కాశయ్య బాహాటంగా రంగంలో దిగి తన వర్గాన్నంతా ఎన్నికల పోరాటంలో నిలిపి మార్క్సిస్టుపార్టీకి ఓట్లు వేయించారు ఎన్నికల అనంతరం ఇతనిని కాంగ్రెస్‌నుండి తొలగించారు వీరితో పాటుగా సరికొత్త వర్గానికి చెందిన కాంగ్రెస్ వారంతా మార్క్సిస్టు పార్టీకి ఓటు వేయించారు చివరకు మొన్నటిదాకా శ్రీ కొండలరావుకు భక్తులుగావున్న కాంగ్రెస్‌వారు కొంతమంది మార్క్సిస్టు పార్టీకి ఓటువేయించడం విచిత్రంగా వున్నది.

గ్రామీణ ప్రాంతాలలో భూసంస్కరణల చట్టంక్రింద మిగులుభూమి కలిగివున్న భూస్వాములంతా ఏకమై కాంగ్రెసుకు వ్యతిరేకంగా మార్క్సిస్టుపార్టీ అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం చేశారు తమ భూములు దక్కించుకోవాలంటే జనతాపార్టీ బలపర్చిన అభ్యర్థి గెలవడం మంచిదని వారు బాహాటంగా చెప్పారు మార్క్సిస్టు పార్టీ అభ్యర్థి ఎన్నికల్లో డబ్బు ధారావాహికంగా ఖర్చుపెట్టారని చాలామంది చెప్పుకుంటున్నారు.

ఇన్ని పార్టీలు, గ్రూపులు, భూస్వాములు, బ్లాక్‌మార్కెట్టుదారులు, వ్యాపారస్తులు కలసి ప్రచారం చేసినందువల్ల తమ గెలుపు ఖాయమని మార్క్సిస్టుపార్టీ చెప్పుకుంటున్నది.

పోటీ చేసిన కాంగ్రెస్‌పార్టీ తాను ఈ నియోజకవర్గంలో 3 లక్షల మెజార్టీతో గెలుస్తానని మొదట చెప్పుకున్నప్పటికీ చివరకు కాంగ్రెస్ వర్గమంతా 'తప్పెటక్కిడే' మాదిరిగా ఎగిరిపోతుండే సరికి చివరకు ఎలాగైనా గెలవాలని వారికి బలమైన కేంద్రాలలో గట్టి బందోబస్తుతో ప్రచారం చేసుకొని తమకున్న పరపతిని వినియోగించి ఓట్లు పోలు చేయించుకున్నారు చివరకు పోలైన ఓట్ల వివరాలు తెలిసేదాకా గెలుపు గురించి నమ్మకంగా చెప్పలేకపోయినా 4 లక్షల 18 వేల ఓట్లు పోలయ్యాయని తెలిసిన తరువాత తమ గెలుపు ఖాయమని కాంగ్రెస్‌వర్గాలవారు నమ్మకంగా వున్నారు.

పోలైన ఓట్లు

ఈ నియోజకవర్గంలో 5 లక్షల 90 వేలకుపైగా వున్న ఓట్లలో 4,18 935 ఓట్లు పోలయినవి వీటిలో ఖమ్మం శాసనసభ నియోజకవర్గంలో 60 914, పాలేరు, 65 053, మధిర 71 827, సత్తుపల్లి 69 182, కొత్తగూడెం 51,780, సుజాత్‌నగర్ 53 279, ఇల్లెందు 47000, పోలయినవి.

భద్రాచలం నియోజకవర్గం

భద్రాచలం పార్లమెంటు నియోజకవర్గంలో మొత్తంఓట్లు 5 98 779వుండగా 2,71 129 ఓట్లు పోలయినవి: వీటిలో శాసనసభ స్థానాల వారీగా పోలయిన ఓట్లు భద్రాచలం మొత్తం ఓట్లు 89456 పోలయిన ఓట్లు 45,555 బూర్గంపహాడ్ మొత్తం 72 169 పోలయినవి 41,784, పోలవరం మొత్తం 82 291. పోలయినవి 49 904, గోపాలపురం మొత్తం ఓటు 96 780 పోలయినవి 62 762 యల్లవరం మొత్తం 79, 470 పోలైనవి 28 421, చింతపల్లి మొత్తం 89 778, పోలు 28 713 పాడేరు మొత్తం87 826, పోలు : 13 993.

ఈ నెల 20వ తేదీనాడు ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు మొత్తంగా ఖమ్మంలో జరుగుతుంది అదే రోజు సాయంత్రం 6 గంటలకు ఫలితాలు ప్రకటించబడతాయి.

భద్రాచలం నియోజకవర్గానికి సంబంధించి ఆయా శాసనసభ నియోజకవర్గాల్లో వున్న తాలూకా కేంద్రాలలో 20 తేదీనాడు లెక్కింపు ప్రారంభమై 21వ తేదీనాడు ఫలితాలు ప్రకటించవచ్చునని.

ఎన్నికలముందు వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వోద్యోగులకిచ్చిన రాయితీలు

న్యూఢిల్లీ, మార్చి 18

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు రాయితీలు కల్పిస్తూ కొన్ని చర్యలు తీసుకున్నాయి. ఒకవైపు నిర్బంధ పొదుపు పథకాన్ని కొనసాగించడం అత్యవసర పరిస్థితి కాలంలో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలపై ఆంక్షలు మరోవైపు తిరిగి ధరల పెరుగుదలతో కార్మికులు, ఉద్యోగులు తీవ్ర అసంతృప్తికి లోనైన దృష్ట్యా ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన రాయితీలకు సహజంగానే ప్రాముఖ్యత వుంది రాష్ట్రాల వారీగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన రాయితీలను ఈ దిగువ విధంగా వున్నాయి

ఉత్తరప్రదేశ్

డి ఎ వాయిదాలు : ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులు ఎయిడెడ్ విద్యా సాంకేతిక సంస్థల టీచర్లకు అదనపు డి ఏ. లోని మిగిలిన నాలుగు వాయిదాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది ఈ డి ఎ చెల్లింపు గత జనవరి నుండి అమలులోకి వస్తుందని ముఖ్యమంత్రి శ్రీ నారాయణదత్ తివారి ప్రకటించారు ఈ చెల్లింపు వల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి రు 7 30 కోట్లు అదనంగా వ్యయమవుతుంది 11 50 లక్షల మంది ఉద్యోగులకు లాభం చేకూరుతుంది ఈ పెంచిన డి ఎ. నాలుగు వాయిదాలలో 50 శాతం మొత్తం నిర్బంధ డిపాజిట్ పథకం కింద మదుపు చేస్తారు మరో 25 శాతం ప్రావిడెంటు ఫండ్ ఖాతాలో జమ కడతారు మిగిలిన 25 శాతం మొత్తం మాత్రమే ఉద్యోగికి నగదు రూపంలో లభిస్తుంది

ఇంటి అద్దె అలవెన్సు :- రూ 900 వేతనంపొందే రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సుసౌకర్యం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది సవరించిన ఇంటి అద్దె అలవెన్సు రేట్లు 1974 జనవరి నుండి అమలులోకి వస్తాయి లక్షకు పైగా జనాభా వున్న పట్టణాలలోని ఉద్యోగులకు యిది వర్తిస్తుంది. కాన్పూర్, ఆగ్రా, వారణాసి, అలహాబాద్, లక్నోలలో ఈ రేటు జీతంలో 15 శాతం లక్ష జనాభా ఆ పైబడిన 17 పట్టణాలలో ఈ రేటు జీతంలో 7 5 శాతంగా వుంటుంది

విద్యుత్‌వుద్యోగులకు క్స్ గ్రేషియా :- 1975-76 సంవత్సరానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులోని లక్ష మంది ఉద్యోగులకు నాలుగు శాతం ఎక్స్‌గ్రేషియా చెల్లింపును కూడా ముఖ్యమంత్రి తివారీ ప్రకటించారు 1974-75 లో మంజూరు చేసిన రీతిలోనే రోజువారి వేతనాల క్రింద పని చేసే వారితోసహా బోర్డు వుద్యోగులందరికీ ఎక్స్‌గ్రేషియా వర్తిస్తుంది దీనివల్ల బోర్డుకు రు 135 లక్షలు అదనంగా వ్యయమవుతుంది

ఉపాధ్యాయులకు :- ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు టీచర్లకు యుజిసి సిఫార్సు చేసిన పే స్కేళ్ళను 1973 జనవరి నుండి యివ్వాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ నిర్ణయంవల్ల రాష్ట్రప్రభుత్వఖజానాకుసంవత్సరానికిరు 80 లక్షలు అదనంగా ఖర్చవుతుంది రాష్ట్రంలో 27 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 900 మంది టీచరు ప్రిన్సిపాల్స్ పని చేస్తున్నారు.

ఈ సంవత్సరం మార్చి 1 తర్వాత రిటైరయిన హయ్యర్ సెకండరీ పాఠశాలలటీచరు ప్రిన్సిపాల్స్‌కు ప్రభుత్వ ఉద్యోగుల వలెనే పింఛను లభిస్తుంది దీనివల్ల 2 50 లక్షల మంది ప్రాథమిక పాఠశాలల టీచర్లు 67 వేల మంది సెకండరీ 40వేల మంది జూనియర్ హైస్కూల్ టీచర్లకు లాభం కలుగుతుంది వీటివల్ల సంవత్సరానికి సుమారు రు. 3 కోట్లు అదనంగా ఖర్చవుతుంది వచ్చే 35 సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం రు 170 కోట్ల అదనపుభారాన్ని భరించాల్సి వుంటుంది

పంజాబ్

పే స్కేళ్ళ సవరింపు : పంజాబ్‌లోని వివిధ కేటగిరీల అధికారులు, ఉద్యోగుల పే స్కేళ్ళను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ జీతాలను పెంచాలని వివిధ యూనియన్లు అసోసియేషన్లు నుండి విజ్ఞప్తులు వచ్చాయని ముఖ్యమంత్రి శ్రీ జియాని జైల్‌సింగ్ చండీఘర్‌లో యిటీవల చెప్పారు ఈ పే స్కేళ్ళ సవరింపువల్ల ఆరోగ్య, పోలీస్, ఎక్సైజ్ రెవిన్యూ,పౌర సరఫరాలు, ప్రజా సంబంధ శాఖలలోని అధికారులు వుద్యోగులు, వైద్య కళాశాలల లోని టీచర్లకు లాభం కలుగుతుంది.

కర్నాటక

లెక్చరర్లకు యు జి సి స్కేళ్ళు : కర్నాటకలో వ్యవసాయ విశ్వవిద్యాలయంతో సహా నాలుగు యూనివర్శిటీల టీచింగు సిబ్బందికి యూనివర్శిటీ గ్రాంట్సుకమిషన్ సిఫారసు చేసిన సవరించిన పే స్కేళ్ళు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ సవరించిన స్కేళ్ళు 1977 జనవరి 1 నుండి అమలులోకి వస్తాయని ముఖ్యమంత్రి దేవరాజ్ ఉర్సు చెప్పారు

రాజస్థాన్

రాజస్థాన్‌లోని 60 వేల మంది రాష్ట్ర ప్రభుత్వ వర్క్‌చార్జిడ్ వుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పే స్కేళ్ళను ప్రకటించింది. యివి 1976 సెప్టెంబర్ 1 నుండి అమలులోకి వస్తాయని ప్రకటించబడింది. 10 20 30 సంవత్సరాల సర్వీసువున్న వుద్యోగులు వరుసగా 1, 2 3 వాయిదాల సహాయం పొందుతారు ప్రతి వుద్యోగికి కనీస సహాయం రు 14 వుంటుంది నూతన స్కేళ్ళ వల్ల ప్రభుత్వ ఖజానాకు సంవత్సరానికి అదనంగా రు 1 80 కోట్లు వ్యయమవుతుంది నూతన స్కేళ్ళవల్ల పి డబ్ల్యుడి ఇరిగేషన్ వాటర్‌వర్క్స్ శాఖలలోను రాణా ప్రతాప్ సాగర్, జవహర్‌సాగర్, రాజస్థాన్ కెనాల్ ప్రాజెక్టు, [illegible] మహిబజాజ్ సాగర్ ప్రాజెక్టులలో పని చేసే వుద్యోగులు లాభం పొందుతారు.

రూర్కెలా ఉక్కుకర్మాగారం

బోనస్ :- రూర్కెలా ఉక్కు కర్మాగారం, ఎరువుల కర్మాగారం, గనులలో పనిచేసే 36 400 మంది ఉద్యోగులకు 1976-77లో వారి పని నైపుణ్యాన్నిబట్టి బోనస్ యివ్వబడుతుంది. ఈ నిర్ణయంవల్ల ఉక్కు కర్మాగారానికి అదనంగా రు 1కోటి వ్యయమవుతుందని ఒక ప్రకటనలో తెలియజేయబడింది ఈ సంవత్సరాంతానికి ఉత్పత్తినిబట్టి ఉద్యోగులు అదనంగా రు. 15 లక్షలు పొందగలరని కూడా ఆ ప్రకటన తెలిపింది.

కేంద్ర ప్రభుత్వం

కుటుంబ నియంత్రణ : కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలు జేయకపోతే కేంద్రప్రభుత్వోద్యోగులకు ప్రకటించిన నిరుత్సాహకాలను ప్రభుత్వం ఉపసంహరించుకొంది.

1977 సెప్టెంబరు 30వ తారీఖు కు ముగ్గురు లేదా అంతకంటె ఎక్కువ మంది పిల్లలున్న కేంద్ర ప్రభుత్వోద్యోగులు స్టెరిలైజేషన్ చేయించుకుని సర్టిఫికెటు దాఖలు చేయకపోతే ప్రభుత్వ క్వార్టర్ల కేటాయింపు, గృహనిర్మాణానికి పండుగలకు అడ్వాన్సులు, రవాణా వాహనాలు టేబుల్ ఫాన్‌ల కొనుగోలుకు అడ్వాన్సుల సౌకర్యాన్ని పొందేందుకు అనర్హులని ప్రకటించబడింది. ప్రస్తుతం ఈ నిరుత్సాహకాలనన్నింటినీ రద్దుచేశారు.

(ఐ పి. ఏ.)

మెమొరాండం

మచిలీపట్నం, మార్చి 18

14 శాతం హెచ్. ఆర్. ఎ చెల్లింపు, కుటుంబ సంక్షేమ పథకం కుటుంబ పెన్షన్ పథకం, వర్తింపజేయాలని నాన్ టీచింగ్ సిబ్బందికి డి ఎ మెర్జిడ్ స్కేల్స్ అమలు జరపాలని కోరుతూ 700 మంది ఎయిడెడ్ టీచర్ల సంతకాలతో కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారికి ఒక మెమొరాండం సమర్పించారు.

పొదుపు మొత్తాలవసూళ్ళు 24 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ మార్చి 17

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని జాతీయ పొదుపు మొత్తాల సంస్థ కృషి ఫలితంగా పొదుపు మొత్తాల సేకరణలో ప్రశంసనీయమయిన అభివృద్ధి కన్పించింది

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం క్రింద యీ ఆర్థిక సంవత్సరం మొదటి పదిమాసాలలో సేకరించిన మొత్తం వెనుకటి ఆర్థిక సంవత్సరములో అదే కాలములో సేకరించిన మొత్తముకంటె 24 శాతం పెరిగింది సేకరించినమొత్తము రు 247 కోట్లు అనగా వెనుకటి సంవత్సరపు మొత్తము కంటె రు 48 కోట్లు ఎక్కువ పెరిగింది

చిన్న మొత్తాల పొదుపు పథకంతోపాటు వివిధ పథకాల క్రింద యీ సంస్థ సేకరించిన పొదుపు మొత్తాలు 1,314 కోట్లకు పెరిగాయి పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులలో నిల్వలు రు 70 కోట్లు నేషనల్ పొదుపు ఖాతాలలో నిల్వలు 21 కోట్లు పొదుపు సర్టిఫికెట్ల రూపంలో పెట్టుబడులు రు 14 కోట్లు పెరిగాయి. పోస్టాఫీసు టైమ్ డిపాజిట్ల ఖాతా క్రింద నిల్వలు రు 100 కోట్లు పెరిగాయి

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ నియమించిన ఏజంటు సేకరిస్తున్న మొత్తంలో కూడా పెరుగుదల కల్పిస్తున్నది గత ఏడాది వీరు సేకరించిన పొదుపు మొత్తాలు రు 139 కోట్లుమాత్రమేకాగా ఈ సంవత్సరం డిసెంబరు నాటికే వీరు సేకరించిన మొత్తం రు 160 కోట్లకు మించింది

అదనపు కరువుభత్యం మొత్తాలను ప్రభుత్వం సిబ్బందికి చెల్లిస్తున్న సందర్భంలో అందులో కొంత భాగాన్ని వీరు పొదుపు చేసేటట్లు ప్రోత్సహించడానికై ఈ సంస్థ తన దృష్టిని ప్రభుత్వ కార్యాలయాలపైనా ప్రభుత్వ రంగం సంస్థలపైనా మళ్ళించింది

కొండవీటి వెంకట కవికి సన్మానం

సత్తెనపల్లిలో

సత్తెనపల్లి, మార్చి 18

కవిరాజు - కళాప్రపూర్ణ శ్రీ కొండవీటి వెంకట కవికి సత్తెనపల్లిలో యిటీవల ఘన సన్మానం జరిగింది

స్థానిక శ్రీ శరభయ్య గుప్త హైస్కూలు ఆవరణలో జరిగిన సభకు సినీనటుడు పద్మశ్రీ ఎన్. టి రామారావు అధ్యక్షత వహించారు అంతకు ముందు శ్రీ వెంకటకవి, శ్రీ రామారావులను పుర వీధులలో ఊరేగించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టర్ రావుల వెంకటప్పు స్వాగతం చెప్పారు కార్యదర్శి శ్రీ తలశిల బసవ పూర్ణయ్య నివేదిక చదివారు.

కళావాచస్పతి శ్రీ కె. జగ్గయ్య సభను ప్రారంభించారు శ్రీ అమ్మలమడక మాధవ రామశర్మ, శ్రీ వాలాల గోపాల కృష్ణయ్య ప్రసంగించారు. సినీ నిర్మాత శ్రీ ఎ పుండరీకాక్షయ్య అభినందన సంచికను ఆవిష్కరించారు

సన్మాన సంఘం తరపున శ్రీ మదలపాటి సాంబయ్య సన్మాన పత్రాన్ని డాక్టర్ కొడాలి రంగారావు నూతన వస్త్రాలను శ్రీ వెంకటకవికి సమర్పించారు

స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ మద్ది ఆదినారాయణ వందన సమర్పణ చేశారు.

కర్నాటకలో పోలింగ్ తుదిపట్టం ప్రశాంతంగా ముగింపు

మధ్యాహ్నానికి 30 శాతానికి పైగా పోలింగ్

బెంగుళూరు మార్చి 19

కర్నాటకలో నేటి మధ్యాహ్నానికి 30 శాతానికి పైగా పోలింగులో పాల్గొన్నారు ఈరోజు 14 లోక్‌సభ స్థానాలకు పోలింగు జరిగింది నేటితో రాష్ట్రంలో పోలింగ్ తుదిఘట్టం ముగిసింది

రాష్ట్రం మొత్తంమీద పోలింగు ముమ్మరంగాను ప్రశాంతంగాను జరిగిందని అధికార్లు వెల్లడించారు

పోలింగు ప్రారంభం కావడానికిముందే పల్లెల్లోను, పట్నాల్లోనూ ఓటర్లు బారులుతీరి నిలుచున్నారు

బెంగుళూరు సౌత్ నియోజకవర్గంలో నిముషానికొక ఓటు కంటె ఎక్కువే పోలయ్యాయి.

ధార్వార్ ఉత్తరం, షిమోగా మంగుళూరు, మైసూరు, బీజాపూర్, తుంకూరు నియోజక వర్గాలలో ముమ్మరంగా ఓట్లు పోలైనట్లు వార్తలందాయి.

షిమోగాలో మధ్యాహ్నానికే దాదాపు 40 శాతం ఓట్లు పోలయ్యాయి

హసన్‌లో 103 ఏళ్ళ వృద్ధ మహిళ వచ్చి మొదటి గంటలోనే ఓటు చేసింది.

జమ్మూ కాశ్మీరులో పోలింగ ప్రారంభం

శ్రీనగర్ మార్చి 19

జమ్మూ-కాశ్మీర్‌లో రెండవ ఘట్టం పోలింగులో శ్రీనగర్ అనంతనాగ్, జమ్మూ నియోజకవర్గాల్లోని ఓటర్లలో అత్యంత ఉత్సాహం గోచరించింది వారు నేటిపోలింగులో ఉత్సాహంగా పాల్గొన్నారు

పోలింగు కేంద్రాలు 9 గంటలకు తెరిచేటప్పటికే పెద్దసంఖ్యల్లో ఓటర్లు బారులుతీరి వున్నారు.

కేంద్ర రైల్వే మంత్రి శ్రీ మొహమ్మద్ షఫీఖురేషి పోటీచేస్తున్న అనంతనాగ్ నియోజకవర్గంలోని దుహూ గ్రామంలో 9½ గంటలకు 35 మంది స్త్రీ పురుషులు వరుసల్లో నిలుచుని వున్నట్లు వార్తలు అందాయి.

శ్రీనగర్‌లోని మారుమూల ప్రాంతాలోని పోలింగ్ బూతులవద్ద బురఖా ధరించిన స్త్రీలు బిడ్డల నెత్తుకొని వరుసలో వున్నారు

ముఖ్యమంత్రి శ్రీ షేక్ మొహమ్మద్ అబ్దుల్లా సతీమణి అక్బర్ జెహాన్ బేగమ్ పోటీచేస్తున్న నియోజకవర్గంలో మొత్తం నలుగురు వున్నారు

జమ్మూనియోజకవర్గంలోని పది పోలింగ్ కేంద్రాలను దర్శించిన సమాచార్ విలేకరి చలి విపరీతంగా వున్నప్పటికీ ప్రజలు అధిక సంఖ్యలో క్యూలో వున్నారని చెప్పారు ఉదయంపూట ఇంటిపనుల్లో వుండటంవల్ల స్త్రీలు తక్కువగా కనిపించినట్లు చెప్పారు

తమిళనాడులో

మద్రాసు, మార్చి 19

తమిళనాడులో రెండవ దఫా పోలింగ్ నేటి ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది ఇప్పుడు పోలింగ్ జరిగే 19 నియోజక వర్గాలలో 1 కోటి 34 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు

ఈ నియోజక వర్గాలలో మద్రాసునగరం లోని ఐదునియోజక వర్గాలు 10 జిల్లా ప్రధాన కేంద్రాల పట్టణాలున్నాయి.

నేటి పోలింగుతో రాష్ట్రంలో ఎన్నికల కార్యక్రమం పూర్తవుతుంది గత బుధవారం 20 నియోజక వర్గాలలో జరిగిన మొదటి దఫా పోలింగులో 1 కోటి 37 లక్షల మంది ఓటర్లలో 62 8 శాతం తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు.

నేడు రంగంలో వున్న 107 మంది అభ్యర్థులలో అనేక మంది వున్నత ప్రముఖులు వున్నారు వారిలో శ్రీ ఆర్ వెంకటరామన్ (కాం) శ్రీ ఎం కల్యాణసుందరం (కమ్యూనిస్టు) శ్రీ పి రామమూర్తి(మార్క్సి) ఆదితరులున్నారు

కాంగ్రెస్ అఖిలభారత అన్నా డి.ఎం కె కమ్యూనిస్టుపార్టీ ముస్లింలీగ్ సంఘటనతో పాటు ప్రతిపక్షాలైన జనతా, డి యం కె, మార్క్సిస్టుపార్టీల సంఘటనకూడా అన్ని స్థానాలకు తమ అభ్యర్థులను నిలబెట్టాయి

ఎన్నికలు ప్రారంభం కావడానికిముందే ప్రత్యేకించి పట్టణ ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాలముందు పొడవైన క్యూలు ఏర్పడి వున్నట్లు యిక్కడికి అందిన సమాచారంబట్టి తెలుస్తోంది

మద్రాసు స్థానాలతోపాటు నేడు పోలింగ్ జరుగుతున్న నియోజక వర్గాలలో శ్రీ పెరంబుదూరు, చెంగల్పట్టు ఆర్కోణం వెల్లూరు చిదంబరం, క్రిష్ణగిరి, సేలం. నీలగిరిస్, కోయంబత్తూరు, మదురై, తిరుచురాపల్లి, తంజావూరు పుదుకోట్టయ్ శివగంగ తిరుచెందూర్, నాగర్‌కోయిల్‌లు వున్నాయి

అస్సాంలో ఏడు స్థానాల్లో పోలింగ్ ప్రారంభం

గౌహతి, మార్చి 19

అస్సాంలో నేడు ఏడు నియోజక వర్గాల్లో పోలింగ్ ప్రారంభమైంది 4400 పోలింగ్ బూత్‌లనుండి 38 లక్షలమంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి కె బారువా పోటీచేస్తున్న నౌగాంగ్ నియోజక వర్గంలోని కాళి మందిర్ బూత్‌లో ఆయన ప్రథమంగా ఓటు చేశారు. అనంతరం శ్రీమతి ప్రియలత బారువా ఓటు చేశారు.

రద్దయిన లోక్‌సభలోని ఐదు మంది సభ్యులనలుగురుకాంగ్రెస్ ఒకరుమార్క్సిస్టు పార్టీకి చెందినవారు

ఇద్దరు మహిళలు కూడా రంగంలో వున్నారు వారు రేణుకాదేవి బర్కతకి (జనతా) శ్రీమతి రషిదా హక్ చౌదరి(కాం)

శ్రీమతి బర్కతకి గౌహతి నుండి సిల్చార్ నుండి శ్రీమతి హక్ చౌదరి పోటీ చేస్తున్నారు

శ్రీ బారువాతో పాటు శ్రీ ఇంద్రేశ్వర్ గోస్వామి (జనతా) ఇఫ్తికర్ ఇబ్నే మజ్హర్ రంగంలో వున్నారు. రంగంలో వున్న ఇతర ప్రముఖుల్లో శ్రీ తరుణ్ గోగోయ్, శ్రీ జోగన్ గగోయ్ [సి.పి ఐ] వున్నారు

పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ మందకొడిగా వుందని, గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా సాగుతుందని అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఈ రాష్ట్రంలో మొదటి ఘట్టంపోలింగ్ మార్చి 16 వ తేదీన జరిగింది.

ఏడు స్థానాల్లోను మొత్తం 19 మంది పోటీ చేస్తున్నారు భారత కాంగ్రెస్ 7, జనతాపార్టీ 5, భారత కమ్యూనిస్టుపార్టీ 2 మార్క్సిస్టుపార్టీ ఒకటి, ఇండిపెండెంట్లు ముగ్గురు ఎస్ యు సి ఐ ఒకటి పోటీచేస్తున్నారు

డిబ్రూగర్ నియోజకవర్గంలో శ్రీ హరేన్ భూమిజ్ [కాం] శ్రీ గోలప్ బర్‌బోరా (జనతా) శ్రీ నగేన్‌దాస్ [ఇండి] పోటీ చేస్తున్నారు.

మహారాష్ట్రలో

మహారాష్ట్రలో రెండవరోజు చివరిదశగా జరుగుతున్న పోలింగ్ నేడు ప్రశాంతంగా ప్రారంభమైంది. కేంద్ర విదేశాంగ మంత్రి శ్రీ వై బి చావన్ మూడవసారి పోటీ చేస్తున్న సతారా నియోజక వర్గంలో పోలింగు ప్రశాంతంగా ప్రారంభమైంది. ఈరోజు రాష్ట్రంలో 23 నియోజక వర్గాలలో పోలింగు జరుగుతోంది.

శ్రీ చావన్ పోటీ చేస్తున్న నియోజక వర్గంలో 5,86 157 మంది ఓటరు వున్నారు.

ఆయనకు జనతాపార్టీ అభ్యర్థి ప్రధాన పోటీదారుగా వున్నారు

కేంద్ర మంత్రి శ్రీ వి ఎస్ గాడ్గిల్ పోటీ చేస్తున్న బారామతి నియోజకవర్గంలో నిర్ణీత కాలంలోనే పోలింగు ప్రారంభమైంది.

అహమ్మద్‌నగరంలో శ్రీ ఎ పి షిండే [కాం] సి. పి ఐ అభ్యర్థి శ్రీ బాలాసాహెబ్ నావదిరగేవ్కర్ జనతాపార్టీ అభ్యర్థి శ్రీ మోహన్‌రావు అప్పాసాహెబ్‌గాదే పోటీలో వున్నారు.

గమనిక

ఉగాది సందర్భంగా మా కార్యాలయానికి సెలవు అయినప్పటికీ, లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రకటన దృష్ట్యా విశాలాంధ్ర యథావిధిగా వెలువడుతుంది పాఠకులు, ఏజెంట్లు గమనించగోర్తాం

— మేనేజర్

కలకత్తా సౌత్‌లో ప్రశాంతంగా తిరిగి పోలింగ్ ప్రారంభం

కలకత్తా మార్చి 19

కలకత్తా దక్షిణం ఆరంబాగ్ నియోజకవర్గాలలోని 5 పోలింగ్ కేంద్రాలలో నేటి ఉదయం ప్రశాంతంగా తిరిగి పోలింగ్ ప్రారంభమైంది

ఈ 5 బూత్‌లలో మూడు దక్షిణ కలకత్తాలోని లార్డ్‌సిన్హా రోడ్డుపైగల పాఠశాలలో వున్నాయి ఒకటి గార్డెన్ రీచ్ రోడ్‌పై వుంది ఇవన్నీ కలకత్తా దక్షిణం నియోజకవర్గంలోనివే. ఆరంబాగ్ నియోజకవర్గానికి చెందిన హుగ్లీలో గోవిందపూర్‌లోని ఒక ప్రాథమిక పాఠశాలలో 5వ బూత్ వుంది ఇక్కడ ఉదయం 7 35 గంటలకు తిరిగి పోలింగ్ ప్రారంభమైనట్లు యిక్కడి రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

పోలింగ్ కేంద్రాల నుండి బ్యాలెట్ పేపర్లను బలవంతంగా ఎత్తుకుపోయి వాటిపై ముద్రలువేసి బ్యాలెట్ పెట్టెలో వేసినట్లు రిటర్నింగ్ ఆఫీసర్లు ఫిర్యాదు చేసిన అనంతరం తిరిగిపోలింగ్ జరపాలని ఎన్నికల కమిషన్ ఉత్తర్వు చేసింది.

కలకత్తా దక్షిణంలోని 4 బూత్‌లలో తిరిగి పోలింగు జరుగుతున్న సందర్భంగా విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు వందలాది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోడానికి మూడు క్యూలలో నిరీక్షిస్తున్నారు మహిళా ఓటర్లుకూడా అత్యంత ఉత్సాహంతో పాల్గొంటున్నారు.

దాదాపు 3 వేలమంది ఓటర్లు నేటి పోలింగులో పాల్గొంటున్నారని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ హెచ్. సమద్దార్ వెల్లడించారు.

ఈ నియోజకవర్గం నుండి ప్రియరంజన్ దాస్‌మున్షి (కాం), దిలీప్‌చక్రవర్తి జనతా) సిరాకిబర్జి (ఇండి) లు పోటీచేస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లో పోలింగ్ ప్రారంభం

భోపాల్, మార్చి 19

మధ్యప్రదేశ్‌లో మిగిలివున్న 15 నియోజకవర్గాలోను, మరో రెండు నియోజకవర్గాలోని కొన్నిచోట్ల ఈరోజు ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది.

నేడు జరిగే ఎన్నికల్లో 65 మంది అభ్యర్థులున్నారు.

వారిలో ప్రముఖులు : సమాచారశాఖ మంత్రి శ్రీ వి. సి శుక్లా ఆయన ప్రధాన పోటీదారు శ్రీ పురుషోత్తమలాల్‌కౌశిక్ (జనతా), శ్రీఅరవిందనేతమ్ (కేంద్రవిద్యాశాఖ డిప్యూటీమంత్రి). శ్రీ అరవిందనేతమ్ పోటీచేస్తున్న కంకర్ నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలలో మార్చి 16 వ తేదీన ఎన్నికలు జరిగాయి.

ముందుగా పోలింగు మందకొడిగా వున్నప్పటికి తర్వాత వేగాన్ని పుంజుకున్నట్లు ఇక్కడికి వార్తలు అందాయి

జబల్‌పూర్‌లో ఉదయం మందే కొన్ని ప్రాంతాలలో ప్రజలు క్యూలో నిలబడి వున్నట్లు తెలుస్తోంది

బనారస్ హిందూ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. వి ఎస్ ఝా ప్రప్రథమంగా ఓటు చేశారు.

రాజస్థాన్‌లో

జైపూర్, మార్చి 19

రాజస్థాన్ నుండి లోక్‌సభ ఎన్నికలకు రెండవ, చివరిదశ పోలింగ్, నేటి ఉదయం ప్రారంభమయింది.

జైపూర్ నియోజకవర్గంలో పూర్తిగా మరో 23 నియోజక వర్గాలలో పాక్షికంగా నేడు పోలింగ్ జరుగుతోంది నేడు సుమారు 72 లక్షల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకుంటారు.

గుజరాత్ లో

గుజరాత్‌లో నేడు రెండవ చివరి దశ పోలింగు జరుగుతున్న 13 లోక్‌సభ నియోజక వర్గాలలో నేడు పోలింగు ముమ్మరంగా జరుగుతోంది

అరుణాచల్ ప్రదేశ్‌లో

అరుణాచల్ ప్రదేశ్ తూర్పు నియోజకవర్గంలో రెండవ, చివరి దశ పోలింగ్ నేటి ఉదయం ప్రారంభమయింది.

నేటి పోలింగులో 48 వేలమంది ఓటర్లు ఓటు చేయనున్నారు ఈ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నియోద్ యంగ్‌మన్ ఇండిపెండెంటు అభ్యర్థులు బకిన్ పర్తిన్ ఆకెన్ వాగోలు పోటీ చేస్తున్నారు.

ఉత్పత్తి బోనస్ పథకంపై సింగరేణి గనుల యాజమాన్యం మొండివైఖరి

డాక్టర్ రాజబహదూర్ గౌడ్ నిశిత విమర్శ

హైదరాబాద్, మార్చి 18

ఉత్పత్తి బోనస్ పథకంపై సింగరేణి గనుల యాజమాన్యం వైఖరిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌బహదూర్‌గౌడ్ నేడొక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఈ విషయంలో యాజమాన్యం వైఖరి [illegible] గాను, [illegible] గాను వుందని తెలిపారు.

బూటకపు బోనస్‌ను బహిష్కరించి, యాజమాన్యానికి సమ్మె నోటీసు యివ్వవలసిందిగా అధ్యక్షుడుగా ఆయన యూనియన్‌కు సలహా యిచ్చారు.

ఉత్పత్తి బోనస్ పథకాన్ని మెరుగుపరచడానికి తిరస్కరిస్తున్న కాలరీస్ యాజమాన్యం వైఖరిని గర్హిస్తూ కేంద్ర కార్మిక మంత్రికి, చీఫ్‌లేబర్ కమిషనర్‌కు, రీజినల్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజరుకు డాక్టర్ గౌడ్ టెలిగ్రామ్‌లు పంపారు. సామరస్య పూర్వకంగా సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే జోక్యంకల్పించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

డాక్టర్ గౌడ్ ప్రకటన పూర్తి పాఠం ఈ క్రింది విధంగా వుంది,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలమేరకు సింగరేణి గనుల యాజమాన్యం ఉత్పత్తి బోనస్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రస్తుత రూపంలో ఈ బోనస్ పథకం సింగరేణి గనులలోగల గుర్తింపు పొందిన యూనియన్ లకు ఆమోద యోగ్యంకాదు. ఎందుచేతనంటె కేంద్ర ప్రభుత్వం కోల్ ఇండియాలో ప్రవేశపెట్టిన పథకానికి ఇది భిన్నంగావుంది. ఒక్కొక్క మాన్ షిప్టును సంబంధించిన అత్యధిక ఉత్పత్తి స్థాయి నుండి ఇది ప్రారంభమౌతుంది

అంతేకాకుండా సంవత్సరకాలంలో శిక్ష అనుభవించిన కార్మికుడికి లేదా చట్ట విరుద్ధంగా భావించబడిన సమ్మెలో పాల్గొన్న కార్మికుడికి ఈ పథకం క్రింద బోనస్ పొందే హక్కులేదు.

అఖిల భారత స్థాయిలో అమలు పరుస్తున్న పథకంలో ఇటువంటి నిబంధన ఏదీలేదు బోనస్ తిరస్కరించబడటానికి బోనస్‌చట్టం ఏదీ అనుమతించదు. సంవత్సరకాలంలో నిర్వహణ ఉత్పత్తి ప్రాతిపదికగా ఈ పథకం రూపొందించబడినందున బోనస్‌ను తిరస్కరించటానికి సహేతుకమైన కారణాలు ఏమీలేవు.

సంప్రతింపులు జరిపి, పథకాన్ని మెరుగు పరచేందుకు యాజమాన్యం మొండి పట్టుదలతో తిరస్కరిస్తున్నది.

ఈ బోనస్‌ను కార్మికుడెవరైనా తీసుకోకపోయినట్లయితే, అతనికి ఎప్పుడూ బోనస్ అంటూ యివ్వడం జరగదని మేనేజింగ్ డైరెక్టరు బెదిరిస్తున్నాడు.

వాస్తవానికి సింగరేణి గని కార్మికులు అవార్డు ప్రకారం బోనస్ పొందుతున్నారు ప్రస్తుత పథకం లాభాల పంపిణీ బోనస్ పథకాన్ని పూర్తిగా తొలగిస్తుంది. ప్రస్తుత పథకంవల్ల మెజారిటీ కార్మికులకు బోనస్ లభించదు.

యాజమాన్యం అనుసరిస్తున్న ఈ తలబిరుసు వైఖరి గర్హనీయం అందుచేత యాజమాన్యానికి సమ్మె నోటీసు జారీ చేయాలి.

కార్మికుల ఓర్పును పరీక్షకు పెట్టబోరని, యాజమాన్యం విజ్ఞతను ప్రదర్శించి సామరస్య పూర్వకంగా సమస్య పరిష్కారానికి పూనుకోగలదని ఆశిస్తున్నాను.

న్యూఢిల్లీ, మార్చి 19

రద్దయిన లోక్‌సభ సభ్యుడు శ్రీ తుకారాం హుక్కేరి గత రాత్రి వెల్లింగ్టన్ ఆసుపత్రిలో మరణించారు.

ఆయన వయస్సు 54 సంవత్సరాలు.

విశాఖ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లు గల్లంతు

విశాఖపట్నం మార్చి 19

విశాఖపట్నం పార్లమెంటరీ నియోజక వర్గంలో అత్యంత ఆసక్తితో ఓటు వినియోగించుకోవడానికి వచ్చిన స్త్రీ, పురుషులు తమ పేర్లు ఓటర్ల లిస్టులో లేకపోవడం తెలుసుకుని నిరాశతో వెళ్ళిపోయారు.

ఒక బూతు ఏజంటును 'పోలింగు ఎలా వున్నది' అనే ప్రశ్నకు బదులిస్తూ ఓటు వేసిన వారికన్నా ఓటు లేదని వెళ్ళిపోయిన వారు ఎక్కువగా వున్నారని తెలియ చేశారు

గత కొలది పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో పాల్గొన్నవారు ఈ ఎన్నికలలో ఓటు లేదని చెప్పడంతో దిగ్భ్రాంతి చెందక తప్పలేదు

సుమారు 50 వేలమంది ఓటర్ల పేర్లు ఎన్నికల లిస్టులో లేవని విశ్వసనీయ వర్గాలు తెలియజేస్తున్నాయి.



సంస్మరణ

మా మామగారు శ్రీ టి. సిహెచ్. ఎస్. ప్రసాదరావు 12-3-77 న మమ్ము, దుఃఖ సాగరములో ముంచి స్వర్గస్థులైనారు. పెద్ద కర్మ 22-3-77 న ఏలూరు ఆదివారపేటలో జరుపబడును. ఇట్లు

ఎన్. కృష్ణసింగ్ (అల్లుడు),
రామరుక్మిణీబాయి (కూతురు),
భార్య అల్లుడు కూతురు,
మనుమలు, మనుమరాండ్రు

కొల్లిపర గ్రామ పంచాయతి

టెండరు నోటీసు

ఆర్. ఒ. సి. నెం. 100/76-ఎ. తేది 17-3-77

తెనాలి తాలూకా, కొల్లిపర గ్రామ పంచాయతీ కార్యనిర్వాహణాధికారిచే గాని, లేక వారి అనుమతి పొందిన వారిచే గాని ది 30-3-1977 వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటల వరకు కొల్లిపర గ్రామపంచాయతీ ఆఫీసు వద్ద ఈ క్రింద ఉదహరించిన పనిని చేయుటకు గాను ఈ పంచాయతి రిజిష్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు సీల్డు టెండర్లు అదే రోజు సాయంత్రము గం|| 4-30 ని|| లకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. తదితర విషయములు ఆఫీసు పని చేయు కాలమందు తెలిసికొన వచ్చును.

పని వివరము	అంచనా విలువ	[illegible] 2½%	టెండరు షెడ్యూలు ఖరీదు	పూర్తి చేయ వలసిన కాల పరిమితి	టెండరు విలువ
1	2	3	4	5	6
పంచాయతీ ఆఫీసు భవనము నిర్మించుట	రు. 60 000/-	రు. 1,500/-	రు. 5/-	6 నెలలు	[illegible]

1. టెండరుదారుడు ఆఫీసు పనిచేయు వేళలందు పంచాయతీ విధులకు రు. 10/- లు చెల్లించి ఈ పంచాయతీ రిజిష్టర్డు కంట్రాక్టరుగా నమోదు చేయించుకొనవచ్చును.

2. టెండరు షెడ్యూలు ఆఫీసు పనిచేయు వేళలందు పంచాయతీ విధులకు రు. 5/- లు చెల్లించి పొందవచ్చును.

3. టెండరు పంచాయతీ వారిచే ఆమోదించబడిన వెంటనే మిగతా ధరావత్తు రు. 1500/- లు చెల్లించి టెండరుదారుడు ఎగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

4. టెండరును ఏ కారణము తెలుపకయే త్రోసివుచ్చుటకు పంచాయతీవారికి పూర్తి అధికారము గలదు.

(సం) యం. మల్లారెడ్డి, బి. ఎ.
కార్యనిర్వహణాధికారి.
కొల్లిపర, 17-3-77

వియత్నాంలో ఎన్నికలు

హనోయ్, మార్చి 19

వచ్చే మే మాసంలో వియత్నాంలో ఎన్నికలు జరుగనున్నాయి

మే 15వ తేదీన రాష్ట్రస్థాయి, మునిసిపల్ స్థాయి ఎన్నికలు జరుగుతాయని మే 31 న జిల్లా స్థాయి గ్రామస్థాయి ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వం ప్రకటించింది

వచ్చే ఎన్నికల్లో చురుకైన పాత్ర నిర్వహించవలసిందిగా వియత్నాం జాతీయ ఐక్యసంఘటన కేంద్ర కమిటీ ప్రజలకు పిలుపిచ్చింది.

గత మాసంలో ఈ ఐక్యసంఘటన ఏర్పడింది

దక్షిణప్రాంతంలో ప్రైవేట్ పెట్టుబడిదారీ పరిశ్రమలను, వాణిజ్యాన్ని మార్చవలసిన ఆవశ్యకతను ప్రజలకు వివరించవలసిందిగా వియత్నాం కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి, జాతీయ ఐక్యసంఘటన అధ్యక్షవర్గ సభ్యులు జువాన్ తే పిలుపిచ్చారు.

విన్నన్నపేట గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

ఆర్. ఓ. సి. నెం. 36/77
ది. 16-3-77.

ఈ దిగువ తెలియజేయబడిన ఐటములు దాఖలా సప్లయి చేయుటకుగాను కృష్ణాజిల్లా, విన్నన్నపేట గ్రామపంచాయతీ వారు ది. 25-3-77 తేదీ సాయంత్రం గం. 2-30 ల వరకు సీల్డు టెండర్లు కోరడమైనది సదరు టెండరుదారులు ముందుగా అందుకు నియమించిన ధరావత్తు చెల్లించి టయిము లోపల కార్యనిర్వహణాధికారిగారికి గాని వారి అనుమతి పొందిన వారికిగాని అందచేయవలెను. టయిం దాటిన తరువాత రాబడు టెండర్లు స్వీకరించబడవు. రాబడిన టెండర్లు అదేరోజు సాయంత్రము హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో 3గంటలకు తెరవబడును ఇతర విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసికొన వచ్చును

1. మీటింగు హాలు టేబులు (టేక్ వుడ్)
2. కుర్చీలు (టేక్ వుడ్)
3. "యస్" షైపు అల్లిక కుర్చీలు
4. లాంగ్ బెంచీలు (మామిడి జాతి)
5. ఆఫీసు టేబుల్సు (టేక్ వుడ్)

ధరావత్తు రు. 100/-

(సం.) గద్దె సుబ్బారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
గ్రామ పంచాయతి,
విన్నన్నపేట (కృష్ణాజిల్లా)

సాహిత్య గగనసీమలో వెలుగొందిన ధ్రువతార కిషన్‌చందర్

8-3-77 వ తేదీ సాహిత్య ప్రపంచానికొక దుర్దినం వాడు సాహితీ గగన మండలంలో జాజ్వల్యంగా భాసించిన ధ్రువతార రాలిపోయింది

కిషన్ చందర్ తనకుతానే సాటి ఆయన అసత్యానికి అధర్మానికి అన్యాయానికి బ్రతికినన్నాళ్లు విరామ మెరుగక ఎదురొడ్డి పోరాడాడు

సాహిత్య శాఖలన్నిటినీ తడిమి చూచాడు నవలలు, కథలు, కథానికలు, నాటికలు, వ్యాసాలు, సినిమా సంభాషణలు ఒకటేమిటి అన్నిటిలో ఆయన హస్తస్పర్శ వున్నది ఆయన సునిశిత లేఖిని నుండి దాదాపు వంద గ్రంథాల దాకా వెలువడ్డాయి వాటిలో యాభై కి పైగా నవల లున్నాయి అసంఖ్యాకమయిన కథలు రాశాడాయన. అవన్నీ సమాజంలోని కుళ్ళును, కాపట్యాన్ని, కర్కశత్వాన్ని బట్టబయలు చేశాయి

కిషన్ చందర్ 1914వ సం|| నవంబరు నెల 26 వ తేదీన లాహోర్‌లో జన్మించాడు. పూంఛ్‌లో మెట్రిక్యులేషన్ పాసయినా తర్వాత లాహోర్‌లో 1937 లో ఎమ్. ఎ. ఎల్. ఎల్. బి పట్టా పుచ్చుకొన్నాడు. బాల్యంలో తన తండ్రి రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో డాక్టరుగా పనిచేస్తున్నప్పుడు కాశ్మీరులో గడిపాడు. కనుకనే, ఆయన రచనలలో కాశ్మీరు ప్రకృతి రామణీయకత కనబడుతోంది యౌవన దశలో టెర్రరిస్టు ఉద్యమానికి ఆకర్షితుడై భగత్‌సింగ్‌తో అనేక సమావేశాలు జరిపారు. తదుపరి ఇల్లువిడిచి, కలకత్తాకు పోయి. అనేక నెలల పాటు టెర్రరిస్టు ఉద్యమంలో ట్రయినింగు పొందారు.

టెర్రరిస్టు ఉద్యమం మొదల విరక్తిచెంది తిరిగి లాహోరుకు వచ్చి, 1939 లో ప్రోగ్రాం అసిస్టెంటుగా ఆల్ ఇండియా రేడియోలో చేరారు. 1942 వ సంవత్సరంలో ఆలిండియా రేడియోని కూడా విడిచిపెట్టి, షాలిమార్ స్టూడియోస్‌లో ఫిలిం రైటర్‌గా చేరారు.

డబ్ల్యు జడ్. అహ్మద్ ప్రొడ్యూసర్ - డైరెక్టరుగా పని చేసిన "మన్‌కీ జీత్" అనే సినిమాకి తొలిసారిగా సంభాషణలు రాశారు 30 కి పైగా సినిమాలకు సంభాషణలు రాశాడు.

"సారస్ కే బహార్", దిల్‌కీఆవాజ్ అనే సినిమాలకు డైరెక్టరుగాకూడా పనిచేశాడు.

కిషన్ చందర్ ధర్మపత్ని, సల్మాసిద్దీఖీ కూడ ప్రఖ్యాతిగన్న రచయిత్రి. 1930 40 సంవత్సరాల్లో అఖిల భారతీయ అభ్యుదయ రచయితల సంఘాన్ని స్థాపించిన వారిలో కిషన్ చందర్ ఒకరు. మిగిలినవారు సజ్జాద్ జహీర్ ఖ్వాజా అహ్మద్ అబ్బాస్. అలీ సర్దార్ జాఫ్రి మొదలైనవారున్నారు ఈ సంఘం ఉర్దూ సాహిత్యంలోని సాంప్రదాయిక పోకడలకు వ్యతిరేకంగా పోరాటం సల్పింది ఈ అభ్యుదయ రచయితలందరూ సోషలిస్టు భావాలకు ప్రభావితులయ్యారు.

కిషన్ చందర్ హిందూ-ముస్లిం ఐక్యతకై పాటుపడ్డాడు దానికొక తార్కాణం ఆయన ముస్లిం స్త్రీని వివాహమాడటమే.

జ్ఞానేంద్ర

కిషన్ చందర్ రచనలు ప్రపంచంలోని ముఖ్య భాషల్లోకి అనువదితమయ్యాయి రష్యన్, చైనీస్ డేనిష్, స్పెయిన్ జర్మన్ ఫ్రెంచి, ఇంగ్లీషు మొదలగు భాషల్లోకి అనువదింపబడ్డాయి ఆయన విశ్వప్రాముఖ్యాన్ని గుర్తించిన సోవియట్ భూమి 1966 వ సం|| లో సోవియట్ అవార్డు యిచ్చి సత్కరించింది. 1969 వ సం|| లో భారత ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' యిచ్చి సన్మానించింది.

కిషన్ చందర్ రచనల్లో ముఖ్యమైనవి, విశ్వవిఖ్యాతి గాంచినవి, 'గధేకి ఆత్మకథ' 'పాంచ్ లోఫర్,' 'గద్దార్,' 'దాదర్ పుల్ కా బచ్చే' 'తుఫాన్ కీ కలియాఁ,' 'చాందీ కా ఘావ్,' 'హాంగ్ కాంగ్ కీ హసీనా,' 'యాదోఁ కే చినార్,' 'మిట్టీకి సనమ్,' 'సడక్ వాపస్ జాతీహై,' 'లాల్ తాజ్,' 'కాగజ్ కీ నావ్,' 'ఏక్ కరోడ్ కీ బోతల్,' 'దొర్పన్ కట్' 'లందన్ కి సాత్ రంగ్' 'షికస్తు,' 'జరగావ్ కీ రాణీ,' 'ఉల్టాదరఖ్త్' 'దస్వా(పుల్' 'అబ్ పేశ్ జాగే', 'చంబల్ కీ చమేలీ' మొదలయినవి కథా సంపుటాల్లో చెప్పుకోతగ్గవి 'తిల్సిమే ఖయాల్' 'సప్నో కా ఖైదీ', 'సమందర్ దూర్ హై' 'మైఁ ఇంతెజార్ కరూంగా', 'జిందగీ కే మోడ్ పర్', 'హవాయీఖిలే', 'జామున్ కా పేడ్' 'కాంచ్ కే టుక్డే', 'కిసాన్ ఔర్ దేవతా' మొదలగునవి. నాటికలలో 'దర్వాజే ఖోల్ దో' ముఖ్యమయింది. వీటిలో కొన్ని తెలుగు భాషలో అనువదించబడి ప్రజాదరణ పొందాయి.

కిషన్ చందర్ రచనల్లో సునిశితమైన వ్యంగ్య వైఖరి, హాస్య ధోరణి ప్రస్ఫుటంగా కనబడుతోంది. ఆయన పాత్రలు సజీవ పాత్రలు, జీవచ్ఛవాలు కావు అవి కండ్లలో కండ్లు నిలిపి మాట్లాడతాయి; వెక్కిరిస్తాయి సమాజంలో అట్టడుగున పడియున్న పీడిత తాడిత జన సందోహానికి ఆయన ప్రతినిధి. డాన్ క్విక్సోట్, సాంకోపాంజాలకాక. అగ్గిపుల్ల కుక్కపిల్ల, సబ్బుబిళ్ళ, అరటితొక్క, గని కార్మికుడు, పేదరైతు, రిక్షావాలా, జీవన భృతికి మానాన్ని అమ్ముకొనే వెలయాలు. ఇవీ ఆయన పాత్రలు, భావనైశిత్యం, పద లాలిత్యంలో కిషన్ చందర్‌ది పెట్టింది పేరు. కిషన్ చందర్ సాహిత్యం రోగపీడితమైన సమాజానికి టానిక్ సిర్ప్ వంటిది; యాంటిడోటు అన్నా పర్వాలేదు.

బ్రిటన్‌లో తిరిగి ఎన్నికలు?

లండన్, మార్చి 19

మైనారిటీ లేబర్ పార్టీ ప్రభుత్వంపై కన్సర్వేటివ్ పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడంతో బ్రిటన్‌లో తిరిగి సార్వత్రిక ఎన్నికలు జరిగే అవకాశం ఏర్పడింది

ప్రభుత్వ వ్యయంపై చర్చ జరుగుతున్న సందర్భంలో ఓటింగ్ జరిగింది

ఓటింగు సమయానికి లేబర్ పార్టీ సభ్యులు సభలో లేరు.

సభను వాయిదా వేయడానికి పెట్టిన తీర్మానంపై ఓటింగ్ చేయడానికి ఒక్క లేబర్ పార్టీ సభ్యుడు కూడా సభలో లేరు. కాగా ప్రతిపక్ష సభ్యులు 293 మంది సభలో వున్నారు

కన్సర్వేటివ్ నాయకురాలు శ్రీమతి మార్గరెట్ థాచర్ లేబర్ ఎం పి.లను ఉద్దేశిస్తూ "పిరికి పందలు, పిరికి పందలు" అని గట్టిగా అరిచారు

మిగతా సభ్యులంతా "వెళ్ళిపోండి వెళ్ళిపోండి" అంటూ గేలి చేశారు లేబర్ ప్రధాని కాలగన్ తదితర మంత్రులు ఎటూ తోచని ఇరకాటంలో పడ్డారు.

శ్రీమతి థాచర్ లేచి విశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాల్సిందిగా ప్రధానిని కోరారు. ప్రధాని సమాధానమిస్తూ మీరే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టవచ్చు కదా అన్నారు.

మొన్న ఈ ఘటన జరిగిన అనంతరం ఆమె పార్టీ నిర్ణయం మేరకు నిన్న సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. వచ్చే బుధవారం తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. ఓటింగ్‌లో లేబర్ ప్రభుత్వం ఓడిపోవచ్చునని రాజకీయ వర్గాలు భావిస్తున్నట్లు సమాచార కథనం లిబరల్స్ నేషనలిస్ట్సు గనక కన్సర్వేటివ్స్‌తో ఐక్యమైతే లేబర్ ప్రభుత్వం ఓడిపోవచ్చునని అనుకుంటున్నారు

దుర్గాపూర్ ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ తొలగింపు

కలకత్తా, మార్చి 18

దుర్గాపూర్ ప్రాజెక్ట్సులిమిటెడ్ (డి పి ఎల్) మేనేజింగ్ డైరెక్టర్ మేజర్ జనరల్ [illegible] చౌదరిని వెంటనే పదవినుండి తొలగించుతున్నట్లు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ రంగ సంస్థలశాఖ స్టేట్ మంత్రి శ్రీ అశీష్‌సిన్హా నేడిక్కడ తెలిపారు

మేజర్ జనరల్ చౌదరి సైన్యంనుండి రిటైరై 1975లో డి. పి. యల్.లో చేరారు.

శ్రీ సిన్హా ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వ రంగ సంస్థ డి. పి. యల్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం ఫిబ్రవరి 8 న జరిగిందని, ఆ సమావేశం డి. పి యల్. ప్రయోజనాల దృష్ట్యా ప్రస్తుత మేనేజింగు డైరెక్టర్‌ను వెంటనే పదవినుండి తొలగించాలని ఏకగ్రీవంగా ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని తెలిపారు.

---

24 జాతీయ అసెంబ్లీ నియోజకవర్గాల ఫలితాలు నిలిపివేత: ప్రతిపక్షాల వాదనకు ఊతం యిచ్చిన పాక్ ఎన్నికల కమిషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 19

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో తారుమారు జరిగిందన్న ప్రతిపక్షాలఆరోపణలపై చెలరేగినవివాదంవల్ల జాతీయ అసెంబ్లీ 24 నియోజకవర్గాలకు సంబంధించిన రికార్డులను పాకిస్తాన్ ఎన్నికల కమిషన్ తెప్పించి వాటికి సంబంధించిన ఫలితాల ప్రకటనను నిలిపివేసినట్లు విశ్వసనీయ అధికార వర్గాలద్వారా తెలుస్తున్నదని పాకిస్తాన్ దినపత్రిక "నవాయి వక్త్"లో వచ్చిన వార్తలవల్ల దీనికి మరింత ఊతంవచ్చింది.

ఎన్నికలలో జరిగిన అక్రమాలపై వచ్చిన ఈ వివాదం అనుకున్న దానికంటే ఎక్కువ కాలం జాతీయ రంగంపై ప్రాధాన్యత సంతరించుకుంటుందని యిక్కడికి అందిన సమాచారం తెలుపుతోంది.

ఈ నియోజకవర్గాలలోని ఓటర్లు, అభ్యర్థులు చేసిన ఫిర్యాదులపై ఈచర్య తీసుకోవడం జరిగిందని ఆ పత్రిక తెలిపింది.

ప్రధానంగా, ఇందుకు సంబంధించిన అభ్యర్థులలో 5 గురు కేంద్ర మంత్రులు. ఇరువురు రాష్ట్ర మంత్రులు, అటార్నీ జనరల్ యాహ్యాభక్తియార్, పలువురు యితర ప్రముఖ రాజకీయ వ్యక్తులు వున్నారు.

ఈ కేంద్ర మంత్రులలో మాలిక్ మీరజ్ ఖలీద్, షేక్ రషీద్, మాలిక్ అక్తర్, మహమ్మద్ హనీఫ్‌ఖాన్, చౌదరిహఫీజుల్లా చీమాలు వున్నారని ఆ పత్రిక తెలిపింది. ఈ స్థానాలలో పోటీ చేసిన ప్రముఖ పి యన్ ఎ. నాయకులలో ఎయిర్ మార్షల్ అస్గర్‌ఖాన్, ప్రొఫెసర్ గఫూర్ అహ్మద్, రఫీక్ అహ్మద్ బాజ్వా చౌదరి జాహూర్ ఎలాహి, మౌలానా అబ్దుల్ సత్తార్‌నయాజీలు వున్నారు.

అక్రమాలు జరిగినట్లు ఆరోపించబడిన నియోజకవర్గాల ఫలితాలను నిలిపివేసి అపరిష్కృతంగా వుంచడం జరుగుతుందని ఎన్నికల కమిషన్ తెలిపినట్లు ఆ పత్రిక పేర్కొంది.

అదే సమయంలో, జాతీయ అసెంబ్లీ, ఫలితాలను పి యన్. ఎ. తిరస్కరించటం వలన పాకిస్తాన్‌లో తలెత్తిన రాజకీయ సంక్షోభంపై ఉభయ పక్షాలమధ్య చర్చలకు గల అవకాశంపై పి. యన్. ఎ అధ్యక్షుడు మౌలానా ముఫ్తీ మహమ్మద్, ప్రధాని భుట్టోలు పరస్పరం అభిప్రాయాలు, మార్పిడి చేసుకున్నట్లు ఆ పత్రిక వెల్లడించింది. ముఫ్తీ భుట్టోను ప్రధానిగా గాకుండా పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ ఛైర్మన్‌గా సంబోధించినట్లు అది తెలిపింది.

ఏఏ విషయాలపై చర్చలు జరగాలన్న పరిమితి విషయం సంతృప్తికరంగా పరిష్కరించబడి నట్లయితే, రాజకీయ సంక్షోభంపై చర్చలు జరపడానికి మార్గం సుగమం అవుతుందని ముఫ్తీ ప్రధాని భుట్టోకు తెలిపారని అది వెల్లడించింది. "జాతీయ అసెంబ్లీ ఫలితాల విషయంపై చర్చలకు మీరు తిరస్కరించారు. కాగా మాకు సంబంధించినంతవరకు అది మాత్రమే సమస్య అని ముఫ్తీ భుట్టోకు లేఖ వ్రాశారని పేర్కొంది.

కరాచీలో కాల్పులు

ముగ్గురు మృతి

కరాచీ, మార్చి 19

కరాచీలో నిన్న ప్రతిపక్షాలకు చెందిన ప్రదర్శకులకు, పోలీసులకు జరిగిన ఘర్షణల్లో ముగ్గురు మరణించారు. 29 మంది గాయపడ్డారు.

ప్రదర్శకులు అల్లర్లకు దిగగా పోలీసులు కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నదని రాయిటర్ కథనం. ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసినందుకు నిరసనగా ప్రదర్శనలు జరిపారు. పోలీసులు దాదాపు 150 మంది ప్రదర్శకులను ట్రక్కులలో ఎక్కించుకుని తీసుకెళ్ళారు.

ప్రతిపక్ష నాయకుల అరెస్టుకు నిరసనగా లాహోర్, ముల్తాన్, హైదరాబాద్ నగరాల్లో కూడా ప్రదర్శనలు జరిగాయి. మాజీ ఎయిర్ మార్షల్ అస్గర్‌ఖాన్ మౌలానా షా అహ్మద్ నూరానీ షెర్బాజ్ మజారీ, శ్రీమతి నసీమ్ వలీ ఖాన్‌లను ఇటీవల ప్రభుత్వం అరెస్టు చేసింది.

ప్రతిపక్షాల తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 19

ప్రతిపక్షాలతో తాము చర్చలు జరపడానికి సిద్ధంగా వున్నానంటూ పాక్ ప్రధాని భుట్టో చేసిన ప్రతిపాదనను 9 పార్టీల ప్రతిపక్షం నిన్న తిరస్కరించినట్లు పాక్ రేడియో తెలిపింది

ఎన్నికలు తిరిగి జరగాల్సిందేనని వారు పునరుద్ఘాటించారు మార్చి 7 ఎన్నికల ఫలితాలను తాము అమోదించేది లేదని స్పష్టీకరించారు.

ఈ నెల 26 న ఏర్పాటు కాబోయే నూతన జాతీయ అసెంబ్లీని గుర్తించేది లేదన్నారు.

నేషనల్ సేవింగ్స్‌లో పెట్టుబడి పెట్టండి పన్నులలో అమితంగా ఆదా చేసుకోండి

మంచి పెట్టుబడికి, పన్నులలో సాటిలేని లాభానికి ఈ పథకాల్లో దేనినయినా ఎన్నిక చేసుకోండి.

పథకం	పెట్టుబడి పరిమితి
1. 15 సం. పబ్లిక్ ప్రావిడెంట్‌ఫండ్ 7% పన్ను లేని వడ్డీ (చక్రవడ్డీ) పన్ను విధించే 20 6%కు సమానం.	ఒక పేరుతో సాలుకు రు. 20,000
2. 10 సం. క్యుములేటివ్ టైమ్ డిపాజిట్‌లు 6 25% పన్నులు లేని వడ్డీ (చక్రవడ్డీ) పన్ను విధించే 18.4%కు సమానం	సంయుక్త ఖాతాలో సాలుకు రు. 24 000 (వార్షిక అడ్వాన్సు డిపాజిట్ మీద 3.33% నగదు రిబేటు).
3. 7 సం. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు (II&III ఇష్యూలు) 6% పన్ను లేని వడ్డీ చక్రవడ్డీ) లేదా చెల్లింపు ప్రతి సంవత్సరం పన్ను విధించే 18 4% కు సమానం	సంయుక్తంగా రు. 1,50 000.
4. పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు 5% పన్నులేని వడ్డీ చక్రవడ్డీ, పన్ను విధించే 14.7% కు సమానం	సంయుక్తంగా రు. 50 000 (ఆరు నెలలకొకసారి జరిగే డ్రాలో మీ ఖాతాకు రు. 1,00 000 బహుమతి కూడా లభించవచ్చు).

మీరు చెల్లించవలసిన పన్నును బాగా తక్కువ చేసుకునేందుకు, వీలయినంత మొత్తాన్ని మార్చి 31 లోగా పెట్టుబడి పెట్టండి.

వివరాలకు మీ ఆథరైజ్డు ఏజంట్లను అడగండి.

పన్ను సదుపాయాలు

- పన్ను లేని వడ్డీ
  (సంవత్సరానికి రు 3 000 వార్షిక పరిమితిగాక ఇది అదనం)
- పన్ను చెల్లించవలసిన ఆదాయాన్ని తక్కువ చేసేందుకు డిపాజిట్లు అర్హత పొందుతాయి
- సంపద పన్ను చెల్లించనవసరంలేదు.
  (నిర్ణయించిన మినహాయింపు పరిమితి రు. 1,50 000 గాక ఇది అదనం)

1, 2 కు మాత్రమే

నేషనల్ సేవింగ్స్
ఆర్గనైజేషన్
పోస్టు బాక్సు నెం. 96
నాగపూర్.

davp 76/817

ఇది సరికొత్త భావాల ఉగాది
ఆ భావాలకు రూపమిచ్చే ఆంధ్రాబ్యాంక్ మీది!

ఈ ఉగాది నాడు ఆంధ్రా బ్యాంక్

ప్రజాసేవకు పునరంకితమౌతోంది!

ఈ ఉగాది సంతోషానికి సంకేతం గడచిన కష్టాలను మరచే సరికొత్త ఆశలు చిగురించే దిన

ఆంధ్రా బ్యాంక్ ప్రజావసరాలకు యోగపడే తన వివిధ పథకాల ద్వారా ఈ ఆశలలో పాలు పంచుకుంటున్నది ప్రతివ్యక్తి జీవితాన్ని సంతోషమయం చేయడానికి కృషి చేస్తున్నది

భారీ పరిశ్రమలకు చిన్నతరహా పరిశ్రమలకు వ్యవసాయానికి స్వయం ఉపాధికల్పనకు ఆర్థిక సహాయం అందజేసింది అంతేకాదు రిక్షా వారికి కూరగాయల వ్యాపారులు మోపీ పనివారు ఇలా బలహీన వర్గాలకు చెందిన అనేకమంది ఆంధ్రాబ్యాంక్ సహాయం అందుకున్నారు

ఇదే ఆంధ్రాబ్యాంక్ ప్రగతికి ప్రజాసేవకూ నిదర్శనం ప్రజావసరాలకు అనుగుణంగా పని చేస్తున్నదనడానికి తార్కాణం!

ఉగాది శుభాకాంక్షలతో

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

కేంద్ర కార్యాలయం సుల్తాన్ బజార్
హైదరాబాద్ 500001
ఓ. స్వామినాథరెడ్డి
చైర్మన్



KIRON/AB/77

ప్రధాని ప్రచారం ముగింపు

నిషిద్ధ సంస్థల సమస్య పరిశీలించవచ్చునని పాట్నాలో వెల్లడి

పాట్నా, మార్చి 18

దేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రంతో ముగిసింది

కాంగ్రెసు స్థానాన్ని గట్టి దెబ్బ తీయగల ఉత్తరప్రదేశ్ బీహార్‌లలో ఆమె మూడు వారాలపాటు పర్యటించారు. కాంగ్రెసుకు ఓటు కోరుతూ దాదాపు రోజుకు పది సభల్లో ప్రసంగించారు.

542 స్థానాలుగల లోక్ సభకు 139 మంది సభ్యులను పంపే యు. పి., బీహార్‌లపై ఆమె అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువగా కేంద్రీకరించారు.

ప్రచారం ముగిసే ఈ రోజు ఆమె యు. పి. లో 4, బీహార్‌లో 3 సభల్లో ప్రసంగించారు. దేశంలో ఆమె సభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ప్రతిసభలోనూ ఆమె కొద్దిసేపు మాత్రమే ప్రసంగించారు. చాలా హడావుడిగా ఉంచనీ, ఇంకా తన కెన్నో కార్యక్రమాలున్నాయనీ చెప్పి ప్రసంగాలు ప్రారంభించేవారు.

సొంత నియోజకవర్గం రాయబరేలీలో ఆమె నాలుగుగంటలలో తొమ్మిది సభల నుద్దేశించి ప్రసంగించారు. ఆమె కుమారుడు సంజయగాంధి పోటీ చేస్తున్న అమేథీ నియోజకవర్గానికి ప్రధాని వెళ్ళలేదు.

దేశ ప్రగతి కోసం, కాంగ్రెసు, ప్రభుత్వం కృషి చేసినట్లు ఆమె ప్రతిచోటా చెప్పారు. సభలలో అసంఖ్యాకంగా పిటిషన్‌లు, దండలూ అందాయి. వీటన్నిచోట కొందర్ని ఆమె పలకరించారు.

దేశ సుస్థిరతనూ సమైక్యతనూ కాంగ్రెస్ ఒక్కటే కాపాడగలదని అన్నిచోట్ల ప్రధానంగా ఆమె చెప్పారు. అత్యవసర పరిస్థితి ప్రకటనను సమర్థించారు. ప్రతిపక్షాలకు ఎమర్జన్సీ గురించే మాట్లాడడం తప్ప విధానం, కార్యక్రమాలు లేవని విమర్శించారు.

కొన్ని సంస్థలపై నిషేధం పరిశీలించవచ్చు

కొన్ని సంస్థలపై నిషేధం, ఆర్థిక నేరస్తుల నిర్బంధానికి సంబంధించిన అత్యవసర పరిస్థితి అంశాలను పరిశీలించవచ్చునని శ్రీమతి గాంధి నేడు పాట్నాలో అన్నారు.

బీహార్‌లో ఆరు రోజుల పర్యటన అనంతరం ఢిల్లీ బయలు దేరేముందు విమానాశ్రయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు.

"అత్యవసర పరిస్థితి శాశ్వతంగా ఉండకూడదని అనేకసార్లు చెప్పాను అది తాత్కాలిక దశమాత్రమే. ప్రస్తుతం అత్యవసర పరిస్థితి చాలవరకు సడలించాం.

నిషేధించబడిన సంస్థలు ఆర్థిక నేరస్థులకు సంబంధించిన అంశాలు మాత్రమే ఉన్నాయి. వాటినైనా పరిశీలించవచ్చు"

పత్రికలకు సంబంధించి ఏవో కొన్ని తప్ప అన్ని పత్రికలూ ఆత్మ సంయమనం పాటించాయి. వాటి ప్రవర్తనా నియమావళి, ఆత్మ సంయమనం ప్రదర్శించాలి అన్నారు

ఎన్నికల ఫలితాల గురించి ప్రశ్నించగా తాను జోస్యం చెప్పబోనన్నారు. "మంచి సభలు" జరిగాయన్నారు బీహార్‌లో ఆమె 37 సభల్లో ప్రసంగించారు

రింగ్‌మాస్టర్‌లేని రాజకీయ సర్కస్

కాన్పూర్, మార్చి 18

"రింగ్‌మాస్టర్ లేని రాజకీయ సర్కస్" జనతాపార్టీ అని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ అన్నారు.

జనతా భాగస్వాముల భిన్న సిద్ధాంతాలు ఆ పార్టీ విచ్ఛిన్నానికి దారితీస్తాయని గత రాత్రి గోవిందనగర్ ఎన్నికల సభలో ఆయన చెప్పారు.

శ్రీలంక, బంగ్లా అధ్యక్షుల చర్చలు

ఢాకా, మార్చి 18

శ్రీలంక అధ్యక్షుడు విలియం గోపల్లవ నేటి ఉదయం ఇక్కడ బంగ్లా అధ్యక్షుడు సయీమ్‌తో 45 నిమిషాలపాటు చర్చించారు.

రెండు దేశాల హై కమిషనర్‌లు చర్చల్లో పాల్గొన్నారు అంతకుముందు ఇక్కడి జాతీయ స్మారకంవద్ద గోపల్లవ పుష్పగుచ్ఛం ఉంచారు.

రాత్రి ఆయన గౌరవార్థం బంగ్లా అధ్యక్షుడు విందుచేశారు బంగ్లాదేశ్‌లో ఆరు రోజుల పర్యటనకై గోపల్లవ నిన్న సతీ సమేతంగా వచ్చారు.

ట్రక్కు ప్రమాదం: ముగ్గురు హోంగార్డుల మృతి

అగర్తలా, మార్చి 18

ఇక్కడికి 65 కిలోమీటర్ల దూరాన గత రాత్రి హోంగార్డులను తీసుకు వెళుతున్న ట్రక్కు ప్రమాదానికి గురికాగా ముగ్గురు మరణించారు 26 మంది గాయపడ్డారు. వారిలో ఏడుగురి స్థితి తీవ్రంగా ఉంది

ఎన్నికల డ్యూటీకై ఈ ట్రక్ అగర్తలా నుండి 60 మంది హోంగార్డులను తీసుకు వెళ్తున్నది

పాక్‌లో తిరిగి పలువురి అరెస్టులు

ఇస్లామాబాద్, మార్చి 18

నేటి తెల్లవారుజామున తమ నాయకులను పోలీసులు అరెస్టుచేసినట్లు 9 పార్టీల ప్రతిపక్ష సంఘటన "పాకిస్తాన్ నేషనల్ ఎలయన్స్" ప్రకటించింది

మాజీ ఎయిర్ మార్షల్ అస్గర్‌ఖాన్‌తో పాటు అనేక మందిని నిర్బంధించారు నిషేధించబడిన అవామీలీగ్ అధ్యక్షుడు వలిఖాన్ నేషనల్ డెమొక్రటిక్ పార్టీ నాయకుడు సర్దార్ మజార్, జమాతే ఇస్లామ్ అధిపతి మౌలానామూదూది అరెస్టయిన వారిలో ఉన్నారని ఎలయన్స్ ప్రకటన తెలిపింది.

లాహోర్‌లో గతరాత్రి ఒక రెస్టారెంట్ నుండి వస్తుండగా అస్గర్‌ఖాన్, మరొకతనిని అరెస్టుచేసినట్లు మొదటి వార్తలు తెలిపాయి. వారిని అంతరంగిక భద్రతా చట్టం కింద అరెస్టుచేశారు.

ప్రధాని భుట్టో రాజీనామా చేయాలనీ, తిరిగి ఎన్నికలు జరపాలనీ డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాల ప్రదర్శనకు అస్గర్‌ఖాన్ నాయకత్వం వహించనున్నారనగా కొద్ది గంటల ముందు ఈ అరెస్టులు జరిగాయి అయితే ఎలయన్స్ అధ్యక్షుడు మౌలానాముఫ్తీ మహమ్మద్, మత పార్టీ నాయకుడు ఎలయన్స్ సహాధ్యక్షుడైన గఫూర్ అహ్మద్‌లను మాత్రం అరెస్టు చేయకుండా వదిలినట్లు కనబడుతోంది.

లెబనాన్‌లో 100కు పైగా హత్యలు

రక్షణకై అధ్యక్ష భవనంవద్ద 700 మంది బైఠాయింపు

బీరట్, మార్చి 18

వామపక్ష నాయకుడు కమల్ జంబ్లాట్ హత్యతో ఆగ్రహావేశులైన డ్రూజ్ ముస్లిం కొండజాతివారు 100 మందికి పైగా క్రైస్తవ గ్రామీణులను చంపారని అమెరికా వార్తా సంస్థ ఎ. పి కథనం. ఇంకా అనేకమంది గల్లంతయ్యారట.

బీరట్‌కు ఆగ్నేయాన ఉన్న ఒక గ్రామంలో చర్చిని కొందరు పేల్చివేయగా అనేకమంది క్రైస్తవులు దానికింద సమాధి అయ్యారని భద్రతా అధికార్లు చెప్పారు. "పగసాధింపు, హత్యలు, అపహరణ"లకు సంబంధించి అధికార సమాచారమేమీలేదు.

ఒకచోట 60 మందికి పైగా గ్రామీణులను హత్య చేశారని క్రైస్తవ ఉగ్రవాదుల రేడియో తెలిపింది.

లెబనాన్‌లో ప్రజానాయకుడైన జంబ్లాట్ బుధవారం తన జన్మస్థలానికి వస్తుండగా కొండపక్క రోడ్డువద్ద మాటువేసి హత్య చేశారు హంతకులు దొరకలేదు.

హంతకులనుండి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ 700 మంది క్రైస్తవులు నేడు బీరట్ అధ్యక్ష భవనంవద్ద రెండు గంటలపాటు రాకపోకలను స్తంభింపచేశారు.

వారిలో 25 మంది ప్రతినిధులు అధ్యక్షుడు ఎలియాస్ సర్కిస్‌కు మెమొరాండం సమర్పించగా, హంతకులను అరెస్ట్ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. హత్యలకు నిరసన తెలిపేందుకు వారంతా కొర్దు, ఐమ్మెతలో వచ్చారు. మృతులలో ఐదుగురు జంబ్లాట్ ప్రోగ్రెసివ్ సోషలిస్టు పార్టీకి చెందినవారే నని బీరుట్ వర్గాలు తెలిపాయి.

జంబ్లాట్ జన్మస్థలమైన షౌఫ్ ప్రాంతంలో 141 మందికి పైగా హత్యచేయబడ్డారని మితవాద వర్గాల కథనం. ఇంకా కొన్ని కుటుంబాల జాడ తెలియరాలేదు

అఫ్ఘనిస్తాన్‌లో పౌర ప్రభుత్వం

ఇస్లామాబాద్, మార్చి 18

అఫ్ఘనిస్తాన్‌లో 3 సంవత్సరాల 9 నెలల సైనిక పాలనను అంతంచేస్తూ నూతన పౌర ప్రభుత్వాన్ని అధ్యక్షుడు మహమ్మద్ దావూద్ ఏర్పాటు చేశారని దౌత్యవర్గాలు చెప్పినట్లు రాయిటర్ కథనం

గతనెల ఆమోదించిన నూతన రాజ్యాంగం మేరకు 17 మందితో మంత్రివర్గాన్ని ఏర్పరుస్తూ దావూద్ నిన్న డిక్రీ జారీచేశారు.

అధ్యక్షతరహా పాలనకు ఈ రాజ్యాంగం అవకాశం కల్పిస్తుంది.

సర్వసైన్యాధిపతి గులాం హైదర్ రసూలీ రక్షణమంత్రిగా నియమితులయ్యారు గతంలో ఈ పదవి అధ్యక్షుడికే ఉండేది ఇక రసూలీ సైన్యాధిపతిగా కొనసాగుతారో లేదో తెలియదు.

ఆయనగాక కొత్తవారు మంత్రివర్గంలో ఉన్నారు. ప్రభుత్వంలో సాంకేతిక నిపుణులను చేర్చేందుకు దావూద్ ఈ చర్య తీసుకున్నట్లు రాయిటర్ వ్యాఖ్య.

శ్రీనివాసన్ ఫొటో ఆవిష్కరణ

విజయవాడ, మార్చి 18

ఇటీవల మరణించిన సమాచార స్థానిక విలేకరి శ్రీ ఎ. వి. శ్రీనివాసన్ ఫోటోను "సమాచార" కార్యాలయంలో పి. ఐ. బి. అధికారి శ్రీ ఎ. ఏ. అక్. రెడ్డి నేడు ఆవిష్కరించారు.

శ్రీ వై. రామచంద్రరావు, శ్రీ కె గోపాలకృష్ణ శ్రీ శేషాద్రి ప్రభృతులు శ్రీనివాసన్ మంచితనాన్ని ప్రశంసించారు.

ఎన్నికల ఫలితాల ప్రకటనకు ప్రత్యేక ఏర్పాట్లు

ఆకాశవాణి, దూరదర్శన్‌లలో

న్యూఢిల్లీ, మార్చి 18

లోక్‌సభ ఎన్నికల ఫలితాలను ప్రకటించడానికి ఆకాశవాణి, ఢిల్లీ దూరదర్శన్ ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి.

ఎన్నికల ఫలితాలు ప్రకటించడం ఆదివారం 5 గంటలకు ప్రారంభమై మంగళవారం అర్ధరాత్రితో ముగుస్తుంది.

ఆదివారం 5 గంటలనుండి ప్రతి గంటకు ఎన్నికల ఫలితాలను ఆకాశవాణి ప్రసారం చేస్తుంది. దేశంలోని అన్ని కేంద్రాల నుండి శ్రోతలు ఈ ఫలితాలను విన వచ్చును. ముఖ్యమైన ఫలితాలు మామూలు ప్రసారాలను మధ్య ఆపి ప్రసారం చేయబడతాయి.

ఢిల్లీ దూరదర్శన్ ప్రసారాలు ఆదివారం అర్ధరాత్రి వరకు పొడిగించబడతాయి

సోమ, మంగళ వారాలు ఉదయం 6 గంటలనుండి అర్ధరాత్రి వరకు దూరదర్శన్ ఏకధాటిగా ప్రసారంచేస్తుంది.

ఏకధాటిగా జరిగే ఈ ప్రసారంలో హిందీలో ఫీచర్ ఫిల్ము, హిందీలోను, ఇంగ్లీషులోను టి. వి. ఫిల్ములు ప్రత్యేక సంగీత, నృత్య కార్యక్రమాలుంటాయి.

ఇతర దూరదర్శన్ కేంద్రాలు సోమ, మంగళ వారాలలో ఉదయం 8 గంటల నుండి 10 గంటలవరకు సాయంత్రం 5 గంటలనుండి అర్ధరాత్రివరకు ప్రసారాలు చేస్తాయి.

ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి అర్ధరాత్రి వరకు ప్రసారం జరుగుతుంది.

పార్లమెంటరీపార్టీ నాయకుని ఎన్నిక తేదీ నేడే ప్రకటన

పూరబీముఖర్జీ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 18

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీకి నూతన నాయకుని ఎన్నిక చేసే తేదీ రేపు ప్రకటించబడుతుందని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి పూరబి ముఖర్జీ నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియచేశారు.

"శ్రీమతి ఇందిరాగాంధీ మా నాయకురాలని మా కు తెలుసు. అయినప్పటికీ మేము ఆమెను తిరిగి లాంఛన ప్రాయంగా ఎన్నిక చేసుకోవాల్సివుంది" అని ఆమె అన్నారు.

రెండో రోజు ఉత్తర ప్రదేశ్, బీహార్, నాగాలాండ్‌లలో 65 నియోజక వర్గాలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్‌కు మంచి విజయావకాశాలున్నాయని అన్నారు. వివిధ కేంద్రాలనుండి వచ్చిన తాత్కాలిక సమాచారాన్ని బట్టి మొదటిరోజు పోలింగు మాదిరిగా కాంగ్రెస్‌స్థాయి కొనసాగిందని తెలియవచ్చిందని అన్నారు.

ఈ రాత్రికి వివరంగా సమాచారం అందగలదని ఆమె తెలియచేశారు.

నల్లగొండనియోజకవర్గంలో పోలింగ్ వివరాలు

హైదరాబాద్, మార్చి 18

నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గంలోని 6 లక్షల 30 వేల 871 మంది ఓటర్లలో 403386 మంది ఓటు హక్కు వినియోగించుకొన్నారు.

1971 వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లోకంటె ఈ సారి సుమారు 60 వేల ఓట్లు ఎక్కువ పోలయ్యాయి.

శాసనసభ నియోజకవర్గాలవారీ పోలైన ఓట్ల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

ఇబ్రహీంపట్నం 54603, నకిరేకల్ 51361, నల్లగొండ 56193, ఆలేరు 65237, భువనగిరి 63729, మునుగోడు 57100, దేవరకొండ 55134.

ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టు, కాంగ్రెస్, జనతాపార్టీల అభ్యర్థులురంగంలో వున్నారు.

మిర్యాలగూడ నియోజకవర్గంలో

మిర్యాలగూడ నియోజకవర్గంలోని 6 లక్షల 67 వేల 600 మంది ఓటర్లలో 452471 మంది ఓటుచేశారు,

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి, జనతాపార్టీ మద్దతుగల మార్క్సిస్టు అభ్యర్థి, కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి పోటీలో వున్నారు. తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గంలో నమోదైన ఓటర్లలో 75 శాతం మంది ఓటు చేశారు.

నల్లగొండ జిల్లాలోని ఈ రెండు నియోజకవర్గాల్లో నల్లగొండ 63.94 శాతం మిర్యాలగూడ 67.78 శాతం మంది ఓట్లు వేసినట్లు జిల్లాకలెక్టర్ శ్రీ నాగరత్నం తెలిపారు.

నేపాల్ రాజు భారత పర్యటన

ఖాట్మండు, మార్చి 19

నేపాల్‌రాజు బీరేంద్ర ఈ నెలాఖరులో ఇండియాలో అధికార పర్యటన జరుపుతారని ఒక అధికార ప్రకటన తెలిపింది.

యు. పి., బీహారులలోని 64 లోక్‌సభ నియోజకవర్గాల్లో ముమ్మరంగా పోలింగ్

న్యూఢిల్లీ, మార్చి 18

లోక్‌సభలోని మొత్తం 542 నియోజక వర్గాలకుగాను మూడింట రెండు వంతుల స్థానాలకు పోలింగ్ పూర్తి కావడంతో ఆరవ సార్వత్రిక ఎన్నికలు చివరి ఘట్టానికి సమీపించాయి ఈ రోజు మొత్తం 65 నియోజకవర్గాలలో పోలింగ్ పూర్తి అయింది. వీటిలో 54 నియోజకవర్గాలలో పోలింగ్ పూర్తి కాగా 11 నియోజకవర్గాలలో పాక్షికంగా పోలింగ్ జరిగింది.

మొదటి ఘట్టం మాదిరిగానే నేడు 65 నియోజక వర్గాలలో పోలింగ్ ముమ్మరంగా జరిగింది.

ఉత్తర ప్రదేశ్, బీహార్, నాగాలాండ్‌లలో నేడు పోలింగు జరిగింది. నేడు పాక్షికంగా పోలింగుజరిగిన 11 నియోజకవర్గాలలో ఆదివారంనాడు పోలింగు పూర్తిఅవుతుంది. ఆదివారంనాడు బీహార్, యు. పి. లలోని 42 నియోజక వర్గాలలో కూడా పోలింగు జరుగుతుంది.

లక్నోకు అందిన వార్తలను బట్టి పోలింగు ముమ్మరంగా జరిగింది. అనేక చోట్ల మధ్యాహ్నానికి 40 శాతం ఓట్లు పోలయ్యాయి.

లక్నో, కోహిమాలనుండి అందిన వార్తలనుబట్టి రెండు రాష్ట్రాలలో 65నుండి 75 శాతం ఓట్లు పోలైనట్లు తెలుస్తున్నది.

కాన్పూర్‌లో 70 శాతం

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ ఎస్. ఎం. బెనర్జీ పోటీ చేస్తున్న కాన్పూర్ నియోజకవర్గంలో 65 నుండి 70 శాతం ఓట్లు పోలయ్యాయి

మాజీ విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ పోటీ చేస్తున్న ప్రతాప్‌ఘర్ నియోజక వర్గంలో చాలా ముమ్మరంగా పోలింగ్ జరిగింది.

మూడు కేంద్రాల్లో పోలింగ్ రద్దు

బీహార్‌లోని మోతిహార్ పోలింగ్‌కేంద్రంలో పోలింగ్‌ను రద్దు చేశారు. కొంతమంది బ్యాలెట్ పెట్టెలను ఎత్తుకొని పోయినందున ఈ చర్య తీసుకున్నారు.

బెగుసరాయ్‌లో మూడు కేంద్రాలలో అల్లర్లవల్ల పోలింగ్‌ను రద్దుచేశారు.

నాగాలాండ్‌లోని ఒక నియోజకవర్గంలో 60 నుండి 70 శాతం వరకు ఓట్లు పోలయ్యాయి.

నాగాలాండ్‌లోని మాజీ ముఖ్యమంత్రి, పి.సి.సి. అధ్యక్షులు శ్రీ హోకిసేమా, యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రానోషైజా పోటీ జరుగుతున్నది.

నేటి పోలింగులో రంగంలోగల ప్రముఖులలో కేంద్ర స్టేట్ మంత్రులు శ్రీయుతులు ఎ. పి. సింగ్, రామసేవక్, డిప్యూటీ మంత్రులు ధర్మవీర్‌సిన్హా, బాలగోవిందవర్మ జడ్ ఆర్. అన్సారీ, కె. ఎన్. సింగ్, ప్రజాస్వామ్య కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ, జనతాపార్టీ నాయకులు శ్రీ చంద్రశేఖర్, శ్రీ మధులిమాయేలు వున్నారు,

బీహార్‌లోని 19 స్థానాలకు 115 మంది, ఉత్తరప్రదేశ్‌లోని 45 నియోజకవర్గాలలో 249 మంది పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలలో పోటీ చేస్తున్నది. జనతా పార్టీ 63 స్థానాల్లో పోటీచేస్తున్నది. 14 మంది కమ్యూనిస్టు అభ్యర్థులు, ఇద్దరు మార్క్సిస్టుపార్టీ అభ్యర్థులు, ఆరుగురు ప్రాంతీయ పార్టీల అభ్యర్థులు, 211 మంది ఇండిపెండెంట్లు కూడా రంగంలోవున్నారు.

ఉత్తరప్రదేశ్‌లో దాదాపు 60 శాతం పోలింగ్

ఉత్తరప్రదేశ్‌లో నేడు పోలింగ్ జరిగిన 45 పార్లమెంటరీ నియోజకవర్గాలలో అనేక నియోజకవర్గాల్లో 60 నుండి 70 శాతం పోలింగు జరిగిందని అంచనా. పోలింగు ప్రశాంతంగా ముగిసింది.

ముస్లిం మహిళలు బుర్ఖాలు ధరించి, చంకలో చంటిపిల్లలతో పోలింగు కేంద్రాలకు పెద్ద ఎత్తున వచ్చి ఓటింగులో పాల్గొన్నారు మెజారిటీ నియోజకవర్గాలలో గ్రామీణ ప్రజలు ఏ మాత్రం వెనుకబడిపోలేదు. గ్రామీణ ప్రజలు పిల్లాపెద్ద తేడాలేకుండా తెల్లవారగానే గుంపులుగా తమ తమ పోలింగు కేంద్రాలకు వెళ్ళి ఓటింగులో పాల్గొన్నారు.

మంత్రోచ్ఛాటనతో సాధువులు

కాన్పూర్‌లోని ఒక పోలింగు కేంద్రం వద్ద క్యూలో ఆరుగురు సాధువులు కాషాయ వస్త్రాలు ధరించి, మంత్రోచ్ఛాటన చేస్తూ తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు నిలబడి వుండటం కనిపించింది.

111 సంవత్సరాల వృద్ధుడు

111 సంవత్సరాల వృద్ధుడు రెండు కిలోమీటర్ల దూరం ఒకరి సహాయంతో నడచివచ్చి ఓటుచేశాడు లక్నోకు 30 కిలోమీటర్ల దూరంలోగల ఇటౌంజా పోలింగు కేంద్రంలో ఆ వృద్ధుడు ఓటుచేశాడు.

150 మంది సభ్యుల కుటుంబ పెద్ద

గాజీపూర్‌లో 150 మంది సభ్యుల కుటుంబ పెద్దయిన 114 సంవత్సరాల వృద్ధ మాత పోలింగు కేంద్రానికి వచ్చి ఓటు చేయటం అందరిని ఆకర్షించింది.

బీహార్‌లో

బీహార్‌లో రెండవ ఘట్టం పోలింగు ప్రశాంతంగా ముగిసింది

జహనాబాద్‌లో ఒక కేంద్రంవద్ద ట్రాక్టర్ ప్రవేశించడంతో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు, ఈ సందర్భంగా నలుగురిని అరెస్టు చేశారు. వేగంగా వెళుతున్న కారు క్రింద ఒక బాలుడుపడి మరణించిన తరువాత ఘటన జరిగింది. ఆ ప్రాంతంలో పోలీసు బందోబస్తు అధికంచేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. తరువాత పోలింగు ఎలాంటి అవరోధాలు లేకుండా జరిగింది

నాగాలాండ్‌లో 70 శాతం

నాగాలాండ్ పార్లమెంటరీ నియోజకవర్గంలో 60 నుండి 70 శాతం ఓట్లు పోలయ్యాయి పోలింగు ప్రశాంతంగా జరిగింది.

పోస్టల్‌బ్యాలెట్ రహస్యంగా ఉంచాలి

ఎన్నికల కమిషన్

న్యూఢిల్లీ, మార్చి 18

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు చేసే వారి ఓటింగ్ రహస్యంగా ఉండాలని ఎన్నికల కమిషన్ పేర్కొంది.

ఈ విషయమై ఆదేశాలు కూడా జారీ చేసింది. ఈ సమస్య లేవనెత్తిన జనతా పార్టీకి ఆదేశాల ప్రతిని పంపింది.

ఎన్నికల డ్యూటీలో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్‌లు విడుదలచేయబడ్డాయి. ప్రధానంగా ఈ డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బంది వద్యులు, వారి అధికార్లు ముందు ఓటు ముద్రవేయవలసివచ్చిందనీ, ఓటు రహస్యం దారుణంగా ఉల్లంఘించబడిందనీ ఫిర్యాదులు అందాయి కనుక ఎన్నికల డ్యూటీలో ఉన్న ఓటరే రహస్యంగా ఓటు చేసి తానే కవరులో పెట్టాలి అని కమిషన్ తెలిపిందని జనతా ప్రధాన కార్యదర్శి శ్రీ అద్వానీ నేడు చెప్పారు.

ఓటర్లుగా రిజిస్టర్ చేసుకోకపోవడం శిక్షార్హం చేయాలి

శ్రీబహుగుణ సూచన

లక్నో, మార్చి 18

అర్హులైన వ్యక్తులు ఓటర్లుగా రిజిస్టర్ చేసుకోకపోవడాన్ని ప్రజాప్రాతినిధ్య చట్టం కింద శిక్షార్హంగా పరిగణించాలని ప్రజాస్వామ్య కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నేడిక్కడ అన్నారు.

అర్హులైన ఓటర్ల జాబితానుండి పేర్లు తొలగించబడిన ఘటనలు అనేకమున్నాయని తెలిసినట్లు పత్రికాగోష్టిలో ఆయన చెప్పారు.

ఓటమిని ఒప్పుకున్న జగ్‌జీవన్‌రామ్:

ఎం. పి. ల ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 15

నాయకత్వ సమస్య గురించి మాట్లాడుతూ ప్రతిపక్షానికి ఇద్దరు నాయకులు ఎన్నికయ్యే స్థితిని కాదనలేనన్న జగ్‌జీవన్‌రామ్ నిజానికి మొత్తం ప్రతిపక్షం పరాజయాన్ని ఒప్పుకున్నట్లేనని ఏడుగురుకాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు నేడిక్కడ అన్నారు.

నిన్న జగ్‌జీవన్‌రామ్ పత్రికా గోష్టిలో నిరాశ వ్యక్తమయిందని వారన్నారు. ఆయన వైఖరి భారత ప్రజలను అవమానించేదిగా ఉందని, వారిపై ఆయన విశ్వాసముంచడం లేదని చెప్పారు.

ఇద్దరు నాయకులుండవచ్చునన్న వాదనకూ, విజయం తథ్యమన్న ప్రకటనకూ పొంతన లేదని వారన్నారు.

జనతా దుబారా

ఎన్నికల ప్రచారానికి జనతావారు యథేచ్ఛగా డబ్బు ఖర్చు పెట్టారని ఆయుగురు కాంగ్రెసు యం. పి. లు మరొక ప్రకటనలో విమర్శించారు.

తాము నిరాడంబరులమని జనతావారు చెప్పుకున్న బడాయిల బండారం బయటపడింది అన్నారు.

పిరాయింపులపై జనతావారుచేసిన తాజా ప్రకటనలనుబట్టి పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై వారికి ఎలాంటి నమ్మకం లేదని స్పష్టమవుతున్నట్లు మరో యం. పి. ల ప్రకటన విమర్శించింది.

నాయకత్వ ఎన్నికలో సమస్య ఉండబోదు

— అద్వానీ

న్యూఢిల్లీ, మార్చి 18

పార్టీ నాయకుడిని ఎన్నుకోవడంలో సమస్య ఉండబోదని జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. కె. అద్వానీ నేడిక్కడ అన్నారు.

జనతా, ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లకు వేర్వేరు నాయకులుంటారా: లేక రెండు పార్టీలూ విలీనమవుతాయా : అన్న సమస్య పై వచ్చే కొద్ది రోజుల్లో నిర్ణయం జరుగుతుందని ఒక పత్రికా గోష్టిలో అన్నారు,

ఈ సమస్యపై జగ్‌జీవన్‌రామ్ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నానన్నారు. ఉదయం ఆయనను కలుసుకున్నాననీ ఆ సందర్భంగా అయ్యాతికార్ కూడా ఉన్నారని తెలిపారు. గెలుపొందిన ప్రజాస్వామ్య కాంగ్రెసు అభ్యర్థులు మార్చి 23 న రాజ్‌ఘాట్‌లో గాంధీ సమాధివద్ద ప్రతినపూనుకునే జనతా సభ్యులతో కలిసివచ్చేందుకు శ్రీరామ్ అంగీకరించారని అద్వానీ చెప్పారు.

ప్రతిన తీసుకునే కార్యక్రమానికి ముందు పార్టీ నాయకుడి ఎన్నిక జరగవచ్చునన్నారు.

ఓట్ల లెక్కింపు ఫలితాల ప్రకటన సమయంలో సహనం వహించాలని జయప్రకాష్ నారాయణ్ నేడు జనతా కేంద్ర కార్యాలయం నుండి ఒక ప్రకటన చేశారు. పోలింగులో క్రమశిక్షణ ప్రదర్శించిన ఓటర్లను ప్రధానంగా యువకులను అభినందించారు.

తమ పార్టీ అధికారంలోకొస్తే వారం రోజుల్లోగా ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి స్థూలంగా కొన్ని భావనలు రూపొందించామన్నారు

అత్యవసర పరిస్థితి, పత్రికలపై సెన్సార్ షిప్‌లరద్దు, రాజకీయ ఖైదీల విడుదలపై ఈ నిర్ణయాలుంటాయన్నారు అధికారంలో కొస్తే ప్రభుత్వం ఏర్పాటుపై తమకు కొన్ని భావనలున్నాయన్నారు.

ఎన్నికల సమాచారానికై సచివాలయంలో కంట్రోలు రూమ్

హైదరాబాద్, మార్చి 18

ఆంధ్రప్రదేశ్‌లోని 42 పార్లమెంటరీ నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ ఆఫీసర్లనుండి ఎన్నికల ఫలితాల సమాచారం అందుకొనేటందుకు సచివాలయంలో (జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఎలక్షన్స్‌విభాగం) ఒక "కంట్రోలు రూమ్" ఏర్పాటు చేయబడుతుందని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలిపారు.

ఈ కంట్రోలు రూమ్ మార్చి 20వ తేదీ సాయంత్రం 5 గంటలనుండి పనిచేయడం ప్రారంభిస్తుందని, మొత్తం 42 నియోజకవర్గాల ఫలితాలు తెలిసేంతవరకు రాత్రింబవళ్లు పనిచేస్తుందని తెలిపారు.

రాష్ట్రంలోని ఎన్నికల ఫలితాలకు సంబంధించిన సమాచారాన్ని టెలిఫోన్ నెం. 38005 కు రింగ్‌చేసి తెలుసుకో వచ్చునని తెలియ చేశారు.

ఎన్నికల ఫలితాలను ఆంధ్రప్రదేశ్ మ్యాప్‌తో వున్న ఒక బోర్డుపైన విద్యుత్ దీపాలలో ప్రదర్శించబడుతుందని తెలిపారు.

ప్రజలకు సమాచారం అందచేయుటకు గాను సచివాలయం మెయిన్ గేటువద్ద కూడా ఒక ప్రత్యేకబోర్డు ఏర్పాటు చేయబడుతుంది, పార్టీలవారిగా 42 నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల ఫలితాలను తెలియ చేయబడతాయని అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో 22 కేంద్రాల్లో తిరిగి పోలింగ్ :

ఎన్నికల కమిషన్ ఉత్తర్వు

న్యూఢిల్లీ, మార్చి 18

పశ్చిమ బెంగాల్‌లోని 5 పార్లమెంటరీ నియోజకవర్గాల్లోని 22 పోలింగు స్టేషన్ల లోను, జమ్మూ-కాశ్మీర్‌లోని బారాముల్లాలో ఒక పోలింగు స్టేషన్‌లోను తిరిగి పోలింగు జరపాలని ఎన్నికల కమిషన్ నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

రిటర్నింగ్ ఆఫీసర్లనుండి వచ్చిన నివేదికల ప్రకారం పోలింగుస్టేషన్లలో బ్యాలెట్‌పత్రాలను లాక్కోవడం, బ్యాలెట్ పత్రాలపై ముద్రలువేసి, బ్యాలెట్ పెట్టెల్లో వేయడంలాంటి ఘటనలు జరిగాయని ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ప్రకటనలో తెలియచేసింది.

ఈ పోలింగ్‌స్టేషన్లలో తిరిగి పోలింగ్ ఆదివారం, ఇదివరకు జరిగిన వేళల్లో జరుగుతుందని తెలియచేసింది.

బీహార్, పశ్చిమబెంగాల్, హరియానా ఉత్తరప్రదేశ్‌లలో 18 పోలింగ్ స్టేషన్లలో తిరిగి పోలింగు జరగాలని నిన్న ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ పోలింగు స్టేషన్లలో రేపు పోలింగు జరుగుతుంది.

జమ్మూ కాశ్మీర్‌లో బారాముల్లా పార్లమెంటరీ నియోజకవర్గంలోను, పశ్చిమ బెంగాల్‌లోని డైమండ్ హార్బర్, బారక్‌పూర్, డండం, బర్ద్వాన్, కట్వాపార్లమెంటు నియోజకవర్గాల్లోను కొన్ని పోలింగు కేంద్రాల్లో తిరిగి పోలింగ్‌కు ఉత్తర్వులు జారీచేయబడ్డాయి.

పిరాపూర్ పోలింగ్ స్టేషన్‌లో తిరిగి పోలింగ్

న్యూఢిల్లీ, మార్చి 18

అమేథి పార్లమెంటరీ నియోజకవర్గంలోని పిరాపూర్ పోలింగ్ స్టేషన్‌లో మార్చి 16న కొన్ని బ్యాలెట్ పత్రాలను ఎత్తుకపోయిన ఘటన దృష్ట్యా అక్కడ తిరిగి పోలింగ్‌కు ఉత్తర్వులు ఇచ్చినట్లు అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలిపారు.

కాల్పుల్లో ఒక వ్యక్తి మృతి

లక్నో, మార్చి 19

ఆజంగఢ్ జిల్లా కంధపూర్ పోలీస్ స్టేషన్ క్రిందవున్న చికోటా గ్రామంలో మార్చి 16వ తేదీన తుపాకితో ఒక వ్యక్తిని కాల్చిచంపారని అధికార ప్రతినిధి ఒకరు తెల్పారు.

పోలింగ్‌స్టేషన్‌కు 2 ఫర్లాంగుల దూరంలో రెండు ముఠాలకు చెందినవారు ఘర్షణపడిన తరువాత కాల్పులు జరిగాయని ఆ ప్రతినిధి తెలియచేశారు.

'ప్రతిపక్షాల'చే దౌర్జన్యాలు కొనసాగింపు:

శ్రీమతి పూరబి ముఖర్జీ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 18

కాంగ్రెస్‌కు ఓటు వేయకుండా ప్రజలను భయభ్రాంతులను చేయటానికి "ప్రతిపక్షాలు" హింసా, బెదిరింపులు, చివరకు హత్యలను కూడా కొనసాగిస్తున్నాయని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి పూరబి ముఖర్జీ నేడు తీవ్రంగా విమర్శించారు:

జనతాపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ చరణ్ సింగ్ పోటీ చేస్తున్న భాగపేట నియోజక వర్గమండి ఇందుకు సంబంధించిన నిర్దిష్ట ఘటనలు తన దృష్టికి వచ్చాయని విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.

కొద్ది రోజుల క్రితం నాలుగు సంవత్సరాల బాలుని దొంగతనంగా ఎత్తుకపోయారు కాంగ్రెసుకు ఓటువేస్తానని ఆ బాలుడి తండ్రి చెప్పినందునే ఈ దుర్మార్గం పూనుకున్నారు. ఆటు తర్వాత ఆ బాలుని శవం ఒక బావిలో కనిపించింది.

కాంగ్రెసుకు ఓటువేస్తానని చెప్పినందుకు ఒక హరిజన మహిళను నిర్దాక్షిణ్యంగా కొట్టారు.

బి. ఎల్. డి. నాయకులు ఎన్నికల్లో ఎవ్వరు పోటీచేసినా ఇటువంటి ఘటనలు సహజమైపోయాయని అన్నారు.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ రాథోర్‌భాయ్, గుజరాత్ యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ వి. ఎన్. పరాస్ యాలపై జరిగిన దాడిని వివరించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లోని నంద్యాల నియోజక వర్గంనుండి పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య నుండి అందిన సమాచారం ప్రకారం జనతా పార్టీ మద్దతుదారు పెద్ద ఎత్తున దొంగఓట్లు వేయించినట్లు తెలుస్తున్నదని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటువేసే హరిజనులు, ముస్లిమ్‌లు, బలహీనవర్గాలవారినిపోలింగు కేంద్రాల దరిదాపులకు కూడా రానీయలేదని శ్రీ వెంకటసుబ్బయ్య తనకు తెలియ చేశారని అన్నారు మాజీ హరిజన ఎం. పి శ్రీ ఎస్. నాగప్ప పై విషయాన్ని ధృవీకరిస్తూ తనకు వ్రాశారని అన్నారు.

జార్జి ఫెర్నాండెజ్ పోటీచేస్తున్న ముజఫర్‌పూర్ నియోజకవర్గంలో అధికార్లు జనతాపార్టీకి పెద్ద ఎత్తున సహాయం చేసి నట్లు, నియోజకవర్గంలో తిరిగి పోలింగ్ జరపాలని కోరుతూ అక్కడినుండి టెలిగ్రామ్‌లు అందాయని అన్నారు. ఎన్నికలసందర్భంగా ఆటు తర్వాత ఓటర్లకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ఎన్నికల కమిషన్‌ది, ప్రభుత్వానిదని అన్నారు. ఓటర్లు ఎవరికి ఓటు చేసినప్పటికీ వారిని బాధించకుండా చూడటానికి కాంగ్రెసు కృషి చేయగలదని అన్నారు.

కడుపులో బిడ్డకు భూమిలో భాగం

రాష్ట్ర హైకోర్టు తీర్పు

హైదరాబాద్, మార్చి 18

భూగరిష్ట పరిమితి చట్టం అమలులో కొచ్చిన తేదీన, తల్లి కడుపున ఉండి, తర్వాత పుట్టిన బిడ్డను ఆ కుటుంబ యూనిట్‌లో మైనర్ సభ్యురాలిగా పరిగణించాలి.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా రామచంద్రరావు నేడీ తీర్పు ఇచ్చారు.

ఈ విషయమై భూసంస్కరణల అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఒంగోలు) అధ్యక్షుడు చెప్పిన అభిప్రాయాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలుచేసిన రివిజన్ పిటిషన్‌ను ఆయన కొట్టివేశారు. ఈ సమస్యపై అప్పిలేట్ ట్రిబ్యునల్‌లోని సభ్యుడే అధ్యక్షుడి భావనతో విభేదించారు. తల్లి కడుపున ఉన్న బిడ్డ కుటుంబ యూనిట్ సభ్యురాలు కాదని ఆయన వాదించారు.

1973 ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (వ్యవసాయకభూముల పరిమితి) చట్టం 1975 జనవరి 1 వ తేదీన అమలులో కొచ్చింది చట్టంలో అంకితం అమలుకు ప్రకటిత తేదీ ఇదే.

ఈ తేదీ నాటికి తల్లి కడుపున ఉన్న బిడ్డను, చట్టంలోని సెక్షన్ (ఎఫ్) కింద కుటుంబ యూనిట్ సభ్యురాలిగా పరిగణించాలా లేదా అన్న విషయంపై సమస్య ఉత్పన్నమయింది.

క్రీడారంగం

భారత మహిళా జట్టు విజయం

కామన్‌వెల్తు టేబుల్ టెన్నిస్ పోటీలలో

పీటర్‌పోర్టు, మార్చి 18

కామన్‌వెల్త్ టేబుల్‌టెన్నిస్ చాంపియన్‌షిప్ మహిళల పోటీలో గ్రూపు బి లో భారత జట్టు వేల్స్ జట్టును 3.0 స్కోరుతో ఓడించింది. అయితే గ్రూపు ఎలో భారత, కెనడాతో ఓడిపోయింది.

శైలజ సలోఖె కెనడాకు చెందిన మెరియానెను 21-18, 19 12.12.14 తో ఓడించింది

ఇతర పోటీలలో ఇందుపూరి 11-22, 14-21 స్కోరుతో ఇదెనా చేతిలో ఓడిపోయింది. డబుల్స్‌లో భారతజట్టు ఓడిపోయింది.

పాక్ జట్టు చే 102/4 పరుగులు

జార్జిటౌన్, (గుయానా) మార్చి18

వెస్టిండీస్ - పాక్ జట్లమధ్య ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్టు పోటీలో పాక్ జట్టు మొదటిరోజు నేడు లంచ్ సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 102 పరుగులు చేసింది.

అనంతపురంలో అథ్లెటిక్ పోటీలు

అనంతపురం ప్రభుత్వ కళాశాల 56 వ వార్షిక అథ్లెటిక్ పోటీలు మార్చి 1 వ తేదీన జరిగాయి అటవీశాఖ కన్సర్వేటర్ శ్రీ జయరామ్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. శ్రీమతి జయరాం విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సుదర్శనం అధ్యక్షత వహించారు.

బాలికల విభాగంలో కుమారి ఎస్. సుధామణి, బాలుర విభాగంలో శ్రీ డి. కృష్ణ ప్రసాదులు కళాశాల ఉత్తమ అథ్లెట్స్‌గా ఎంపిక అయ్యారు. ఎస్. వి యూనివర్సిటీ క్రికెట్ ఛాంపియన్‌షిప్, టెన్నిస్ ఛాంపియన్‌షిప్, స్టాఫ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ సాధించిన కళాశాల జట్లకు ప్రత్యేక బహుమతులు యివ్వబడ్డాయి.

విద్యార్థినాయకుడు శ్రీ ఎం. గౌతమ్ కుమార్ వందనసమర్పణచేశారు.

బస్సు ప్రమాదంలో 27 మంది పోలింగ్ సిబ్బందికి గాయాలు

బెంగుళూరు, మార్చి 19

కూర్గుజిల్లా సోమవార్‌పేట పట్టణంలో నేటి ఉదయం జరిగిన కర్నాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు ప్రమాదంలో 27 మంది పోలింగు ఉద్యోగులు గాయపడ్డారు. ఎన్నికల నిర్వహణకై ఈ బస్సును తీసుకోవడం జరిగింది.

ఇక్కడకు అందిన అధికార సమాచారం ప్రకారం గాయపడినవారిలో 8 మందిని హాస్పటల్‌లో చేర్పించినట్లు తెలిసింది. బస్సులో 47 మంది ప్రయాణం చేస్తున్నారు.

పోలింగు సామగ్రికి ఎలాంటినష్టం జరగలేదు.

గాయపడినవారి స్థానాల్లో ఎన్నికలు నిర్వహించడానికి రిజర్వ్‌లోవున్న సిబ్బందిని పంపించారు ఈ ప్రాంతం బెంగుళూరు పార్లమెంటరీ నియోజక వర్గానికి చెందినది.

ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికిగాను సోమవారపేటలో డిప్యూటీ కమిషనరు శ్రీ స్వతంత్రరావు, పోలీసుసూపరింటెండెంటు శ్రీ కె. శ్రీనివాస అల్వా మకాం వేశారు.

సోవియట్ కథ

కిచెన్ డ్యూటీ

— శామ్యూల్ స్వతోప్

బిబికోవ్ కుర్చీ పీటమీద ధుమధుమలాడుతూ కూర్చుని, మహా చిరాకుపడుతూ వున్నాడు.

'తుక్కు అవతల పారపోయడం మరచిపోకూ' అంది అతని భార్య

'ఇన్ని పనులు ఒక్కసారి చెయ్యడానికి నేనేం మర మనిషిని కాను' అని అతడు రుసరుసలాడేడు.

వాళ్ళ కుటుంబంలో నిర్ణయించుకొన్న దినసరి బాధ్యతల ప్రకారం అతనికి ఈవేళ వంట యింటి డ్యూటీ, అందుచేతనే పొద్దుటి నుంచీ అతడు చిరచిరలాడుతున్నాడు ఇంక ఆపుకోలేని స్థితికి వచ్చేస్తున్నాడు.

"ఈ వెధవ చెత్త ఎక్కడినుంచి పోగడింది!'

అర్థంలేని ప్రశ్న. సమాధానం అనవసరం అతని భార్య విని ఊరుకుంది

'ఎవడో చవట సంవత్సరాది చెట్టు కొమ్మల్ని చెత్త గొట్టంలో పడేశాడు అవి మధ్యన అడ్డుకొన్నాయి. ఎనిమిదో అంతస్థులో వున్న కుర్రవెధవలేకూడ అంతపనీ చెయ్యగలవాడే కాని ఇప్పుడు చేసింది [illegible] అనుకుంటా బుద్ధిహీనుడు!'

'కోల్యా! మాటలతో పనికానివ్వడం లేదు ఓ వ్యాసం వ్రాసుకుంటున్నా' నంది అతని భార్య మృదువుగా.

బిబికోవ్ అన్నాడు 'ఔను కదూ పొరపాటయింది. ప్రభుత్వ వ్యవహారాలు చూసుకోకుండా అడ్డు పడుతున్నా కదూ!'

ఈ దెబ్బకి మాట తోచనివ్వడంలేదుట ఓల్గాకో. రాజకీయ దురంధరులు తన ఆలోచనలు కౌగిలించుకొని పెడుతుంటే తాను వంటింటి బాతాఖానీ ప్రారంభించాడు కుర్రాళ్ళనన్నట్లు పోయి పని చూసుకో మంటుంది చాలా బాగుంది నోరు నొక్కేసింది. ఎటువంటి దశ పట్టిందిరా, పదేళ్ళ క్రితం ఎదురు చెప్పగలిగేదా!

పదేళ్ళ క్రితం వాళ్లు కొత్తగా పెళ్ళి చేసుకొన్నారు. అప్పుడామె ఒక వాచ్ ఫ్యాక్టరీలో ఏదో సామాన్యమైన పని చేస్తుండేది అతడు చదువు కొంటున్నాడు అతడేం చెప్పినా ఆమె సరేననేది చేసేది. కాని తిరిగి చూసుకొనే లోపున ఇంటి పనులు, పిల్లల పనులు వంటపనులు చేస్తూనే ఆమె సాంకేతిక విద్యాలయం పరీక్షలు పాసయింది. కర్మాగారం మేనేజరు అయింది నగర సోవియట్‌కు ఎన్నుకున్నారు. అతను స్థానికగృహనిర్మాణాల విభాగంలో ఇంజనీరుగా చేరాడు. అలాగే వున్నాడు. ఇప్పుడామెది పెద్ద స్థానం చూస్తుండగా ఒక్కసారిగా ఎదిగిపోయింది అతడక్కడే పాతుకున్నాడు.

టెలిఫోన్ మోగింది ఆమె రిసీవరు తీసుకొంది

"హలో... ఔను. ఎదురుచూస్తున్నాను. వస్తే ఇప్పుడే రావచ్చు. ఇంటివద్దనే వుంటా." ఆమె తన ఎడ్రసునిచ్చింది

ఏమిటదర్థం ... 'ఇంటివద్దనే వుంటా' నట. అనుకొన్నాడు బిబికోవ్ ఎవరో చోటర్లు వస్తారు తాను వంటింట్లో చేరి, గిన్నెలూ గ్లాసుల మధ్య నిశ్శబ్దంగా కూర్చోవాలి వాగ్గేయకారుడు మార్తిమ్యనోవ్‌తో కూర్చుని కబుర్లు చెప్పుకోవటం వినేవాడికి దుర్భరం. పరంటింటి మాట మసిని విన్న ఆయనకు వస్తానని మాట యిచ్చాడు ఈవేళ ఫోను చేసి వస్తుందని క్షమార్పణ చెప్పుకున్నాడు. ఎన్నో అవార్డులు తెచ్చుకొన్న ఆ గాయకుడితో తనకు స్నేహం వుండడం అతనికెంతో గర్వం అయితే వాళ్లు కలుసుకొన్నప్పుడు మాట్లాడుకొనేది సంగీతం గురించికాదు. ఏవో గప్పాలు, చదరంగం ఆడుకొనేవాడు.

ఆఫీసు కెళ్ళినప్పుడు 'నిన్నంతా మార్తిమ్యనోవ్‌తో' కబుర్లలో గడిచిపోయిందని గొప్పగా చెప్పుకొనేవాడు

అతని భార్య రాసుకొంటూనే వుంది.

అతడు ఉడికిపోతున్నాడు. 'నేను అది చెప్పినట్లల్లా చెయ్యాలేమిటి? ఆ చెత్త తరవాత పారపోయొచ్చు' ననుకొన్నాడు కప్పించుకు పడక కుర్చీలో కూర్చుని పేపరు తీసు

చదువు జరగలేదు కునుకుపట్టింది హఠాత్తుగా ఉలికిపడి లేచాడు

చెత్తడబ్బా బయటికి తీసుకెళ్ళేప్పుడు కప్పుకొండా పడవ్వకేం? అంది భార్య.

వంటింట్లోకి వెళ్ళి చెత్తతో నిండివున్న బకెట్ తీసుకొన్నాడు. చెయ్యి చాచి అంత దూరాన పట్టుకొని లిఫ్టుకి నడిచాడు

చెత్తకుండీ దగ్గరే ముసలి సిదోర్కిన్ ఎదురయ్యాడు

ఇదే వరస అది పట్టుకెళ్ళు ఇది పట్టుకెళ్ళు అంటూ ఒకటే ఆజ్ఞలు మీ ఆవిడ. ఏంచేస్తూంది సిగరెట్టు కాలుస్తూంటుందా?

వ్యాసం రాసుకుంటూంది

'మా ఆవిడ పెన్షన్ ముందు టైపిస్టుగా ఉండేది

'ఆడవాళ్ళకి స్వాతంత్ర్యం వచ్చింది కదా' అని బిబికోవ్ చిరునవ్వు తెచ్చిపెట్టుకొన్నాడు

'బాగా చెప్పింది వెళ్లు

తిరిగి వచ్చేప్పుడు లిఫ్టులో మార్తిమ్యనోవ్ ఎదురయ్యాడు.

ఇక్కడేం చేస్తున్నావని అడగనే అడిగాడు

బిబికోవ్ స్నేహితుడికి కనబడకుండా బకెట్ వెనక్కి పెట్టుకొంటూ నేనుండేదే యిక్కడే అన్నాడు

ఇంకనేం ఓ చిన్నసాయం మళ్ళోకోవా వుందెక్కడ

మరో జోవా నా భార్యే

'చెప్పేవేకాదు! అయితే బిబికోవ్ నీ మాట వినా?'

'ఆమె తన పుట్టింటి పేరే వాడుతుంది'

'అదృష్టవంతుడివి' అంటూ మార్తిమ్యనోవ్ ఉత్సాహం పట్టలేక బిబికోవ్ భుజం మీద ఒక్క చరుపు చరిచాడు అతని చేతిలో వున్న బకెట్ కుదుపుకు కిందపడింది అడుగు నాడుగున వున్న చేప పొలుసులు ఎగిరి ఆ గాయకుని బూట్లమీద వెండిబిళ్ళల్లా అతుక్కున్నాయి.

'క్షమించు ఈవేళ కిచెన్ డ్యూటీ నాది' అంటూ బిబికోవ్ ఉక్కిరిబిక్కిరిగా సిగ్గు పడిపోయాడు 'నా భార్యకి సాయం'.

'మంచి పని చేస్తున్నావ్' మంచిదే.

బిబికోవ్ తన మిత్రుడ్ని తీసుకెళ్ళి భార్యకి పరిచయంచేసి వంటింట్లోకి పరుగెత్తాడు ఓ నిమిషం పోయాక తిరిగివచ్చి తలుపుదగ్గర నిల్చున్నాడు.

మార్తిమ్యనోవ్ బిబికోవ్‌తో మాట్లాడేటప్పటిలా దర్పం చూపడంలేదు చిన్నవాడైన తన కొడుక్కి స్టూడియో పెట్టుకొనేందుకు ఒక కొత్త భవనంలో గది అడుగుతున్నాడు. కొడుకును గురించి కన్న తన గొప్పలు ఎక్కువ చెప్పుకొంటున్నాడు తన భార్య అతిమృదువుగా పరిస్థితి వివరిస్తూంది. ఆ సమయంలో బిబికోవ్ తూలి తలుపుమీద పడడం తలుపు తెరుచుకొని, అతడు గదిలోకి తూలడం జరిగింది.

'మీ మాటలకి అడ్డంరాలేదు కదా!' అంటూ తెగ ఆయాస పడ్డాడు.

'లేదు లేదు నీ భార్య పరిస్థితి అంతా చెప్పారు థాంక్స్. శ్రమ యిచ్చా, క్షమించండి'.

బిబికోవ్ మిత్రుడ్ని సాగనంపాడు.

'నీ భార్యనుగురించి ఎప్పుడూ చెప్పలేదేం చాలా తెలివిగలది చక్కనిది కూడా. ఎప్పుడూ ఇంటికి రమ్మనేవా అని లేదు కొడుక్కి తినేస్తా మనుకున్నావేం!'

'హే ఏం మాట అన్నావయ్యా!' అంటూ బిబికోవ్ ఆనందపడిపోయాడు

'మవ్వొస్తే మహాభాగ్యం అనుకుంటాం'

బిబికోవ్ తిరిగివచ్చాడు.

నడు, వంటఇంట్లో నేను సాయం చేస్తానని అతని భార్యలేచి [illegible].

'అక్కర్లేదు, ఏమీ వద్దు' అని బిబికోవ్ మహానందంతో అభ ఉత్తరం తెలిపాడు నేను చేసేస్తా ఈవేళ వంట నాది. ఎలా చేస్తానో చూడు. అంటూ అతడు వంటింట్లోకి నడిచాడు.

పరిచయం

ఉత్తమ కో-కో కోచ్ శ్రీ నాగేశ్వరరావు

ఈ సంవత్సరం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో జరిగిన జాతీయ రూరల్ పోటీలలో కో—కో బాలికల విభాగంలో ప్రథమ స్థానం పొందినది ఆంధ్ర జట్టు. ఫైనల్స్‌లో కర్నాటకతో ఆడటం జరిగింది.

ఆంధ్ర బాలికల జట్టులోని బాలికలు బాలికలు అంటం కంటె పిల్లలు అంటే బాగుంటుందనుకుంటాను ఇంతటి విజయాన్ని సాధించగలగటానికి ముఖ్య కారకులు కో కో కోచ్ అయిన శ్రీ వి. నాగేశ్వరరావు గారు ఈ జట్టుకి శిక్షకులు వీరే

వీరు 1942 జూన్ 1 న బాపట్ల తాలూకాలో జన్మించారు వీరికి చిన్నతనమునుండి డ్రిల్లుమాస్టర్ కావలెనన్న కోరిక గలదు అందువలన రాజస్థాన్‌లోని ఎన్ ఎఫ్ సి లు ట్రయినింగ్ పూర్తిచేశారు

గుంటూరు జిల్లాలోని పచ్చం తాడిపర్రులో ఆరు సంవత్సరములనుండి పిల్లలకు కొకో నేర్పుతున్నారు.

క్రమశిక్షణ గుణములుగల వ్యక్తి శ్రీ నాగేశ్వరరావు వీరి పాఠశాలనుండి కొకోఆటలో బాలికలు జిల్లా పోటీలలో మూడు పర్యాయములు ప్రథమ స్థానము, రాష్ట్రస్థాయి రూరల్ పోటీలలో రెండు పర్యాయములు ద్వితీయ స్థానములు పొందిరి

జాతీయ పోటీలలో ఆంధ్రరాష్ట్ర జట్టులో



నాగేశ్వరరావు గారు

ఈ సంవత్సరం జాతీయ బంగారుపతకం ఆంధ్ర జట్టు పొందడానికి కె. రత్నకుమారి [యింతకు కితం ఈమె గురించి ప్రచురించడం జరిగింది] యస్ డి మల్లేశ్వరిలు అత్యద్భుతముగా ఆడి విజయం పొందటానికి కృషి చేశారని శ్రీ నాగేశ్వరరావు గారు చెప్పారు

ముందు ముందు ఆంధ్ర బాలబాలికలు నాగేశ్వరరావుగారి శిక్షణలో ఆంధ్ర క్రీడారంగ కీర్తిని మరింత వృద్ధి చేస్తారని ఆశిద్దాం

వెంపటి ఉమామహేశ్వరం



పనికొచ్చే ముక్క

ఒక రోజున హోటల్లో కాఫీ తాగుతున్నాను. పక్క టేబిల్ దగ్గర యెవరో మాట్లాడుకుంటున్నారు నాకు తోడు యెవరూ లేక పోవడంవల్ల యథాలాపంగా వాళ్ళ మాటలు వింటున్నాను.

"వీళ్ళని తగలెయ్యా! చంపేస్తున్నారయ్యా. యిద్దరిద్దర్ని ఎటన్నంటే ఎక్కడనుంచి తెచ్చేది!" విసుక్కుంటూ అన్నాడొకాయన.

"నాదిచూడు బాడ్ లక్. మనకి కోటా ఫిక్స్ చెయ్యక ముందే మా వాళ్ళిద్దరు చేయించేసుకున్నారు! లేకపోతే నాకిచ్చింది లేకపోవును" నొచ్చుకుంటూ అన్నాడింకొక వ్యక్తి.

"వేరొక ఫామిలీ ప్లానింగ్ ఆపరేషను కాదుగాని ప్రాణాలు పోతున్నాయి ఎప్పుడో పుట్టబోయే వాళ్ళని ఆపడంకోసం యిప్పుడు యిరుకున్న వాళ్ళ నరాలు తోడేస్తున్నారు" నిస్పృహాయంగా నిట్టూర్చాడొకను

అంతసేపూ మౌనంగా వింటూవున్న నాకు వాళ్ళ బాధేమిటో అర్థమైంది నేనూ కల్పించుకు వాళ్ళతో మాటల్లోకిదిగాను వాళ్ళ సమితిలో ఉద్యోగస్తులట. వాళ్ళ సమితిలోని ఉద్యోగస్తులందరూ తలా యిద్దర్ని తీసుకువచ్చి కుటుంబనియంత్రణ ఆపరేషను చేయించాలని "హుకుం" జారీ అయిందట! ఎలుబడి అధికారంలో వున్నవాళ్ళు కాబట్టి ఏ అధికార్లు ఆదేశాలిచ్చేస్తారు పట్టుకొండి అధికారమూ లేని యిలాంటి చిన్న ఉద్యోగసులు నలిగి పోతారు. ఆదేశం అమలు చెయ్యకపోతే అధికారితో చిక్కు. అమలు జరపాలంటే అవతలివారితో చిక్కు

"నన్ను చూస్తూనే మా వీధిలోవాళ్ళు ముఖం చాటు చేసేస్తున్నారు యెక్కడ మొహమాట పెట్టేస్తానో నని" అన్నాడు అవతలాయన

"మీ ఆఫీసరికి ప్రెసిడెంటుకి చేయించు చెయ్యలేక పోయానూ కొంత కోటా పూర్తి చేసు అన్నాను

నా మాటకి నవ్వి అన్నాడు యికరాయన:

"ఏం సరేనండి మొగుళ్ళం యేదో పూరిమీద పడతాం కాని లేడీ టీచర్లున్నా రండి వాళ్ల మహా ఇబ్బంది పడిపోతున్నా రండీ" అన్నాడు [illegible]

సమానమైన వేతనానికి సమానమైన పని యిక్కడ అమలు జరుగుతోందనిపించింది నాకు! అధికార్ల ఆదేశాలకి ఆడేమిటి మొగేమిటి అంతా ఒకటే అక్కడ తేడాలేమీ వుండవు

"కుటుంబ నియంత్రణలో నిర్బంధమేమీ లేదు అంతా యిష్టంగా వుంటేనే అంటున్నారు కదండీ పెద్ద పెద్ద వాళ్ళంతాను?" అన్నాను నిజంగా సందేహంతో సతమతమవుతున్న వాడిలా

"పైకి అలా అనకపోతే యెలా అంటారండి పేపర్లలో యెక్కిస్తారని అలా అంటూ వుంటారు కిందేమో వారు పొగ బెట్టేస్తారు ఉద్యోగం చేసుకునేవాళ్ళం అధికార్లతో మాట ఎదిరించేమా! లేదింకెగ్గరుండి వాళ్ళ మొహం చూడకుండా గడపదామె అన్నాడతను యీ ఉద్యమంలోని "ఐచ్ఛికత"ని వివరిస్తూ

"మీ ఉద్యోగసులంతా కలిసి యిది మావలకాదని ఉమ్మడిగా చెప్పలేరా!" అన్నాను

అలా చెయ్యడానికి మాకేమైనా కొమ్ములు మొలిచాయేమిటండీ! అసోసియేషన్ తరఫున దెబ్బలాడ్డానికి మాకు టెక్నికల్‌గా కుదరదండీ' అన్నాడు.

యిదీ అలా యిరికిండైన విషయం. కాగితం మీదేమో అధికారం అజమాయిషీ యేమీ వుండదు మాటల్లోనేమో ఒడి పెట్టేస్తారు కలం కూడా ఆఫీసరుకి కోపం రాకూడదనే యీ ఉద్యోగస్తులందరూ సతమతమైపోతారు అదివాయే ఒకటైనా మొండిమనిషి వుంటే యేకో సెంటో వాళ్లి కొనేస్తారు లేకపోతే మారుస్తారు మంచి తమాషా అయిన పరిస్థితి. అంతా ఇష్ట ప్రకారమే. ఆ యిష్టమేమో హాబ్‌సన్స్ ఛాయిస్' లాంటిది! అంటే హాబ్‌సన్ అనే ఆయన గుర్రాలని అద్దెకిచ్చేవాడట ఖాతాదార్లు ఆ గుర్రపు శాలలోని తమ కిష్టమొచ్చిన గుర్రాన్ని తీసుకోవచ్చు కాని వరుసలో మొదటి గుర్రాన్నే విధిగా తీసుకోవాలి దాంతోటి కియుకొచ్చే టప్పటికి తీసుకుంటే మొదటి గుర్రాన్ని తీసుకోవడం లేకపోతే నోరుమూసుక్కూచోవడం అయింది) ఈ కుటుంబ నియంత్రణ కార్యక్రమంలోనూ యిష్టంకూడా అలాంటిదే కానయితే ఇక్కడ అలా నోరుమూసుక్కూచోవడం వీలు పడదు కాబట్టి విధిగా "యిష్టంతో నే" నిర్బంధం!

"అయినా యింత హైరానపడిపోతున్నాం గానండి జనాభా ఎవరన్న కంట్రోలవుతుం దంటారా!" అడిగాయన నిస్పృహాయంగా నిట్టూర్చినాయన తాము చేసే పనిమీద తమకే గురిలేదు.

నా మొహం కంగాళీ లవుతుంది. నల్లిని పట్టుకుని నోట్లో మందేసి చంపేసిట్లు ఒక్కొక్కళ్ళనే పట్టుకుని యెన్ని ఆపరేషన్లు చేస్తే గట్టెక్కేను? ఇలా లాభంలేదు. పేపరికాలం అంతా అర్థమయ్యేట పడుకుంటారు కాబట్టి విమానాలమీదో హెలికాప్టర్ల మీదో మందు చల్లిచేస్తే యేదైనా కొంత గుణం కనిపిస్తుంది" అన్నాడవతలి వ్యక్తి

"అప్పుడు పిల్లా పీచూ అందరూ దెబ్బతింటారు గదండి" అన్నాను యీ కార్యక్రమం అంత హాస్యాస్పదంగా తయారైందా అనుకుంటూ

"ఇప్పుడు దెబ్బతినకుండా వున్నట్టు! చెప్పకుంటే సిగ్గు కోటాకి కక్కుర్తిపడి అఘోరంగా జరిగిపోతున్నాయండి" అన్నాడు యేదో హాస్యం చెబుతున్న వాడిలా.

ఇంతటి యింత ఉధృతంగా అన్నిటికంటే యీ కార్యక్రమమే ఎందుకు సాగిపోతున్నదీ వాళ్ళకే అంతుపట్టలేదు

"అయినా యేమాట కామాటే చెప్పుకోవాలండి యింతదాటిగా అమలు జరిగితేనే మన దేశానికి దారిద్ర్యంపోదండి" అన్నాడు యిందులో వున్న మంచిని చూస్తున్నవాడిలా "మాలాంటి వాళ్ళకే కొంత యిబ్బంది అయినా"

"అయితే కుటుంబ నియంత్రణ వల్లనే దారిద్ర్యం తొలగి పోతుందంటారా!" అన్నాను

'యేం కాదా!' అని ఆశ్చర్యంగా అడిగారు ఇద్దరూ!

"ఆరోగ్యానికి సంబంధించి సంతోషానికి సంబంధించీ కుటుంబ నియంత్రణ వుంటాల్సిందే కానండి జనాభా పెరుగుదలవల్ల దారిద్ర్యం వస్తోందనేది నిజంకాదండి దారిద్ర్యంవల్లనే జనాభా పెరుగుతుంది, కాని జనాభావల్ల దారిద్ర్యం కాదు" అని వివరించబోయాను

"ఇకేమిటండోయ్! కొత్తగా వుంది మరైతే దారిద్ర్యం పోవడానికి మార్గాలు వెతక్క జనాభాని తగ్గించడానికి ఇంతంత మొండికండీ బాబూ!" అన్నారిద్దరూ మళ్ళీ కోటా రావ్వత ఆ క్షణంలోనే తప్పపోయినట్టు పీలయి.

"అలా చేస్తే ఈ ప్రయత్నం యిలా మొందుకుంటుంది?" అన్నాను.

పిల్లల మీద ఒక కన్నేసి వుండాలి

వైద్య విజ్ఞానం

పిల్లలలో ప్రమాద ఘటనలు ఎక్కువ అవుతున్నాయి. విషం తిన్న కేసులలో 90 శాతం పిల్లలవే. ఈ మధ్య యిళ్ళలో వాడే డిటర్జెంట్లు రంగులు తిగుర్లు మొదలయిన రసాయనాలతో ఇబ్బుపడిన సందర్భాలు పెరుగుతున్నాయి అటువంటి వస్తువుల్ని పిల్లలకు అందుబాటులో వదిలేస్తారు. వాటిని తినరని రుచిగా వుండవు కనుక ముట్టుకోరని తల్లిదండ్రుల భ్రమ "మాస్టిక్ తింటారని ఎవరనుకుంటాం?" అంది, ఓ తల్లి అంటూ. స్వయంగా, ఆమె కొడుక్కి మాస్టిక్ వాసన బాగుండటంవల్ల దాని అనుమానం వాసన చూసేవాడు. తరవాత తినటానికి ప్రయత్నం చేసు మొదట రుచించలేదు క్రమంగా అలవాటుపడి తినడం మొదలుపెట్టాడు క్రమంగా మోతాదు ఎక్కువై డాక్టరుకోసం పరుగెత్తవలసివచ్చింది పోగానే. సాధారణంగా అంతకంటే అసహ్యకరం అనిపించేవాటికి అలవాటు పడేది అలాగే

అప్పుడే నడక నేర్చుకొంటున్న పిల్లలు ప్రతిదీ పరీక్షించి అనుభవం సంపాదిస్తారు రుచిగా వుండే పదార్థాలు చూస్తూ వెతుకుతారు. ఇంక గదిలో వంటింట్లో స్నానాల గదిలో, షెల్ఫ్‌లో, దొడ్లలో తినదగినదేముందో చూస్తుంటారు.

పిల్లలు పెద్దల అనుకరణ తప్పుకాదు సిగరెట్ తాగడం తిగురు నాకడం, బూట్ పాలిష్ రుచి చూడడం వంటివి పెద్దవాళ్లు చేయరు. పిల్లలు చేసేస్తారు. వాళ్ళలో జిజ్ఞాస మహా ఎక్కువ. ఈనాడు మందులు అందమైన సీసాలలో, అంత వెంటనే మింగేయాలనిపించేలా వుండి ఎన్నో ఇంటి నిండా చేరుతున్నాయి.

పిల్లలకు హాని కలిగిస్తుం దనిపించే వస్తువుల్ని తల్లిదండ్రులే దూరంగా పారేస్తారు కాని, ఏది పారెయ్యాలో తెలుసుకోవడం ఎల్లా!

పిల్లల విషప్రమాదం కేసుల్లో మూడింట రెండు వంతుల మామూలు మందుల్ని అమితంగా తినడంవల్ల వచ్చినవే వాటిల్లో 20% తల్లిదండ్రులు తినిపించిన కేసులే నిద్ర మాత్రలు బాధను తగ్గించేవి, రక్తపు పోటు తగ్గించేవి ప్రమాదకారులు కావని వారి భ్రమ ఆస్పిరిన్, కాఫోయిన్ మొదలైన మందుల వలన పిల్లలకు నష్టం కలుగదని వారి గట్టి నమ్మకం.

ఈనాడు తల్లికి విటమిన్ల వలన ఏమీ బాధ వుండదు సరికదా, వాటి వలన పిల్ల బలంగా వుంటుందని నమ్మకం. విటమిన్ 'డి' ఎంత తిన్నా హద్దులేదు. కొద్ది రోజులలో ఈనాడుకి ఆకలి చచ్చిపోయింది వాంతులు పట్టుకున్నాయి, బేకులు, కొన్ని కొంతకాలు ఫోసాగాయి. డాక్టర్లు ఎన్నెన్నో పరీక్షలు చేశారు. రోగమేమిటో అంతు పట్టలేదు. తల్లి విటమిన్ల కథ చెప్ప వలసి వుంటుందనుకోలేదు.

ప్రమాదకారి కాని మందు లేదు. పైగా పెద్దవాళ్ళకి మామూలు అయ్యే మోతాదు పిల్లలకు వికటిస్తుంది వాళ్ళ శరీర తత్వం అంత సున్నితంగా వుంటుంది.

ఓ ఆదివారంనాడు రెండేళ్ళ మిషాని తాత, అమ్మమ్మలకి ఒప్పచెప్పి తల్లి దండ్రులు వినోదయాత్రకి వెళ్ళేరు. ముసలి వాళ్లు ఏదో పనిలో వంటింటిలో వుండగా కుర్రవానికి బల్లమీద చిన్న డబ్బాలో తెల్లటి మాత్రలు అందంగా కనిపించేయి. చల్లగా కూర్చుని పదిమాత్రలు పరపరగా మింగేశాడు కొద్దిగంటలకి పిల్లవాడు జోగడం ప్రారంభించేడు. జ్వరం వచ్చింది మొహం ఉబ్బరించింది. ఆయాసపడుతున్నాడు. ఈ పరిస్థితికి కారణం ఏమిటో సకాలంలో బయట పడింది. (రిసర్పయినా మాత్రలు అదృశ్యమయాయి. అవి ధమనులలో వత్తిడిని తగ్గిస్తాయి.) వెంటనే ప్రాథమిక చికిత్స అంబులెన్సును పిలిపించేరు పిల్లవాని ప్రాణం దక్కింది.

సామాన్యంగా ఏ నిమ్మకాయచెక్కనో చప్పరిస్తూ ఆనందించే పిల్లల్ని చూస్తుంటాము అయితే శరీరానికి సి, విటమిను అవసరం కావడంచేత వారు నిమ్మకాయ ఇష్టపడుతున్నారనుకోరు. సి విటమిన్ జీవదాతు ప్రక్రియలకు చాలా అవసరం. దానిని బయట నుంచి ఆహార పదార్థాలద్వారాస్వల్ప ప్రమాణాలలో సంపాదించగలం. ఆ పిల్లవానికి అది చాలడం లేదన్నమాట. పెద్ద వాళ్ళకన్న పిల్లలకు ఈ విటమిను చాలా అవసరం వసంతరుతువులో వారు ఆ విటమిను నెంతేనా తినుకోగలరు అందుకే వారు పుల్లని కాయలు తెగ తింటారు ఒక్కొక్కప్పుడు వానిలో చాలా విషభరితమైనవీ తినేస్తుంటారు గనుక చిన్న పిల్లల్ని ఎప్పుడూ ఓ కంట కనిపెట్టి వుంటుండాలనడం.

డా. స్తానిస్లావ్ దోనెట్‌స్కీ

[సోవియట్ వైద్య విజ్ఞాన పరిషత్తు కరస్పాండింగ్ సభ్యులు]

ఉగాది సందేశం

జగాని కంతకు జాగృతి నీయగ
ఉగాదివచ్చెను ఇంపగు రూపున
మామిడిచిగురును మేసినకోయిల
మత్తిలి పాడెను ప్రగతి గీతులను
నవపల్లవ సుమ వల్లరి
నవనవమై వికసించెను నెమ్మది
తూరుపు దిక్కున తోచిన
సూర్యుడు
వేడిని యిచ్చెను వేడుక లలరగ
చైత్రలక్ష్మిసర్వాంగములందున
చేతనత్వములు పొంగి పొరలెను
మంచి గతమున కొంచెమేసను
శిరసాలకు సీతుల నొనగి
నవ్య జీవనగతుల పాత్రల
నవరసాలను నింపుకొందాం
ఆరు రుచుల వేపపచ్చడి
నారగించుచు నేడు మనము
ఆట పాటల సమత మనుతల
చైత్రలక్ష్మికి నమసులిద్దాం.

—సుచంద్ర

దక్షిణాదిలో అపూర్వమైన విశ్వ విద్యాలయం

శ్రీ బాట్టం శ్రీరామమూర్తి

(సాంకేతిక విద్యా శాఖామంత్రి)

భారతదేశంలో ప్రప్రథమంగా నెలకొల్పబడిన ఆంధ్రప్రదేశ్ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అపూర్వమైన విద్యాసంస్థగా భాసిల్లుతున్నది. దేశంలోని ఈ ప్రాంతంలో సాంకేతిక విద్యను పెంపొందించడానికి ఈ సంస్థ ఏర్పాటు చేయబడినది ఆంధ్రప్రదేశ్ శాసన సభ చట్టంద్వారా 1972 అక్టోబరులో యీ సంస్థ ఏర్పాటు చేయబడడంతో ఉన్నత విద్యారంగంలో గమనార్హమైనట్టి మార్పు తేబడినది

అప్పటి భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, 1976 సెప్టెంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో సాంకేతిక విద్యా పోస్టుగ్రాడ్యుయేట్ పాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తూ యిలా వ్యాఖ్యానించారు

శాస్త్ర సాంకేతిక విజ్ఞానాలకు అంకితమైన ఈ విశ్వవిద్యాలయం పేరును జవహర్‌లాల్ నెహ్రూ పేరుతో వ్యవహరించడం సముచితంగా వుంది: దారిద్ర్య నిర్మూలనకు, ఉన్నత జీవన ప్రమాణాల పెంపుదలకు సాంస్కృతిక విలువల పెంపుదలకు ఒకటేమిటి మొత్తం సమాజాన్ని చైతన్యవంతం చేసి పురోగమింప చేయటానికిశాస్త్ర సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందాలని శ్రీ నెహ్రూ తమ జీవిత కాలమంతా నొక్కి చెపుతూ వచ్చారు.

అటువంటి మహత్తర వ్యక్తి ప్రబోధాల నుండి ఎప్పటి కప్పుడు ప్రభావితమవుతూ ఈ విశ్వవిద్యాలయం ముందడుగు వేయ గలదని నేను విశ్వసిస్తున్నాను" అని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ఈ విశ్వవిద్యాలయం యింతవరకు సాధించిన విజయాలను గూర్చి యిది ఏర్పాటు చేయబడటానికి గల పూర్వరంగ విశేషాలను గూర్చి తెలుసుకుందాం సాంకేతిక విద్యలో వచ్చిన గమనార్హమైన మార్పులకు అనుగుణంగా ప్రతిష్టాత్మంలో అన్ని అంశాలతో కూడిన సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత సాంకేతిక విద్యామండలి సిఫార్సు చేసింది. 16 ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు 5 భారతీయ సాంకేతిక విద్యా సంస్థలను ఏర్పాటు చేసినతరుణంలో ఈ సిఫారసు చేయబడింది.

దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా వాటి అవసరాలకు అనుగుణంగా తగిన సౌకర్యాలు కల్పించడానికి క్రొత్తరకమయిన సాంకేతిక విద్య చాలా అవసరం దానికితోడు ఇంజనీరింగు విద్యాబోధనను, పరిశ్రమల అవసరాలను సమన్వయం పర్చడానికి వీలుగా దేశంలో సాంకేతిక విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నదని, సెమినార్ అభిప్రాయపడింది దేశంలోమొట్టమొదటిసారిగా ఈ సిఫార్సును అమలు జరిపిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కు దక్కడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నది. ఈవిద్యాపీఠం ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకున్నది ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చేసిన చట్టంగురించి చెప్పవచ్చు. ఈవిషయంలోగత అనేక దశాబ్దాలుగా వస్తున్న సాంప్రదాయాన్ని వదిలివేయడం జరిగింది సామాజిక అవసరాలకు అనుగుణంగా సాంకేతిక విద్యను పంచే దృష్టితో బహుళ అంగాలుగల సాంకేతిక విశ్వవిద్యాలయంగా దీనిని రూపొందించారు

తదనుగుణంగానే ఈ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం, సాంకేతిక విభాగం, స్వచ్ఛమైన శాస్త్రీయ విజ్ఞాన విభాగం, సామాజిక శాస్త్ర జ్ఞాన విభాగం వ్యాపార నిర్వహణ విభాగం, మానవ శాస్త్రం భాషలు మొదలైన విభాగాలను బోధించడంతోపాటు పరిశోధనను కూడా జరుపుతారు అయితే సాంకేతిక విద్యాబోధనకు సహజంగానే ప్రాధాన్యత యివ్వబడుతున్నది. ఇంజనీరింగేతర విభాగాలు సాంకేతిక విద్యా విభాగానికి తోడ్పడటం మాత్రమే గాక, తమ పరిపుష్టిని నిల్పుకునే విధంగా ఈ విశ్వవిద్యాలయాన్ని రూపొందించడం జరిగినది ఈ దృష్టితోనే 1976 మార్చిలో ఈ విశ్వవిద్యాలయం ఒక జాతీయ సెమినార్‌ను ఏర్పాటు చేసినది బ్రిటన్, అమెరికా, పశ్చిమ జర్మనీ వంటి పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలలోని అంతర్జాతీయ ప్రముఖులు యిందులో పాల్గొన్నారు ఈ సెమినార్‌లో జరిగిన చర్చలు, చేసిన నిర్ణయాలు విశ్వవిద్యాలయాన్ని ఎంతో ప్రభావితం చేశాయి.

విశ్వవిద్యాలయం నిర్మాణంలో ఎన్నో గమనార్హమైన అంశాలున్నాయి ఉదాహరణకు విశ్వవిద్యాలయం ప్రధాన యంత్రాంగం అనుబంధ కళాశాలలకు యిచ్చిన స్థానం మొదలైనవి భారతదేశంలోని విశ్వవిద్యాలయ చట్టాలలోనే అపూర్వమైనవి. ఈ విశ్వవిద్యాలయానికి సెనేట్ లేదు పూర్వపు విశ్వవిద్యాలయాలలో సెనేట్, సిండికేటువుండేవి. కాని ఈ విశ్వవిద్యాలయంలో మాత్రం ఒకే ఒక కార్య నిర్వాహకమండలివుంది అదే సెనేటు, సిండికేటు పనులను నిర్వహిస్తుంది.

ఈ కీలకమైన కార్యనిర్వాహక మండలిలో పరిశ్రమ ప్రముఖులు విద్యావేత్తలు, శాసనసభ్యులు విద్యాశాఖ అధిపతులు సభ్యులుగా వున్నారు. అపూర్వమయిన ఈ సమ్మేళనం కార్యనిర్వాహక మండలిని ఒక సహజసిద్ధమైన విభాగంగా రూపొందిస్తున్నది 20 మంది సభ్యులు గల అకాడమీ అభివృద్ధిబోర్డు మామూలు అకాడమీ కౌన్సిలు పనులను నిర్వహిస్తున్నది. పాఠ్య ప్రణాళికలు కోర్సులను రూపొందించడంలో అనుబంధ కళాశాలలకు ఈ బోర్డు నాయకత్వం వహిస్తున్నది అంతేగాక అనుబంధ కళాశాలలకు విద్యాబోధన విషయంలో స్వతంత్ర ప్రతిపత్తిని దత్తం చేశారు

జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసి యిప్పటికి 5 సంవత్సరాలు అయినది ఈ స్వల్ప వ్యవధిలోనే ఈ విద్యా సంస్థ ఘనమైన విజయాల నెన్నింటినో సాధించింది అనుబంధ కళాశాలలతో పాటు సాంకేతిక విద్యా పరంపర పోస్టుగ్రాడ్యుయేట్ పాఠశాలను కూడా ఈ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్నది. వాటిలో బి టెక్, ఎం టెక్, ఎం ఎస్ సి పిహెచ్ డి. కోర్సులను బోధిస్తున్నారు. అంతేగాక కొన్ని యితర విద్యాభాగాలను కూడా ఈ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్నది. వాటిలో సంహా సేవా యూనిట్, కార్యక్రమాల సమీక్ష యూనిట్ ఫలితాల మదింపు యూనిట్ ప్రముఖమైనవిగా పేర్కొనవచ్చు.

సాంకేతిక విద్య చాలా ఖర్చుతోకూడిన పని అయినప్పటికీ నేటి శాస్త్ర విజ్ఞాన, సాంకేతిక యుగంలో ఈ విద్యను ఎంతో శ్రద్ధాసక్తులతో పఠించాల్సి వుంది. దానివల్ల ఎన్నోసత్ఫలితాలు లభిస్తాయి. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం మన యువతరానికి ఎన్నో అపూర్వమైన అవకాశాలను కలిగిస్తున్నది.

సెక్సుహాస్పటల్ *
దుర్బలములకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!
డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P
గవర్నరుపేట, మ్యూజియంరోడ్, విజయవాడ-2 (A.P.)
సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు.

ఏ విషయము హెచ్ ఎమ్ టి-జీటర్ 2511 ను భారత దేశములో అతి ఎక్కువగా అమ్ముడుపోయే ట్రాక్టరు మోడల్ గా చేస్తోంది?

ఒకే ఒక్క చిన్న విషయము, అది ఏమిటంటే రైతు ఒక ట్రాక్టర్‌లో కావాలనుకునే ప్రతిదీ కూడా హెచ్ ఎమ్ టి-జీటర్ మాత్రమే ఇస్తుంది.

అతి తక్కువ ధర
హెచ్ ఎమ్ టి-జీటర్ 2511, నీటితో చల్లబరచగలిగే సెల్ఫ్ స్టార్టింగ్ ఇంజన్‌తో, అన్నిటికంటే తక్కువ ధరగల ట్రాక్టర్.

అత్యధిక పొదుపు
25 హార్స్ పవర్, 2 సిలిండర్ ఇంజన్‌తో, హెచ్ ఎమ్ టి-జీటర్ 2511 ట్రాక్టర్ నడుపుటకు తక్కువ ఖర్చు అవుతుంది. మరియు సంరక్షణ కూడా లాభదాయకం చేస్తుంది.

అధిక సంఖ్యలో ఉపసాధనములు
మూలధర లోపలే, అదనముగా కట్టకుండా, హెచ్ ఎమ్ టి-జీటర్ 2511 తోపాటు అతి ఎక్కువ సంఖ్యలో ఉపసాధనములు ఉచితముగా దొరుకుతాయి. అవి. స్వింగింగ్ డ్రాబార్, ఇంజన్ హవర్ మీటర్, ఫుట్ ఏక్సిలేటర్, డ్యూయల్ క్లచ్, డిఫరెన్షియల్ లాక్, ట్రైలర్ హుక్, ఫ్రంట్ టోహుక్ మొ॥నవి.

అతి ఆధునికమైన ఆటోమేటిక్ హైడ్రాలిక్ లిఫ్ట్ సిస్టమ్
దీనిలో ఉత్తమమైన "జీటర్‌మేటిక్" హైడ్రాలిక్ లిఫ్ట్ సిస్టమ్ అమర్చబడింది. దీనివలన ఆటోమేటిక్ "డ్రాఫ్ట్ కంట్రోల్", "పొజిషన్ కంట్రోల్" మరియు సాటిలేని "మిక్స్‌డ్ కంట్రోల్" సదుపాయములు లభిసాయి. ఇంకా దీనిలో ఇతర ప్రత్యేకతలు ఉన్నవి. అవి బహుముఖమైన సదుపాయములు గల 10 ఫార్‌వర్డ్ మరియు 2 రివర్స్ స్పీడ్స్, హైడ్రాలిక్ బ్రేక్స్ మరియు పెద్ద సైజు టైర్లు. అందుకని, వీటివలన హెచ్ ఎమ్ టి-జీటర్ 2511, దేశమంతా జాగరూకతగల రైతులలో ఎందుకు అంతలోక ప్రియమైనదోనని వేరే ఆశ్చర్యపడవలసిన పనిలేదు.

hmt

దయచేసి మీ పరిసర ప్రాంతములలో, మా అనుమతింపబడిన విక్రయదారుని సంప్రదించండి:
లేదా
మార్కెటింగ్ డివిజన్ (ట్రాక్టర్స్)
హెచ్ ఎమ్ టి లిమిటెడ్, భారత్ యువక్ భవన్,
1 జైసింగ్ రోడ్, న్యూ ఢిల్లీ 110 001 లేదా
18/3 కన్నింగ్‌హామ్ రోడ్, బెంగుళూర్-560 052
మరియు చండీఘర్, లక్నో, పాట్నా
హైదరాబాద్‌లలోనున్న హెచ్ ఎమ్ టి యొక్క ప్రధాన కార్యాలయములను సంప్రదించండి.

hmt Zetor

భారత దేశములో అతి ఎక్కువగా అమ్ముడు పోయే ట్రాక్టరు మోడల్!

Sista's-HMT-T 818/77 Tel-B

మార్కెట్ ధరలు

విజయవాడ మార్చి 19

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 18-3-77 నాటి టోకు ధరలు (క్వింటాలుకు వంది అర్ధాలు, వస్తువులు మినహా)

ధాన్యం

	మసూరి	అక్కుళ్ళు
విజయవాడ	167.0	90 00

బియ్యం

విజయవాడ	170 00	150 00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	200 00	240 00
రాజమండ్రి	—	—
గుంటూరు	210 00	245.00

	పెసలు	శనగలు
విజయవాడ	90 00	167 00
రాజమండ్రి	—	—
గుంటూరు	185.00	145.00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	935 00
నంద్యాల	—	935 00

బెల్లం

	1వ రకం	2వ రకం
తాడేపల్లిగూడెం	175 00	160.00

ధనియాలు

విజయవాడ	500.10

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	370 00	390 00
కడప	377.00	415 00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	775 00	600 00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	390.00	300 00

కొబ్బరికాయలు

(1000)	కొత్తవి	పాతవి
విజయవాడ	800 00	950 00
పాలకొల్లు	725.00	950 00

బంగారం- వెండి

	10 గ్రాములు
బంగారం స్టాండర్డు	603 00
వెండి ప్యాట్ (కిలో)	1355 00

భూకంపం

మనీలా, మార్చి 19

నేడు మనీలాలోనూ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోనూ భూమి కంపించింది. భవనాలన్నీ అటూ ఇటూ ఊగిపోయాయి. ప్రజలు భయ భ్రాంతులై ఇళ్ళలో నుంచి బయటకు పరుగులు తీశారు. నష్టాలు జరిగినట్లు వెంటనే తెలియరాలేదు,

సరికొత్త పబ్లిసిటీలతో, సరికొత్త ప్రింట్లతో...
సరికొత్త చిత్రాల్లా నడుస్తున్న
మా విజయ చిత్రావళి!

పిడుగురాముడు
NT రామారావు వాణిశ్రీ రాజబాబు రాజశ్రీ రాజనాల L.విజయలక్ష్మి

కిలాడి బుల్లోడు (కలర్)
శోభన్‌బాబు చంద్రకళ రాజబాబు సత్యనారాయణ జ్యోతిలక్ష్మి

గురువును మించిన శిష్యుడు
కాంతారావు కృష్ణకుమారి రాజనాల బాలకృష్ణ

మహాబలుడు
కృష్ణ వాణిశ్రీ రాజబాబు

సారంగధర
NT రామారావు, భానుమతి SV రంగారావు, రేలంగి

జగత్ కిలాడీలు
కృష్ణ వాణిశ్రీ SV రంగారావు, రాజబాబు

అనగా అనగా ఒక రాజు
(కలర్ దృశ్యములతో)
M G రామచంద్రన్ బి.సరోజాదేవి

తేనె మనసులు
కృష్ణ రామమోహన్ సంధ్యారాణి సుకన్య

దీక్ష NT రామారావు-జమున

THE RIGHT AND THE WRONG

రహస్యం (కలర్)
నాగేశ్వరరావు బి.సరోజాదేవి SV రంగారావు అంజలి కాంతారావు-గుమ్మడి

రాజ రాజ చోళుడు (స్కోప్ కలర్)
శివాజీగణేశన్ లక్ష్మి

లోగుట్టు పెరుమాళ్ళకెరుక
శోభన్‌బాబు వాణిశ్రీ సత్యనారాయణ రాజశ్రీ

రాజు-పేద
NT రామారావు SV రంగారావు

పసివాని పగ
విజయలలిత జ్యోతిలక్ష్మి ప్రభాకరరెడ్డి త్యాగరాజు

వసంతసేన (కలర్)
నాగేశ్వరరావు, కృష్ణకుమారి, పద్మిని S.V.రంగారావు

మహిషాసుర మర్దని
జూనియర్ రాజకుమార్ నాగయ్య

మోహినీ భస్మాసుర
SV రంగారావు, పద్మిని

ఉత్తమ ఇల్లాలు
కృష్ణ చంద్రకళ రాజబాబు (పగోజిల్లా)

A MAN CALLED AMEN

DIMPLE

ఉగాది శుభాకాంక్షలతో
నిర్మలా ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్
గాంధీనగరం.. విజయవాడ-3. PHONE { OFFICE: 7266 RESI: 61916

ఉగాది శుభాకాంక్షలతో

తమ్మారెడ్డి కృష్ణమూర్తి
సమర్పించు

రవీంద్రా ఆర్ట్ ఎంటర్‌ప్రైజెస్

లవ్ మేరేజ్

దర్శకత్వం: టి.లెనిన్ బాబు B.Sc., నిర్మాత: టి.రాధాకృష్ణారావు సంగీతం: టి.చలపతిరావు
నిర్వహణ: వి.సతీష్

DIMPLE

కృష్ణ, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలు: శ్రీబాలాజీ పిక్చర్స్ గుంటూరు, నెల్లూరు: నిర్మలా ఫిలింస్ నైజాం ఉషాఫిలిమ్సు

శీనుకి కళ్ళులేవు అక్కడా ఇక్కడా పాటలు పాడి ఒకటో అరా సంపాయించుకుంటాడు కృష్ణ శీను స్నేహితుడు. నడవడానికి కాలులేదు చదువుకోవాలని ఆశవుంది. డబ్బులేదు 'నవ్వువచ్చిందంటే కిలకిల. ఏడుపొచ్చిందంటే వలవల-గోదారి పాడింది గలగల- దానిమీద నీరెండ మిలమిల' అని శీను పాడుతూంటే తన దిగులంతా మరిచిపోయాడు-



అబ్బులుగారు- ఎదరొచ్చిన ఆవులకు ఆబోతు ఎంకన్నని అద్దెకిస్తాడు. గాలి నీరు కూడా అమ్మి కమిషన్ సంపాయిస్తాడు ఈ కమిషనర్‌గారి సత్రంలోనే శీను-కృష్ణ మకాం-' సదూకునే షూరింటు కుర్రాళ్ళు కదా అని ఇద్దరికీ ఉగాది అద్దెకి కుదిర్చాడు కమిషను మామూలే-

ఆగది ఓనరు చిట్టెమ్మ మాటదురుసు. మనసు వెన్న. 'సిట్టి- నీ మొగుడు పారిపోయాడు-నా పెళ్లాం లేచిపోయింది-మనిద్దర్కి ఆమాత్రం సుట్టరికం సాల్దేటి అంటాడు- అబ్బులుగారు.

సూటు బూటు వేసు కోనివారంతా సారథి దృష్టిలోముష్టివెధవలే అతని చెల్లెలు శాంతికి శీను కృష్ణలంటే స్నేహం. సారథి మాత్రం వాళ్ళిద్దర్నీ గసిరేశాడు. 'కష్టాలు కలకాలం కాపురముంటాయి సౌఖ్యాలు చుట్టాలైవస్తూ పోతుంటాయి' అని శీను కృష్ణని ఓదార్చాడు ఏదో పని చేసుకుని సంపాదించి, కాలేజీలో చేర్చాలని ధైర్యం చెప్పాడు

సరస్వతి-శాంతి నర్సు. తప్పిపోయిన తమ్ముడు శీను అక్కా అని పిలిచినా శీను వాలకం చూసి సారథి చిరాకు తెలిసి ఉద్యోగం పోతుందన్న భయంతో తమ్ముణ్ణి పలకరించలేదు

ప్రిన్సిపాల్ గారు... పదముగ్గురు సంతానం డాక్టరుకనీ, పాలడబ్బాలకనీ, సినిమాలకనీ పదికీ పాతికీ ముద్దుల భార్య ఇంటి నించి గంటకి ఓసారి కబురు చేయక పోతే-పాపం కాలేజి ఫీజు కట్టి కృష్ణకి సాయం చేసేవాడే-

శర్మ మేష్టారు- అక్కడా ఇక్కడా పని చేసి పావలా పావలా అర్ధలా పోగుచేసి ఫీజు తీసుకొచ్చిన కృష్ణశ్రద్ధకి ముచ్చట పడి- అతనికి గార్డియన్‌గా నిలబడ్డాడు- కృష్ణ చదువు చెడ కూడదని స్నేహితుని దగ్గరనించి కూడా వేరుచేశాడు

వీరందరి స్నేహాల తీయటి కథ సాగరచిత్ర తీసిన

స్నేహం
ఆర్వో కలర్

మాటలు. ఎమ్వీయల్ సంగీతం. కె.వి.మహాదేవన్
ఫొటోగ్రఫీ. ఇషాన్ ఆర్య పాటలు. ఆరుద్ర. సినారె కూర్పు మందపాటి రామచంద్రయ్య
నిర్మాత సి.హెచ్.సీతారామరాజు. దర్శకుడు బాపు

ఏప్రిల్ విడుదల

విజయా విడుదల

VIJAYA

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటరు, అండ్ పబ్లిషరు: టి. వెంకటేశ్వరరావు, ఎడిటరు: సి. రాఘవాచారి, ముద్రణ విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No. 311/57



పొలికేక పెట్టు

— డా॥ పురిపండా అప్పలస్వామి

పాడాలనివుంది
ఉగాదిపాట
ఏమని పాడేది
ఏవో ఏవేవో
అపశ్రుతులు వినిపిస్తుంటే
అవహేళన అవుపిస్తుంటే
పండగ మరచిన పాడుబతుకులో
తలంపులేవో తలెత్తుతుంటే
ఈ సొదలో
ఈ రొదలో
ఎలాగ పాడేది
ఏమనిపాడేది
వెనెరిగిన ఉగాదుల
సమాధుల మీద
నన్నెరిగిన
డబ్బయి ఉగాదుల సమాధులమీద
మొలిచింది ఇవాళ
మరొక్క ఉగాది

ఈ ఉగాది
యుగాదినాటి
తొలివేకువ తెరలెత్తిన
ఎర్రగులాబి నురిస సుందరి
ఊర్వశి కాదు.
ఈ ఉగాది
పువ్వుల మేలిముసుగు తెగదోసి
నవ్వుల నాట్యం చేసే
నందనవన నర్తకి కాదు
ఈ ఉగాది
ముత్యాల పందిరి కింద
రంగురంగుల
రతనాల ముగ్గులు తీర్చిన
వెండి పీటల మీద
ఆవల వంచే వాసంతికకాదు
తెంబడిన పగటి కలలవి
ఈ ఉగాది
కన్నులేని కబోది

చెవులూడిన చేటిడి
కరువు మేసిన కంకాళంలా వుంది
ఈ ఉగాది
పాడోడిన పల్లెకాటే
పీడలా వుంది
తుఫాను చెరిచిన
బుది గంటలా వుంది
సౌఖ్యరాణిని దీపం వెలగని
పాడిల్లులా వుంది
వసందు దోచిన పరువు కత్తెలా వుంది
సీతి మారిన

బూతుల బుంగ ఈ ఉగాది
దొంగల పెంపుడు కుక్క
మోసగాళ్ళ ఉంపుడు కత్తె
గతి మారిన కష్ట జీవుల
ఉంపుడు కత్తె ఈ ఉగాది
దీనుల పాలిటి దిష్టిబొమ్మ ఈ ఉగాది
ఎవరో ఎవరెవరో
కుమ్మక్కు చేసి
కూడబెట్టిన కుట్ర ఈ ఉగాది
ఇది

ఇనప గజ్జెలు కట్టుకుంది
ఇనప తొడుగు తొడుక్కుంది
విరబోసిన జుత్తుంది
కోరకంచులు ముడుచుకుంది
పిడికిలి బిగించి
నిప్పుల నెత్తురు చిందుతోంది
నిప్పు నవ్వు నవుతోంది
ఉరికొయ్యల శతఘ్నం
ఊరూరా పడస్తోంది
చీకటి బజార్ల పరిమంతులు

పాతర వేసిన మోతుబరులు
ఖజానా నిండిన శ్రీమంతులు
బాన కడుపు పురానా మనుషులు
లంచగొండి వంచకులు
బుర్రలు మార్చే బుద్ధిమంతులు
ఎగనామం తగు మనుషులు
ఉగాది గాదికింద పందికొక్కులు
పండగ పండగ
ఉగాది పండగ
పందికొక్కుల పండగ

బందిపోటు పందికొక్కుల పండగ
కరువులెంత కాటాతూగితే
ధరలెంత ముల్లుసూపితే
వరుసలెంత దాటుకిపోతే
అంతపండగ
అంతా పండగ
తిండిగింజలకి మండు ఎండలో
క్యూలో కాలే కూలిజనం
మురికి పీలికలు ముడేసుకున్నా
మానం దాగని దీనజనం
చావలేక చావురాక

బతుకులు మాసిన బడుగుజనం
ఎంత ఏడిస్తే అంతపండగ
అంతా పండగ
ఈ అవస్థలో
ఈ వ్యవస్థలో
కవీ !
కవిత్వం కట్టిపెట్టు
కలం కత్తిలా పదును పెట్టు
కంఠమెత్తి పొలికేక పెట్టు
పొలికేక పెట్టు !

ప్రగతి పథాన జగతి

ఉగాది ప్రగతికి సంకేతం
ఉగాది జగతికి సందేశం

ప్రశాంతి కోసం పరిశ్రమించే
ప్రపంచ జనులకు సంతోషం

విశాల విశ్వ ప్రజా సమూహం
నిశాదివములాశించే దేమిటి ?

అణుమహాస్త్రములు అంతంకానీ
అశాంతి, సమరం నశించిపోని

అరబ్బు జనులు ఆఫ్రికా ప్రజలు
పాలస్తీనా వ్యథా జీవులు

సుఖశాంతులతో శోభించాలి
అఖిల లోకము హర్షించాలి

తూర్పు పడమరల తొంగి చూచినది
తూర్పును కోరే మధుమాసం;

ఊర్పులు ఆర్పులు లేని సమాజం
ఏర్పడు సమయం లేదిక దూరం

కలమే మామిడి తోటైతే
కవితే కోయిల పాటైతే

ఉగాదియే నవ సమాజానికి
పునాదియైతే, స్వాగతము!

— డాక్టరు దాశరథి

కృష్ణా, గుంటూరు జిల్లాలు : జగపతి ఫిలిండిస్ట్రిబ్యూటర్స్ - విజయవాడ ★ విశాఖపట్నం, శ్రీకాకుళంజిల్లాలు : బర్మా రిపేట్రియాట్స్ సినీ & కమర్షియల్ ఎంటర్‌ప్రైజెస్ (ప్రై) లిమిటెడ్-విశాఖపట్టణం ★ తూర్పుగోదావరిజిల్లా భాస్కర్ మోటార్ (ట్రేడింగ్ & ఫైనాన్స్) కార్పొరేషన్, కాకినాడ ★ పశ్చిమగోదావరిజిల్లా ; లక్ష్మి & పణి ఫిలింస్, నర్సపూర్ ★ నెల్లూరుజిల్లా : T V S ఫిలింస్, నెల్లూరు సీడెడ్ ; నరేష్ ఫిలిం ఎక్స్చేంజ్, గుంతకల్ ★ నైజాం ; పి ఎస్ ఆర్. పిక్చర్స్, సికింద్రాబాద్ ★ మైసూర్ : అజంతా మూవీస్, బెంగుళూరు ★ ఒరిస్సా : శ్రీ రామా ఫిలింస్, బరంపురం
వివరములకు : పి. ఎస్ ఆర్. పిక్చర్స్, 7 మలోని రోడ్, టి నగర్ మద్రాసు-17 ఫోన్, 444233.



'ప్రేమలేఖలు' చిత్రంలో అనంతనాగ్, జయసుధ

దక్షిణ మధ్య రైల్వే

వేలం నోటీసు

ఈ క్రింది స్టేషన్లలోవున్న వస్తువులు ఆయా స్టేషన్లకు ఎదురుగా చూపబడిన తేదీలలో వేలం వేయబడును.

4-4-77	బుగ్గానిపల్లి	విడివిడిగా వున్న బొగ్గు గుట్టలు
5-4-77	నర్సరావు పేట	2 వ్యాగన్ల బొగ్గు
6-4-77	ఉంగుటూరు	ఒక వ్యాగన్ బొగ్గు
7-4-77	పాలకొల్లు	బి.హెచ్.సి పొడరు సంచులు దాకి పొడుం సంచులు
11-4-77	రాజమండ్రి	ఇటుకలు, సున్నపు రాయి
12-4-77 నుండి 16-4-77 వరకు	విజయవాడ (సింగిపేట)	పార్సిల్స్ మరియు వస్తువులకు సంబంధించిన ఎల్ పి ఒ. వస్తువులు.

ఆయిటములు, షరతుల కొరకు బుగ్గానిపల్లి నర్సరావుపేట ఉంగుటూరు, పాలకొల్లు రాజమండ్రి స్టేషన్ మాష్టర్లను మరియు విజయవాడ చీఫ్ గూడ్స్, క్లార్కు / లాస్ట్ ప్రాపర్టీ ఆఫీసర్ / సింగిపేట గూడ్స్ షెడ్ వారిని సంప్రదించండి.

డివిజనల్ సూపరింటెండెంట్,
విజయవాడ.

PUB 525 / 76-77

ఉత్తమ సోవియట్

రాజకీయ, సాహిత్య గ్రంథాలు

1.	యేరిన రచనలు I వ భాగం	లెనిన్	1-25
2.	,, ,, II వ ,,	,,	1-50
3.	,, ,, III వ ,,	,,	1-50
4.	,, ,, IV వ ,,	,,	1-50
5.	విప్లవ పదజాలం	,,	1-20
6.	సోషలిస్టు భావశాస్త్రం-సంస్కృతి	,,	0-25
7.	సామ్రాజ్యవాదమూ - సామ్రాజ్యవాదులూ	,,	0-90
8.	శాంతియుత సహజీవనం	,,	0-90
9.	సాహిత్యంమీద వ్యాసాలు	,,	0-50
10.	రెండవఇంటర్నేషనల్ పతనం	,,	0-40
11.	పార్టీ కేడర్ల శిక్షణ	,,	1-50
12.	ప్రాచ్య ప్రపంచములో జాతీయ విమోచనోద్యమం	,,	1-40
13.	కార్మికవర్గ అంతర్జాతీయత	,,	2-50
14.	లెనిన్ కామ్రేడూ మానవుడూ	....	1-80
15.	లెనిన్ గురించి ఆత్మ బంధువుల స్మృతులు	....	1-80
16.	లెనిన్ గురించిన సంస్మృతులు	....	0-55
17.	లెనిన్ కావ్యం	మయకోవ్ స్కీ	1-25
18	జర్మనీలో రైతు యుద్ధం	ఎంగెల్స్	1-70
19.	వేతన వ్యవస్థ	,,	0-40
20.	ఏలన విధానం వ్యాసావళి	మార్క్స్-ఎంగెల్స్	2-40
21.	కమ్యూనిస్టు సమాజం గురించి	మార్క్స్-ఎంగెల్స్-లెనిన్	1-00
22.	మార్క్స్-ఏంగెల్స్ ల గురించి సంస్మృతులు	....	3-55
23.	కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సంక్షిప్త చరిత్ర	....	0-50
24.	సోవియట్ యూనియన్ సంక్షిప్త చరిత్ర	....	3-00
25.	అమ్మ	గోర్కీ	5-00
26.	నా బాల్యం	,,	5-50
27.	నా బాల్య సేవ	,,	3-20
28.	నా విశ్వ విద్యాలయాలు	,,	1-70
29.	రష్యాలో విప్లవ దినాలు	ఎ. ఆర్. విలియమ్స్	2-00
30	రష్యన్ స్వభావం	-అలెక్సీ తోల్ స్తోయ్	0-20

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
చంద్రం బిల్డింగ్స్, విజయవాడ 520004.
విశాలాంధ్ర బుక్ హౌస్,
విజయవాడ హైదరాబాద్ అనంతపూర్. విశాఖపట్నం
తిరుపతి, వరంగల్.

చిత్ర సమీక్ష

ఆలుమగలు

ఏ వయసుకు తగిన మనిషెవరో, మన సేవో పొసేదో తెలిసి మసలుకోపోతే. అభిమానంతో ఆలుమగలు ఒకరి నొకరు అర్థం చేసుకోలేకపోతే - అంతంలేని ఆవేశంతో అనుమానంతో మిగిలేది ఎడబాటే ఫలితంగా ఆ ఎడబాటులో ఎదిగిన వాళ్ళపిల్లలు ఎదురు తిరిగితే మిగిలేది అప్రతిష్ఠ అశాంతే

ఈ జీవిత సత్యాన్ని అందరూ సెల్యులాయిడ్ మీదకు ఎక్కించి మెప్పించిన రంగుల చిత్రం ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ రజతోత్సవ సంవత్సర చిత్రం "ఆలుమగలు".

ఎందరో పిల్లలు అర్థంలేని పేచీలకు అనాలోచితమైన నిర్ణయాలకు దారితీసే చాలా మంది దంపతుల్లో కనిపించే క్షణికమైన ఆవేశం అర్థంలేని అభిమానం యీ చిత్ర కథకు మూలం

చాలా చిత్రాల్లో దాటుకున్న జోడీనే అక్కినేని వాణిశ్రీ అంత అందమైన అడుగులు, హావభావాల ప్రత్యేకతతో రంగుల్లో రమణీయంగా మలిచారు స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలువహించిన శ్రీ తాతినేని రామారావు

ఒకరి కోసం గోపి పాట్నా కొచ్చాడు కానీ హాయ్ హాయ్ అంటూ సుందరాంగు లెందరో గోపికల్లా చుట్టు ముట్టారు. ఎరక్కపోయి వచ్చాను ఇరుక్కుపోయానంటూ ఆ సొగ రెపలాడే పైట కొంగులకి, గలగలలాడే గజ్జెలకు, చురచురలాడే చూపులకి అభినందనాలు చెప్పి, అందర్నీ ఒప్పించి, ఒప్పించుకొని బయట పడ్డాడు. పాపం పేరుకు గోపియేగాని నిజానికి కృష్ణుడులాంటి వాడు కాదు అందమయిన అమ్మాయిలతో పనవు పెంచుకున్నాడే గాని మనసుగాని మనువుగాని కోరుకోలేదు కానీ అద దిక్కులేని ఆ జమీందారు మనవరాలిమీద ఆ జమీందారు లాగిలిమీద అధికారం పెంచుకొన్న వాళ్ళ మాష్టారు కూతురు పూర్ణ సుమిత్రం గోపమీద అనుమానం కొంటె కృష్ణుడే అని ఆమె నమ్మకం. అందుకే అల్లరి చేసింది. ఇద్దరూ ఎప్పుడూ కసురుకోవడమే అయినా యిద్దరి మనసులు ఒకటే పెళ్ళి చేసుకున్నారు. ఓ పిల్లాడు పుట్టాడు, ఓ బిడ్డ ఆమె కడుపులో వున్నాడు.

గోపి డాక్టరు పూర్ణ అనుమానంవల్ల ఒక నిండు ప్రాణం పోయింది. గోపి కొట్టాడు కొట్టారు. అభిమానం అడ్డొచ్చిన పూర్ణ గోపిని బిడ్డను వదిలి వెళ్ళిపోయింది కడుపులో పెరుగుతున్న బిడ్డను కని, పెంచి, పెద్దవాణ్ణి చేసింది.

అంతా ఒకచోటే వున్నారు. పిల్లలిద్దరూ ప్రయోజకులయ్యారు కానీ - ఎదిగిన ఆ పిల్లలు తమ తోడు తామే చూసుకున్నారు. అంతటిలో ఆగారా? పెళ్ళి-కోసం తల్లిని ఒక తనయుడు తూలనాడితే - మామగారి పిలుపుకోసం మరో తనయుడు తండ్రిమీదే దురుసుగా తిరిగాడు అప్పుడు గుర్తొచ్చింది ఆ ఆలుమగలకు తమ పొరపాటు. తమకు వయసు మళ్ళం ఎక్కడో కానీ వయసు మళ్ళి పోయింది. కొత్త వయసులో మనసులు మమతలు పెంచుకొని మళ్ళీ ఒకటయ్యారు. తనయులూ అనురాగలతలతో ఆ ఆలుమగలకు కొత్త పందిరి వేశారు.

చూడ ముచ్చటవేసే సన్నివేశాలు, మనసు చదవపడే హాస్యలతలో అక్కినేని వాణిశ్రీ పోటీ పడి తాళం,లయ తప్పకుండా అందంగా అడుగులువేస్తూ అల్లరి చేశారు నటనా చూపారు.

యువ జంటగా నారాయణరావు రాజకుమారి,లక్ష్మీకాంత్,రోజారమణి హుషారుగా నటనను పదునుగా తీసుకొచ్చారు.

ఇంపైన నాలుగు గంటలూ అదే పిచ్చిగా కాముడా హాం తీసిన బలహీనుడుగా రాజబాబు ఆ 'పిచ్చి'వాడి అమాయకపు పెళ్ళాంగా రమాప్రభ అక్కినేని నటనకు అడి పాడిన సుందరాంగులుగా విజయలలిత, ఉదయం చంద్రిక అతిథి హాసం, "రారారా" అంటూ పోట్లగిత్తలా రంకేసే ఝర్రాళ మీదకు కాలుదువ్వేళ. 'పిల్లకాకికేం తెలుసు ఉండేలు దెబ్బ' అంటూ పోటీకి దిగిన అక్కినేని అడుగులకు దెబ్బతిన్న నర్తకిగా హలం యీ చిత్ర కథను రకరకాలుగా కవ్వించింది నడిపిస్తారు.

"ఏ-క్కపోయి వచ్చానంటూ" అక్కినేని అమ్మాయిల చేతుల్లో అందంగా యిరుక్కుపోయినా - పిలి "కదలి పొంగులన్ని నీ కనికరమే పున్నాయంటూ వాణిశ్రీతో అందంగా కదిలినా 'రారారా' అన్న హాసంను పాడలు కోటినా, "ఈ జీవిత పాఠశాలలో అనుభవాలే ఉపాధ్యాయులన్న" నిజాన్ని తెలిసి కుమిలినా, ఎటిన్న సన్నివేశాల్లో కవ్వించింది, కదిలించింది తాతినేని ఉలపతిరావుసంగీతం. సెల్వరాజ్ కెమెరా.

తమ సంస్థ రజతోత్సవ సంవత్సర చిత్రంగా శ్రీ ఎ.వి. సుబ్బారావు నిర్మించిన యీ అందమైన చిత్రాన్ని ఆంధ్రలో విడుదల చేసింది, నవయుగ వారు.

— వీరా

'ఆలుమగలు'లో వాణిశ్రీ, నారాయణరావు, రాజకుమారి

'సీత గీత దాటితే' జయమాలిని

సినిమా

మనవడికోసం - మార్చిలో

చెప్పుడు మాటలు ఎంతకయినా దారి తీస్తాయి - పచ్చని కుటుంబంలో చిచ్చుపెట్టి భార్యాభర్తల మధ్య అనురాగాన్ని తల్లి కొడుకుల మధ్య మమకారాన్ని దూరంచేసి అల్లకల్లోలంగా మారుస్తాయి - మంగమ్మ చెప్పిన మాటలు విన్న లక్ష్మి తన జీవితంలోనే సంతానయోగం లేనిదానిగా మారింది తన భర్తకు గంగ పాలయిన భర్త సుఖంకోరుకునే లక్ష్మి శారదనిచ్చి పెళ్ళిచెయ్య దానికి సంకల్పించింది - అత్తగారి కోరికను తీర్చే యోగ్యత తనకు లేకపోయినా తనకు తాను త్యాగం చేసుకునే ఆత్మధైర్యంవున్న లక్ష్మికి ఎన్నో సమస్యలు ఎదురైనాయి - యీ సమస్యల పరిష్కారం "మనుమడి కోసం" యీ ఆరాటాలు, అనుమానాల సంపుటి భరణి వారి మనవడికోసంలో ఎన్నెన్నో... భరణి పిక్చర్స్ వారి మనవడి కోసం" మార్చి నెలాఖరుకు విడుదలకానున్నది దీనిలో పద్మశ్రీ భానుమతి, శ్రీధర్, రోజారమణి, విజయలా, పండరీబాయి, ఛాయాదేవి, అపర్ణ, కాంతారావు, త్యాగరాజు, పద్మనాభం మొదలగువారు నటి, బాలు - దేవిక నాగేష్ ఉదయ చంద్రిక. పద్మ అతిథి నటులుగా పాల్గొన్నారు.

మాటలు : డి. వి. నరసరాజు, ఛాయ : లక్ష్మణగోరె, కళ: దలీప్‌సింగ్.

కథ స్క్రీన్ ప్లే, సంగీతం, దర్శకత్వం: భానుమతీరామకృష్ణ, నవయుగ విడుదల.

'మనవడికోసం'లో రోజా రమణి

చిత్ర సమీక్ష

సంగ్రామ్

కులంమేదైనా మతమేదైనా పాలిచ్చి పెంచిన తల్లి కోసం ఎదే ఆరాటం మీద న్యాయస్థానం ఆగింది ఆతల్లి కన్నకొడుకు తో సెహోదరులుగా ఉన్నాన్న నిజం ఆటకటిం చిన ఇద్దరు అన్నదమ్ముల కథను ప్రణయం, సస్పెన్స్ - ఆ రెంటి పక్కా తప్పనిసరిగా వుండాల్సిన ఫైట్స్‌తో జోడించి తీసిన కలర్ చిత్రం ఆర్. ఎం. ఆర్ట్ ప్రొడక్షన్ 'సంగ్రామ్'

కని కనగానే కన్నుమూసిన ఓ తల్లి కొడుకు శంకర్‌ను సలీమ్ తల్లిదండ్రులు పొత్తిళ్ళలోంచే అదుకొని ఆశ్రయమిచ్చారు కెవ్వుమనే ఆ బిడ్డకు ఆ తల్లి తన పాలే ఇచ్చి పెంచింది శంకర్, సలీమ్ ఇద్దరికీ ఒకే తల్లయింది. ఆ పాలలోంచే పెంచుకున్న వాళ్ళ బంధం రక్తసంబంధం కన్నా మిన్నయి పెరిగాయి.

ఓ తరువాత్రాలో వరుసలు తీస్తున్న ఆ యిద్దరినీ వేరుచేయాలని వెంటాడిన దుర్మార్గుడు సలీమ్‌ను పట్టుకున్నాడు ఇద్దరూ కలిసి పోరాడారు వాడు కట్టిపోటు తిని తప్పించుకున్న ఆ యిద్దరూ విడిపోయారు-సలీమ్ ఓ స్మగ్లర్ చేతిలో చిక్కాడు. శంకర్‌కు దిక్కు తెలియలేదు.

ఇద్దరూ తల్లి తండ్రికి దూరమై పెరిగారు-కత్తులు విసిరినా, తుపాకిపేల్చినా యిద్దరూ యిద్దరికి ఎన్నోసార్లు ఎదురుపడి తాసిల్లారు.

ఎన్నికల్లో నిలబడిన ఒక అభ్యర్థిని సలీం ముఠా హత్యచేసింది ఆ అభ్యర్థి కొడుకుని నిర్బంధించి,కూతురుని బెదిరించారు.ఆకూతురు ప్రియుడే శంకర్. శంకర్ తలికి దగ్గరయ్యాడు. ఆ హత్యానేరంపై తన తండ్రే జైల్లో వున్నాడు ఆ ఆసామీకై సిద్ధపడ్డాడు శంకర్.శంకర్ మీదకు పలిసారు ఆ గోల్డ్ ఇద్దరి రణరంగమైన ఫ్యాక్టరీలో బైంబాంబు పెట్టాడు.స్మగ్లర్ ఇద్దరిని కదిలించే ఓ పాటకు సమ్మోహితులై బయటకు పరుగెత్తారు ఫ్యాక్టరీ కూలిపోయింది. అన్నదమ్ము లొకటయ్యారు. సీమబక్కుట బ్రద్దలైంది, ఇంకేముంది క్లైమాక్సులు మెరిహాయుకుపాకులు పేలాయ్ కర్రలు లేదాయ్ - కథ సుఖాంతం.

శంకర్ (సంగ్రామ్) శత్రుఘ్నసిన్హా అయితే సలీమ్ దానీ అయితే ఆ మెరుపులు ఆ అరుపులు ఎలా వుంటాయో చెపే దేముంది

ఏక్కడెక్కడ పెద్ద పెద్ద హాస్యం టోయా అక్కడల్లావుండి అక్కడున్న వస్తువులన్నీ 'హాంఫట్' చేసే జగదీప్ చోరిల పరుగులు భలేవుంటాయి - రీనారాయ్ బిర్రయిన దుస్తుల్లో బ్రహ్మాండంగా ఫైట్ చేసింది క్లబ్ డ్యాన్సులు రెండున్నాయ్ చాలుగదా !

ఈ చిత్రాన్ని సుగుణా ఫిలింస్ వారు ఆంధ్రలో విడుదల చేశారు.

— వీరా

'బంగారు బొమ్మలు' చిత్రంలో మంజుల, అక్కినేని

"సంగ్రామ్" డానీ

ప్రేమ్స్ కంబైన్స్ రెండవ చిత్రం

"సంసారంలో సరిగమలు" వంటి సందేశాత్మక చిత్రాన్ని నిర్మించిన ప్రేమ్స్ కంబైన్స్ తమ రెండో చిత్రానికి ఫిబ్రవరి ఇరవై ఆరవ తారీఖున ఉదయం పదకొండు యిరవై నిమిషాలకు వారి కార్యాలయంలో శాస్త్రోక్తంగా ఓంకారం చుట్టారు పరిశ్రమలోని పలువురు పెద్దలు, నిర్మాతలు, దర్శకులు వచ్చి పూజ తిలకించి నిర్మాతకు శుభాకాంక్షలు అందచేశారు కురుక్షేత్ర సంగ్రామంలో అభిమన్యుడిలాగా బారీ చిత్రాలకు పట్టుకొని రికార్డు కలెక్షనుతో ఉత్తమ చిత్రంగా పేరు పొందిన సంహారంలో పరిగిమలు దర్శకుడు కోటారెడ్డి యీ చిత్రానికి దర్శకత్వం బాధ్యతలు చేపట్టారు. మార్చిలో పూర్తిగా పాటలు పూర్తిచేసి ఏప్రిల్ మొదటి వారం నుండి ఆంధ్రలో ఔట్‌డోర్‌లో చిత్రాన్ని నిర్మిస్తారు.

ఈ చిత్రానికి మాటలు : జంధ్యాల, ఎడిటింగ్ : బాలు, సంగీతం : సత్యం, ఛాయ : పి. యస్ ప్రకాష్, ప్రొడక్షన్: ప్రకాష్ నిర్వహణ : యస్ అప్పారావు, నిర్మాత యస్ బి. శంకరరావు స్క్రీన్ ప్లే దర్శకత్వం : కోటారెడ్డి.

'భారతంలో ఒక అమ్మాయి' నిర్మాత మరో చిత్రం

"భారతంలో ఒక అమ్మాయి"- చిత్రాన్నినిర్మించి వనుమ్మూరిరెడ్డి ప్రస్తుతం విజయవేలాంగిని పేరుపై రెండో చిత్రానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఈచిత్రంలో మురళీ మోహన్, మోహన్ బాబు కాంతారావు సావిత్రి, మొదలగువారు కాక పాత్రవారితో పాటు కొందరు కొత్త తారాగణం వుంటారు — ముఖ్యంగా చిత్రంలో కథానాయక పాత్రకు నూతన తారని ఎన్నుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు - పూర్తిగా ఆంధ్రలోనేనిర్మిత మయ్యే చిత్రానికి —

నిర్మాతలు : సింగం, పుల్లారెడ్డి తుమ్మా మరిరెడ్డి, తిరుమలరెడ్డి, సోసిరెడ్డి.

'ఇదెక్కడి న్యాయం' మోహన్ బాబు, జయమాలిని

ఒకే బాధ్యతను పంచుకున్నా, మగవాడికి గౌరవం,ఆడదానికి అగౌరవమా? 'ఇదెక్కడి న్యాయం?,

తన తల్లిదండ్రుల్ని తనవాళ్ళనిపోషించడం మగవాడికి పుట్టుకతోనే వచ్చిన బాధ్యత - తన బాధ్యత సక్రమంగా నిర్వహించిన మగవాణ్ని, సుపుత్రుడు, శ్రీరామచంద్రుడు అని అంటోంది ఈ లోకం -

అదే మగదిక్కు లేని ఒక కుటుంబంలోని ఆడపిల్ల ఉద్యోగం చేస్తూ, పెళ్ళిచేసుకొని తనను నమ్ముకున్న తనవాళ్ళని పోషిస్తే, అత్తింటి సొమ్ము పుట్టింటికి దోచిపెడుతుంది, మొగుడ్ని లెక్కచేయటం లేదు అని అంటుంది లోకం.

ఇద్దరి బాధ్యతలూ ఒకటే - ఇద్దరి ఆశయం ఒకటే - ఇద్దరి గమ్యం ఒకటే ఒకే బాధ్యత నిర్వహణలో మగవాడికి ఒక నీతి, ఆడదానికి ఒక నీతినా ? ఇదేనా సమానత్వం-ఒకే బాధ్యతా నిర్వహణలో పురుషుడికి కీర్తా ? స్త్రీకి అపకీర్తా ?

ఇదెక్కడి న్యాయం ?

ఇదే శ్రీ లలితా మూవీస్‌వారి 'ఇదెక్కడి న్యాయం'

తుది మెరుగులు దిద్దుకుంటున్న 'ఇదెక్కడి న్యాయం' కి బి పి యస్. అచ్యుత వల్లిగారి "ఇదెక్కడి న్యాయం" నవలాధారంగా నిర్మిస్తున్న చిత్రంలో... మురళీ మోహన్, నరసింహరాజు, మోహన్‌బాబు, రావి కొండలరావు, ప్రభ, జయసుధ, జయమాలిని, నిర్మల, బి. విజయలక్ష్మి, శ్యామల—

పాటలు దేవులపల్లి, కొసరాజు డా॥సి. నారాయణరెడ్డి, సంగీతం యస్. రాజేశ్వరరావు, కెమేరా కె. యస్ మణి ఆర్టు: భాస్కరరాజు, కూర్పు: బాలు, అసోసియేట్ డైరెక్టర్: నందం హరిశ్చంద్రరావు.

నిర్మాత: జి. జగదీష్ చంద్ర ప్రసాద్, బి. ఎ.,

స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం : దాసరి నారాయణరావు.

విడుదల : అన్నపూర్ణా ఫిలింస్.

వస్తాడే మా బావ 'మే'

దేశ సేవలో నిమగ్నుడైన దావకోసం నిరీక్షించి నిరీక్షించి దేశసేవల్లో ధన్యుడైన బావ నడిచే బాటలో తానూ ప్రయాణం చేయాలనే కోరికతోను దేశ పురోగాభివృద్ధికి దేశరక్షణకు ద్రోహదం చేసే అమాయక విస్వార్థపరుల సేవలో బావవలె తాను కరిగిపోవాలని కలలు కన్న ఆంధ్రుల ఆడపడుచు సాహసగాథగా ఆ భాగ్యనగరం హైదరాబాదులో తుది మెరుగులు దిద్దుకుంటున్న టి. జి. కె ఫిలింస్‌వారి వస్తాడే మా బావ పూర్తి అయింది.

మార్చి తొమ్మిదవ తేదీనుండి పన్నెండవ తేదీవరకు జరిగిన షెడ్యూలుతో చిత్రం దాదాపు పూర్తి అయింది ఒక పాట పేచ పక్కా పూర్తిచేసుకుని మే నెలలో విడుదలకు హుటాహుటిగా తయారౌతుంది.

పూర్తి ఔట్ డోర్‌లో నిర్మించిన చిత్రం "వస్తాడే మా బావ"కు ప్రత్యేకంగా ద్వివేదుల విశాలాక్షి మాటలు రాశారు కీ॥ శే॥ ఘంటసాల కుమారుడు ఘంటసాల విజయకుమార్ సారథ్యంలో దేవులపల్లి పాటల సముదాయం సంగీతం సమకూర్చున్నాయి.

ఈ చిత్రంలో రోజారమణి పాత్ర తన నటన జీవితానికి ఒక పరీక్షగా నిలుస్తుంది. మురళీ మోహన్ కాంతారావు, రావికొండలరావు, రాధాకుమారి గిరిజారాణి చిట్టిబాబు కూడా పాల్గొంటున్నారు. ఈ చిత్రానికి ఫోటోగ్రఫీ పి యస్ ప్రకాశ్ కూర్పు - కె దాశరథి నిర్మాత, దర్శకుడు; టి. గోపాలకృష్ణ

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలవారిగా విడుదల కానున్నది.

'రాజాకోరినరోజా' శివాజీ

వాణీ-విజయం

ఆ పూరిలో దబ్బున్నవాడు తనను కామించి తాను నిరాకరించిందని పగబట్టిన ధనికుడు తన తండ్రిని చంపి తనను పొందాలని ప్రయత్నిస్తుండగా తప్పించుకుని వచ్చానని తమ్ముడికి చెప్పి నమ్మించిన వనితవాణి — తన విజయాన్ని ఎలా సాధించిందో ఆవకుశ ఫిలిమ్స్ వారి ఈసుమనే కలర్ చిత్రం 'వాణీ-విజయం'లో తెలుస్తుంది

స్క్రీన్ ప్లే దర్శకత్వం : సి. లీమ్‌సింగ్ నిర్మాత : వై. రామచంద్రరావు.

కె. వి. మహదేవన్ సంగీత నిర్దేశకత్వంలో శ్రీ ఉమాదేవి ఫిలిమ్స్ తొలి రికార్డింగ్

శ్రీ ఉమాదేవి ఫిలిమ్స్ పేరుపై డా॥ శ్రీ పి. వి చంద్రశేఖర్ ఒక చక్కటి చిత్రాన్ని తీయ సంకల్పించి స్వర బ్రహ్మగా పాటిలేని మేటి సంగీత సారధిగా దక్షిణాదిన తరగని కీర్తి సంపాదించిన శ్రీ కె.వి. మహదేవన్‌ని సంగీత సారధిగా నియమించుకొని ఫిబ్రవరి ఇరవై మూడవ తారీకున విజయా గార్డెన్సు లో రికార్డింగు మహోత్సవాన్ని జరిపారు. ఈరికార్డింగు మహోత్సవానికిపరిశ్రమలోని ప్రముఖులు నేకులువిచ్చేసి సంకుమనసుతో నిర్మాతకు దర్శకుడుడికి తమ అభినందనలను తెల్పారు.

ఆ రోజు జరిగిన రికార్డింగులో శ్రీ కొసరాజు వ్రాసిన

ఎంతమించి జాణవమ్మ అమ్మాయి - అమ్మాయి

పీ వల్లో పడ్డాడు అబ్బాయి అబ్బాయీ.

అని సాగిన యీ సాహిత్యానికి స్వర బ్రహ్మ బాణీలు కట్టగా పి సుశీల, వసంతలు కలిసి పాడగా రికార్డు చేయడం జరిగింది.

ఏప్రిలులో షూటింగు కొనసాగించుకోబోతున్న ఈ చిత్రంలో మురళీమోహన్, జయచిత్ర, వాయికా, నాయకులు, ఇతర ముఖ్యపాత్రలను రావు గోపాలరావు మోహనబాబు, అల్లు రామలింగయ్య, షావుకారు జానకి సుమిత్ర, రమాప్రభ జయమాలిని ధరిస్తున్నారు.

రచన - బొల్లిముంత శివరామకృష్ణ కెమెరా-లక్ష్మణ గోరె సంగీతం - కె వి మహదేవన్ కళ-కళాధర్ కూర్పు స్క్రీన్ ప్లే దర్శకత్వం: కె సత్యం, నిర్మాత: డా॥ పి పి చంద్రశేఖర్, నిర్మాణ నిర్వహణ: కె. తాతాజి, ప్రొడక్షన్ సహాయ్ వెంకట్రావు, ప్రెస్ రిలేషన్స్-జగన్.

విడుదల : లక్ష్మి ఫిలింస్.

నాగార్జున సాగరంలో 'కన్య' విజయవాడలో 'కుమారి'

సాగరలో జయ అండ్ సరిగమ ఆర్టువారి రంగుల హరివిల్లు 'కన్య కుమారి' షూటింగ్ ఫిబ్రవరి ఎన్మిందవ తేదీనుండి మొదలైంది

తొలి సంజెకు తూరుపు ఎరుపు మలి సంజెకు పడమర ఎరుపు - అన్న వీటూరి సుందర రామమూర్తి గీత రచనకు బాల సుబ్రహ్మణ్యం, పి. సుశీల గానానికి సూర్యోదయం సహయంలోనూ జయమాలిని నరసింహరాజులపై ముగ్ధ మనోహరంగా నాగార్జునసాగరులో, పరిసరాలలో పదిహేనవ తేదీ వరకు షూటింగు జరిగింది. ఈ చిత్రీకరణ పూర్తి చేసుకొని విజయవాడలోని మనోరమ, నటరాజ్ హోటళ్ళలో.

ఏ రేక నే పేసినా రాగాలై మురిపించు మలి ఏ కూత నే కూసినా అది సరిగమలై వినిపించులే - కూయగా నే కోయిలల్లే హాయిగొన ఊపేయనా - అనే పాటను, ఇది తొలి పాట - ఒక చెలి పాట అన్న యుగళగీతాన్ని పదహారవ తేది మొదలు యిరవైయొకటవ తేదీవరకు జయమాలిని, నరసింహరాజులపై చిత్రీకరించారు. యీ చిత్రీకరణ పూర్తి చేసుకొని యిరవై రెండు నుండి మదరాసులోని అడయారులో విలువైన బంగ్లాలో నరసింహరాజు జయమాలినిపై కొన్ని శృంగార సన్నివేశాలను చిత్రీకరించారు. యిరవై మూడు నుంచి యిరవై తొమిది వరకూ కల్పనా స్టూడియోలో జయమాలిని శ్రీ విద్య, నరసింహరాజులపై అతి ముఖ్యమయిన శృంగార ప్రసాద సన్నివేశాలను వాటితో పాటు ఒక విరహగీతికమకూడా చిత్రీకరించారు. దాదాపు యిరవై రోజులు జరిగిన షెడ్యూలులో చిత్రం పూర్తి అయింది రెండు పాటలు పేచ్ వర్కు మార్చిలో పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధమౌతుంది.

కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం: దాసరినారాయణరావు, పూర్ణ విడుదల.

"కన్య-కుమారి"లో జయమాలిని, నరసింహరాజు

సీరియల్

[illegible] విజయలక్ష్మి

సజీవస్వప్నాలు

జరిగిన కథ

[కృష్ణా-పద్మా యువజంట. తమ యిద్దరబ్బాయిల్నీ, ఒక అమ్మాయినీ తీసుకొని క్లబ్ వార్షికోత్సవానికి వెళ్ళారు. గోపి అనే కుర్రాడి వ్యక్తిత్వాన్ని చూసి ఆకర్షితురాలైన పద్మ, గోపివాళ్ల అమ్మ తన ప్రాణ స్నేహితురాలు పార్వతేనని సంతోషించింది. పార్వతి కుటుంబం దారిద్ర్యం అనుభవిస్తున్నట్లు, పార్వతి భర్త అనారోగ్యంగా వున్నట్లూ పద్మ తెలుసుకుంది. పార్వతి భర్త కాలేజి రోజుల్లో తన పరిచయస్తుడైన రావే అని తెలుసుకొని పద్మ సంభ్రమాశ్చర్య సంతోషాలు పొందింది.

రావుకి స్పెషలిస్టుచేత వైద్యం చేయించే విషయంలో ఎంతో కష్టంమీద పార్వతిని ఒప్పించింది పద్మ. పరీక్ష చేయించుకునేందుకు రావుని ఒప్పించాడు కృష్ణ.

కృష్ణా పద్మలకు ఆత్మీయులైన రాజశేఖరం సరస్వతమ్మ గార్ల మనుమరాలు కవిత స్లీపింగ్ పిల్సు మింగి ప్రమాదంలో వుందనీ, దానితో రాజశేఖరంగారికి హార్టు ఎటాక్ వచ్చిందనీ, సరస్వతమ్మగారు తెలివి తప్పారనీ ఫోన్‌లో సమాచారం అందగానే కృష్ణా పద్మా ఆస్పత్రికి వెళ్ళారు. తెలివి వచ్చిన సరస్వతమ్మగారిని కృష్ణ ఆప్యాయంగా అనునయించాడు. కవితకి మెలకువ వచ్చింది. కృష్ణ రాజశేఖరం దగ్గరకు వెళ్ళాడు. ఆత్మహత్యా ప్రయత్నానికిముందు రాజశేఖరంపేరా, కృష్ణపేరా కవిత రాసిన ఉత్తరాలను డాక్టరు కృష్ణకి అందచేశాడు అవి తీసుకుని రాజశేఖరం గదిలోకి వెళ్ళిన కృష్ణ, గడిచిన ఘటనల స్మృతులలోకి వెళ్ళాడు

తల్లి ప్రభావంలో అమెరికా కుహనా సంస్కృతి వ్యామోహంలోపడ్డ కవితని ఆమె తండ్రి భారతదేశం పంపాడు. సరస్వతమ్మ కవితని కట్టుబాట్లలో పెంచే ప్రయత్నం చేసింది. అది ఆమెకు యిబ్బందిగా వుండేది. రాజశేఖరంగారి యింటికి తరచు వెళ్తూ వుండే కృష్ణతో "అంకుల్ నిన్ను ప్రేమిస్తున్నాను" అంటుంది. కృష్ణ దిమ్మెరపోయి "ఏమిటమ్మా యింత డోంట్ బీ సిల్లీ!" అంటూ మందలించాడు. "మీరులేనిదే బతకలేను!" అంటూ మోకాళ్ళమధ్య తలపెట్టుకొని కవిత జాలిగా ఏడ్వ ప్రారంభించింది.

కృష్ణ భయపడ్డాడు [illegible] తర్వాత, పద్మ వచ్చేసరికి నవ్వుతూ నవ్వుతూ కనపడాలని కవితకి చెప్పి వచ్చేసిన కృష్ణకి మృత్యువు కింద హస్తాల్లోంచి బయట పడేందుకు పెనుగులాడుతున్న కవిత ప్రత్యక్షమైంది

రాజశేఖరంగారికి కూడా తెలివి వచ్చాక పిల్లల్ని తీసుకొని బట్టలూ కాఫీ పట్టుకొచ్చేందుకు, యింటికెళ్ళిన కృష్ణ, కవిత రాసిన ఉత్తరంతీసి చదవనారంభించాడు ఇంగ్లండులో తన తల్లి పెంపకంలో తనకి అలవడ్డ కుహనా సంస్కారం మూలంగా తనలో వచ్చిన మానసిక పరిణామాన్ని ఆ లేఖలో కవిత వ్యక్తం చేసింది.

—ఇక చదవండి].

అంకుల్! మా డాడీకి అపారమైన మేధస్సు వుంది అంతులేని సంపద వుంది. మా మమ్మీ తప్పులన్నీ లేవీ మా కోసం ప్రేమ తగిన ఔదార్యముంది ఏది తండ్రిగా అంకుల్! అంటి గొప్ప వ్యక్తి తత్త్వాన్ని పంచుకున్నటు నేను ఆయన గుణాల్ని పంచుకోలేదు మా మమ్మీ చాపల్యాన్ని పంచుకున్నాను. అందువల్ల వివాహితులైన మిమ్మల్ని ప్రేమించినందుకు, అదీ మాట మీతో చెప్పినందుకు నేను సిగ్గుపడటంలేదు. యీ సిగ్గులేని తనాన్ని మీరు క్షమించగలరా అంకుల్!

అంకుల్! నా మన సత్యం, నా కోరిక. నా ఉద్రేకం అణచుకుంటే గాలిని ఒక పీడకలగా భావించి మరిచిపోలేక పోతున్నాను భవిష్యత్తు ఒక మందర స్వప్నంగా మిగులుతుందని అలా వదిలేసిపోతున్నాను. అందుకే అంకుల్ భయంకరంగా నా ముందు నిలుస్తున్న భవిష్యత్తును చూసి భయపడి పారిపోతున్నాను.

అంకుల్! నేను చచ్చిపోతే మా డాడీ ఏడుస్తారు, ఆయన గుండె దుఃఖంతో పగిలిపోతుంది కాని, ఆయన ఏడుపు చూడడానికి నేను వుండను, ఆయన ఏడుపు చూడలేక వారిస్తూ నా చెయ్యడానికి నేనీలోకంలో వుండను, కదూ అంకుల్! మంచో చెడో దాని బ్రతుకు దానిని బ్రతుకనీక ఏదో ఉద్ధరిద్దామని తీసుకొచ్చి యిలా మట్టిపాలు చేశామని ఏడుస్తారు తాతగారూ నాయనమ్మా. నన్నెవరైనా, భూతుదాగానో భావిస్తున్న మీరు నా కోసం కన్నీళ్ళు కారుస్తారు మిమ్మల్ని ప్రేమించానని అన్నానని నామీద కోపగించరు. నాకు తెలుసు అంకుల్. కాని కాని, అంకుల్!—తల్లిగా నామీద ఎన్నడూ ఏ ఆప్యాయతనూ చూపించని మామమ్మీ ...మా మమ్మీకూడా నా కోసం...నన్ను తలచుకుని ఏడుస్తుంది, కదూ అంకుల్!

అంకుల్! మీకు లెటరు వ్రాస్తూనే నిద్ర మాత్రలు ఒక్కొక్కటే మింగుతున్నాను. నా కనురెప్పలింక నా మాట వినేలా లేవు. నిద్ర ... దీర్ఘమయిన నిద్ర ... శాశ్వతమైన నిద్ర నన్ను కౌగిలించుకుంటోంది

అంకుల్! మరి సెలవా!

మీ

కవిత

* * *

రాజశేఖరంగారు ప్రమాదస్థితిని దాటారు. కవితను యింటికి తీసుకొచ్చింది పద్మ విరామంతో. నిస్పృహతో క్రుంగిపోతూ బ్రతికి బయటపడినందుకు బాధపడుతున్న కవితను ఓదార్చింది. పిల్లల్ని నాలుగు రోజులు స్కూలు మానిపించి కవిత చుట్టూ వుండేలా చూసింది. వాళ్ళ మాటలతో చేష్టలతో, ఎప్పుడూ 'కవితక్కా!' 'కవితక్కా' అంటూ ఆమె చుట్టూ తిరుగుతూ వాళ్ళు కురిపించే ప్రశ్నలతో కవితకు ఆలోచించే అవకాశం లేకుండా వుంది. కృష్ణ, పద్మ పిల్లల్ని ఎంత అపురూపంగా చూసుకుంటారో, వాళ్ళ చదువు గురించి, ఆరోగ్యం గురించి ఎంత శ్రద్ధ తీసుకుంటారో మళ్ళీ తప్పుచేస్తే ఎంత కఠినంగా మందలిస్తారో గమనిస్తోంది కవిత. మామూలుగా వున్నప్పుడు వాళ్ళ అల్లరి దండుగా నెత్తినెక్కి తొక్కే పిల్లలు తప్పు చేసినప్పుడు దిగజారుతూ సంజాయిషీలు చెప్పడం చూస్తోంది. వాళ్ళ సహవాసంలో కవిత విరాగి నిస్పృహ కొద్ది కొద్దిగా మంచు కరిగినట్లు కరుగుతున్నాయి.

రాజశేఖరంగారు, కవిత కొంచెం తేరుకున్న దగ్గరనుండి రావు గురించిన ఆందోళన ఎక్కువైంది పద్మకు. డాక్టర్ కరుణాకరరావును, రాజశేఖరంగారిని చూడడానికి వెళ్ళినప్పుడల్లా రావు గురించి అడుగుతూంది. ఆఖరికి రావు రిపోర్టులన్నీ చూసి, వచ్చే సోమవారం ఆపరేషన్ చేస్తే చేయొచ్చునని చెప్పారు డాక్టరు. క్లబ్‌లో తాము తీసుకున్న నిర్ణయాలకు నాందిగా మిసెస్ కరుణాకర్ రావుకు ఉచితంగా ఆపరేషన్ చేసేలా భర్తను ఒప్పించింది. ఆ వార్త డాక్టర్ కరుణాకర్ నోటినుండి విన్న పద్మ ఆనందానికి అంతులేదు. పార్వతితో ఆ విషయం చెప్పేవరకు మనసాగక కవితను పిల్లల్ని [illegible] దగ్గర వదిలి వెళ్ళింది.

"అమ్మా! ఆంటీ వచ్చారు" పద్మను చూసి వంటింట్లోవున్న పార్వతి దగ్గరకు పరుగెత్తాడు గోపి.

"పద్మా! ఏమిటే యిలా ఎండలో పడి వచ్చావు? కారేమయింది? కనీసం రిక్షాలో అయినా రావద్దా" మళ్ళీ నీళ్ళందిస్తూ పద్మను మందలించింది పార్వతి.

"మండుటెండలో నడిచొస్తే కళ్ళలా చీకట్లు క్రమ్ముతాయో చూడాలనిపించి! నీకేనా? ఆటోరిక్షా ఎలా వుంటుందో తెలుసుకోవాలని నాకు మాత్రం వుండదూ!" పార్వతి వంక చిలిపిగా చూసింది పద్మ.

"అవసరానికి సరదాకి మధ్య ఎంత భేదముందో నీకు తెలిదా పద్మా!"

"అది సరేకాని శంకరాచార్య మహాత్మా, ఏమిటిలా దయచేశావు పద్మావతీదేవిగారూ!" మంచం వాల్చి పద్మను కూర్చోబెట్టి తనూ ప్రక్కన కూర్చుంది పార్వతి.

"దేవిగారు నైవేద్యం పెట్టి పూజ చేయందే పలకడు." పెదాలు విరిచింది పద్మ.

"ఆంటీ! కొంచెం ధూపం కూడ వెయ్యాలా!" నవ్వాడు గోపి

"ఓరి భడవా! యిప్పుడు నేనో సంతోష వార్త తెచ్చాను, ఏమిటో చెప్పుకోండి చూద్దాం" ఊరించింది పద్మ.

"ఆంటీ! మా నాన్నగారికి ఆపరేషన్ అక్కర్లేకుండా నయం చేస్తానని చెప్పారా డాక్టర్ గారు?" ఆతృతగా అడిగాడు గోపి. తెల్లబోయింది పద్మ.

"ఏమిటే పద్మా ఏమయిందే! డాక్టర్ గారు ఆపరేషన్ అవసరంలేదని చెప్పాలని నాకు నమ్మకంలేని దేవతమీద నమ్మకం కలిగించుకుని పూజ చేస్తున్నానే. డాక్టర్ ఏమన్నారే పద్మా!" చేష్టలుడిగి కూర్చున్న పద్మ సంబాళించుకుంది. కఠిన నిష్ఠూరమే అయినా వాళ్ళకు చెప్పి తీరాలి. సోమవారం మంచి ఎన్నో రోజులు లేవు. అదా... డాక్టర్ కరుణాకర్ ప్రజ్ఞావంతుడు, హస్తవాసి మంచిది, రావు ఆపరేషన్ గురించి భయపడాల్సిందేమీ లేదు భయపడి చెయ్యగలిగిందిలేదు.

"పారూ! డాక్టర్ కరుణాకర్ సోమవారం రావుకు ఆపరేషన్ చేస్తానన్నారు.

అదీ ఉచితంగా చేస్తానన్నారు మెడిసిన్సు బ్లడ్ ఖర్చులు మనం పెట్టుకుంటేచాలు నల్లబడిన పార్వతి ముఖంచూసి పద్మకు భయమేసింది. "పద్మా! నేను పిచ్చిదాన్నను కుంటున్నావేమిటే! అంత ఖరీదైన నర్సింగ్ హోమ్‌లో ఉచితంగా ఆపరేషనా!" అపనమ్మకంగా చూసింది పార్వతి. లేదు పారూ నేను నిజమే చెపుతున్నాను. అసాధ్యమైన విషయాలు సాధ్యమయితే అపనమ్మకంగానే వుంటుంది. క్లబ్‌లో [illegible] ననుసరించి మేము తీసుకున్న నిర్ణయాల్ని కొద్దిమందైనా, కొంతవరకైనా ఆచరణలో పెడుతున్నందుకు నాకు చాలా ఆనందంగా వుంది. రావుకు ఉచితంగా ఆపరేషన్ చెయ్యడానికి కారకులు మా క్లబ్ మెంబర్ మిసెస్ కరుణాకర్!" అంది పద్మ. నిశ్చలంగా కూర్చుండిపోయింది పార్వతి.

"పారూ! ఉచితంగా చేయించుకోవడానికి నీకు అభిమానం అడ్డొస్తోంది కదూ! అయాచితంగా వాళ్ళు చేస్తున్న సహాయాన్ని తీసుకుటానికి సందేహిస్తున్నావు కదూ! పారూ, మారాల్సింది కడుపు నిండినవాళ్ల మాత్రమేకాదు, కడుపుమాడేవాళ్లు కూడా మారాలి. కలిగినవాళ్ళు ఏ పనిచేసినా వక్రదృష్టితో చూడక కొంచెం సహృదయంతో, సానుభూతితో వాళ్ళ పనుల్ని పరిశీలిస్తే బావుంటుంది, మారాలనుకుంటున్న వాళ్ళకు కావలసింది ప్రోత్సాహం, వాళ్ళను అనుమానించడం, విమర్శించడం వాళ్ళల్లో విరక్తిని పెంచుతాయి." అంది పద్మ పార్వతివంక [illegible] చూస్తూ.

"నువ్వు అనవసరంగా ఏవేవో ఊహించుకుంటున్నావు పద్మా! వాళ్ళ మంచితనాన్ని అనుమానించటంలేదు నేను [illegible] బాధపడుతున్నానంతే" ముఖం త్రిప్పుకుంది పార్వతి.

"అంటీ! ఈ ఆపరేషనయితే నాన్నగారు సుఖంగా వుంటారు కదూ! మళ్ళీ ఎప్పుడూ నొప్పితో బాధపడరు కదూ!" అమాయకంగా వున్న గోపి ముఖంచూసి పద్మ కదిలిపోయింది. చెయ్యిచాచి గోపీని దగ్గరకు తీసుకుంది.

"ఆ ఆశతోనే కదు బాబూ నాన్నకి ఆపరేషన్ చేయించడం! నాన్నకు తప్పకుండా నయమవుతుంది. నువ్వు త్వరత్వరగా నాన్నంతయి నాన్నను, అమ్మను సుఖపెడతానన్నావు కదా! అప్పుడు... ఆంటీ గుర్తుంటుందా నీకు? ఎప్పుడైనా నిన్ను చూడ్డానికొస్తే, 'ఎవరమ్మా నువ్వు? ఎప్పుడూ నిన్ను చూసినట్లు గుర్తులేదే' అంటావా?' యాక్షన్ చేస్తూ అని పకాలున నవ్వింది పద్మ.

"ఏంలేదు ఆంటీ! మీరు నాకు ఎందుకు గుర్తుండరు? మా అమ్మ నా ప్రాణం. మా అమ్మనా మరిచిపోతేనే మిమ్మల్ని మరిచిపోయేది" గోపి మాటలకు పద్మ, పార్వతి ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకున్నారు ఇద్దరి కళ్ళల్లోనూ చివ్వున నీళ్ళు చిమ్మాయి.

"పారూ! నాకు ఆకలి దంచేస్తోంది ఏమున్నా వుంటే పెట్టవే." పద్మ వంటింట్లోకి దారి తీసింది

"పద్మా నువ్వేలా పీటవాల్చుకు కూర్చో! నీకు పుల్లట్లంటే యిష్టంకదా, వేసిపెడతాను బెల్లం పాకంకూడా చేసేదా?" లేని ఉత్సాహాన్ని తెచ్చుకుంటానికి ప్రయత్నిస్తోంది పార్వతి.

"చెప్పేవేం మరి! ఊఁ! ఊఁ! త్వరగా చెయ్యి. యిక ఆత్మారాముడు ఆగేట్టులేడు" అంది పద్మ పీటవాల్చుకు కూర్చుంటూ పార్వతి బెల్లపు దిబ్బ తీసి కొంచెం బెల్లం తరిగి గిన్నెలో వేసింది

"పారూ రేపటి నుండి రావును కంపెనీకి వెళ్ళొద్దను యీ నాలుగు రోజులూ కాస్త విశ్రాంతిగా వుంటే బావుంటుంది" అంది పద్మ బెల్లపు గిన్నె స్టౌమీద పెట్టి చలనంలేనట్లు కూర్చుండిపోయింది పార్వతి రావుఆపరేషన్ సంగతి గుర్తొస్తే పార్వతి ఎంతగా చలించిపోతూందో గుర్తించింది, పద్మ "పారూ! రేపు సాయంత్రం పిల్లల్ని తీసుకుని రావు, నువ్వూ మాయింటికి రండి. కాసేపు సరదాగా గడుపుదాం. రాజశేఖరంగారి మనుమరాలు అదే డిస్ట్రిక్ట్ జడ్జిగా చేస్తున్నారాయన. ఆయన మనుమరాలు కవితకు పిల్లలంటేచాల యిష్టం నాలుగు రోజులు మాయింట్లో వుండమని తీసుకొచ్చాను గోపిని శైలును చూసిందంటే కవిత చాల ముచ్చటపడుతుంది," అంది పద్మ.

అట్లుతిని ముందు రూమ్‌లోకి వచ్చేసరికి రావు వచ్చాడు. "హల్లో పద్మా! ఏమిటిలా వచ్చావు!" తను క్రితంసారి చూసినప్పటికంటె బాగా చిక్కిపోయిన రావు వంక ఆర్తిగా చూసింది పద్మ

"రావ్! డాక్టర్ కరుణాకర్‌ని కలిశావా!" కళ్ళు దించుకుంది పద్మ.

"యిప్పుడిక్కడి నుంచే వస్తూంది. సోమవారం నాడు చేస్తానన్నారు ఆపరేషన్. యిటు చూస్తే మా కంపెనీవాళ్ళు లీవ్ గ్రాంట్ చేసేలా లేరు" అన్నాడు రావు దిగులుగా.

"నాకు తెలీకడుగుతాను ఒకవేళ యమదూతలొచ్చి [illegible] "కాసేపాగండి, యీ కాస్త పనీ అయ్యాక వస్తాం" అని చెప్తారా మీ కంపెనీవాళ్ళు?" రావ్! ఆ కంపెనీకో నమస్కారం పెట్టి రేపే లీవ్ నోటు పంపించు" అంది పద్మ ఆర్డర్ వేస్తున్నట్టు

"పద్మా అయితే పెట్టె బేడా సర్దుకుని నన్నూ, పార్వతిని పిల్లల్ని మీ యింటికి వచ్చేయమంటావా" నవ్వాడు రావు

"అలా చూస్తావేం? యీ పరిస్థితుల్లో నాకు ఉద్యోగం పోతే, నీ యింటి మీద పడక వేరే దారేది మాకు!" నవ్వుతూనే మాట్లాడుతున్నా. ఆ మాటల వెనుక ఎంతో దీనత్వం, బాధ వున్నాయి

"ఇంత లావు ఉద్యోగం మరి దొరకదు కాబోలు! ఏమే పారూ! అలా రాయిలా చూస్తూ నిల్చుంటావేమిటే! ఆరోగ్యం ముఖ్యమా ఈ ఉద్యోగం ముఖ్యమా! రేపటికల్లా లీవ్ నోట్ వాళ్ళ ముఖాన పారేసి నువ్వు, రావు పిల్లలు మా యింట్లో వుండకపోతే చూడు, నిన్నేం చేస్తానో!" పద్మ బెదిరింపు చూసి అంత బాధలోనూ పార్వతికి నవ్వొచ్చింది భయపడ్డట్టు నటించింది

"ఆఁ! అలా దారికిరా. రావ్! నే వెళ్తానింక" తను కనుమరుగవగానే రావ్, పార్వతి ఎంత దిగులు పడుతూ కూర్చుంటారో ఊహించుకుని బాధపడుతూ రిక్షా ఎక్కింది పద్మ.

ఇంటి కెళ్ళేసరికి జానకి సీత, సీతభర్త వరండాలో కూర్చున్నారు. పద్మను చూడగానే జానకి పద్మముందు సాష్టాంగపడిపోయింది. కూతురుతోనూ, అల్లుడితోను పద్మ కాళ్ళకు మొక్కించింది. సంతోషంతో కళకళలాడుతున్నాయి వాళ్ళ ముఖాలు.

"ఏమిటి జానకీ! ఏమయింది!" సంభ్రమంగా వాళ్ళవంక చూసింది పద్మ.

"పాపమ్మగోరూ! మా కష్టాలు గట్టెక్కాయి. అయ్యగారొచ్చి బాబాయిగారితో ఏం మాటాడారో ఏమిటో, బాబాయిగారు నిన్న మీ పాలేరును రమ్మని కబురుచేశారు మంచంలోంచి లేవలేకుండా వుండే. అందుకని కోటయ్యని తీసుకుని దొరగారి దగ్గరికి నేనే ఎళ్ళా. దొరగారెంత యిదిగా మాటాడేసుకున్నారు పాపమ్మగోరూ! ఆరోజు ఈ దొరేనా అన్ని బండబూతులు తిట్టి నన్ను చీదరించుకుంది అని అనుమానమొచ్చింది.

జానకీ! ఎన్నో సంవత్సరాలనుండి మా ఉప్పు తింటూ మా మనుషులుగా తిరుగుతున్నారు మీరు. నీ కష్టం నా కష్టం కాదా! నీ అల్లుడు నీతి నాదిలేకాదని తెలిసింది ఆ వార్తవిన్నాక ఛీ! డబ్బు ఎంత పాపిష్టిది అనిపించింది. నా దగ్గర విశ్వాసంగా బ్రతుకున్నాడు. నా డబ్బు అణా పరకా తింటే మాత్రం పోయిందేంవుందనిపించింది. నేను మాత్రం పోయేప్పుడిదంతా కట్టుకుపోతానా! అందుకే మీ పొలం మీరే సాగుచేసుకోండి అది మీ పొలమే" అన్నారండి దొరగారు. జానకి కళ్ల సంతోషంతో నీళ్లు నిండుకున్నాయి ఆ మాటలు ఊరోళ్ళెంతమంది దగ్గరచెప్పిందో. అవిరామంగా ఆపకుండా చెప్తోంది

పద్మకదంతా మిస్టరీగా వుంది వినత తండ్రిలోని డబ్బు దాహాన్ని, అహంకారాన్ని ప్రత్యక్షంగా చూసిన పద్మ అతని మార్పును నమ్మలేకుండావుంది. మరో ఎత్తుకిది ప్రారంభం కాదుకదా అనిపించింది

కృష్ణ వెళ్ళినప్పుడు పద్మ పినతండ్రి [illegible] మాట్లాడాడు పద్మ తండ్రి కూడా అనవసరపు విషయాల్లో మీరు జోక్యమెందుకు? కూలాళ్ళకు మీరిలా మద్దతిస్తుంటే ఆళ్ళింక మా మాటేంటారా! అసలిలా ఎంతమంది కూలాళ్ళ కోసం నడుం కట్టుకోగలరు మీరు? అంటూ సన్నసన్నగా చీవాట్లు పెట్టాడు

"అసలిదంతా మా పద్మకు పుట్టిన బుద్ధేనని నాకు తెలుసు అది చిన్నప్పటి నుంచీ అంతే ఎప్పుడూ న్యాయం, అన్యాయం అంటూ ఉపన్యాసాలు దంచేది పెళ్ళయి పిల్లలు పుట్టి సంసారంలో పడ్డాకన్నా మారుతుందనుకున్నాం.

ఏం చేస్తాం! ఒకొక్కళ్ళ జీవితమే అంత పుటుకతో పుట్టిన బుద్ధి పుడకలతో కాని పోదు" అంది పద్మ తల్లి

"పద్మ తల్లికి పట్టుదలెక్కువే. కాని నేనంటే ఎంతో ప్రేమ వదినా! యిలా పని కట్టుకుని నేనేదో అన్యాయం చేశానని ఆరోపించడం మాత్రం యీ లాయర్‌గారి చలవే అయ్యుంటుంది" అన్నాడు రాఘవయ్య. స్వార్థంతో పూడుకుపోయిన వాళ్ళకళ్ళ నెలా తెరిపించాలో కృష్ణకు తెలియలేదు జానకి తరఫున కేసు ఫైల్ చేసి వాదిస్తానని చెప్పేసరికి ఉగ్ర నరసింహావతారం ఎత్తారు అన్నదమ్ములిద్దరూ

"అంతే, చదువు మీకిదే నేర్పింది అయిన వాళ్ళ కాళ్లల్లో కాని వాళ్ళకు కండ్లోనూ, ఆ మాదిగ పేదవాళ్ని వెనకేసుకుని మా మీద దావా వేస్తారా? వెయ్యండి మీరెలా నెగ్గుతారో నేనూ చూస్తాను. [illegible] మీ చేతులకి గాజులు తొడిగించుకు కూర్చోలేదు, ఏదో సామెత చెప్పినట్లుగా వుంది కూటికి [illegible] లేని వాళ్ళకు కోర్టు అవసరంలో వున్నారు కదాని జాలిపడి నేను వేలకు వేలు డబ్బివ్వడమేమిటి! అవసరం గడిచిపోయిందికదా, యింక ఎగనామం పెడితే మాత్రం ఏం చెయ్యగలములే, సంఘ సంస్కర్తలూ, ప్రభుత్వమూ కూడ మాకే సపోర్టు చేస్తారుకదా! అనేధీమాతో వాళ్ళీపేచీ పెట్టడమేమిటి, బంధుత్వం కూడ మరచి వాళ్ళకు మీ సహాయా, సహాయాలూ ఏమిటి? అబ్బాయ్! యిదంతా ఎందుకూ. వాళ్ళకు నేను డబ్బిచ్చానో లేదో వాళ్ళకూ, నాకూ, సాక్ష్యంవున్న పెద్దమనుషులకు పైనున్న భగవంతుడు, ఆ సర్వాంతర్యామికే తెలుసు" ఎంతో అమాయకంగా, అసలు అన్యాయమంటే ఏమిటో తెలియకుండా మాట్లాడుతున్న ఆయన వంక ఏహ్యంగా చూస్తుండిపోయాడు కృష్ణ

[illegible] పద్మకు [illegible] బాబాయిలో యింత మంచి తనమెలా పెల్లుబికిందో తెలియటం లేదు. తను యీ ప్రయత్నం వల్ల వాళ్ళలాంటి కోట్లాది మంది పీడితులు అన్యాయాల్నుంచి తప్పించుకోలేరు అంత [illegible] లేదు కాని మంచి మనసుతో తను చేసిన ప్రయత్నం ఒక్క బీద కుటుంబాన్ని [illegible] చాలు తనకిది తృప్తిగానే వుంటుంది.

(సశేషం)

అందమైన అచ్చుపనులకు
స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్
మాచవరం, విజయవాడ 4

ఉగాది అభినందనలు!
REGD TRADE MARK
పి. వి. రాజన్ & కో
శ్రేష్ఠమైన మద్రాసు నశ్యం అండ్
ఆర్. ఎస్. సుగంధ ముక్కుపొడి
తయారుచేయువారు:
అరక్కోణం (N.A. Dt.) & మద్రాస్-1
Swastik



దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!
హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.
డా॥ దేవర [illegible] 55,
[illegible]
[illegible] మద్రాసు-17

పొగ త్రాగడం
ఆరోగ్యానికి
భంగకరం
ఆ అలవాటుకు
దూరంగా ఉండండి.
davp 76/669



ప్రపంచంలోని మొట్టమొదటి
28-28-0 కాంప్లెక్స్ ఎరువు
ఏదో మీకు తెలుసా?
గ్రోమోర్ 28-28-0!

గ్రోమోర్ 28-28-0:
ప్రపంచంలో మొట్టమొదటిసారిగా భారీ ఎత్తున తయారుచేయబడిన 28-28-0

గ్రోమోర్ 28-28-0:
28-28-0 ఎరువు ఉత్పత్తిలో మార్గదర్శకులైన కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, విశాఖ వారి తయారీ

గ్రోమోర్ 28-28-0:
రైతులు ఎల్లప్పుడు మొట్ట మొదటిదిగా కోరి ఎన్నుకొనేది

మొట్టమొదటిది,
అత్యుత్తమమైనది
గ్రోమోర్
28-28-0

Coromandel gromor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003.
FDSH CFL 77/1/8

అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఉగాది సందర్భమున
మా బ్రాంచి హైదరాబాదులో
ప్రారంభిస్తున్నామని తెలియజేయుటకు సంతసిస్తున్నాము

*

సౌజన్య అడ్వర్టైజర్స్
గాంధీనగరం, విజయవాడ-3.

సోవియట్ నుండి భారజలాల సరఫరాపై చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 19

సోవియట్ నుండి భారతదేశానికి భార జల సరఫరాకు సంబంధించి రక్షణ కవచాలను ప్రస్తుతం రూపొందించడం జరుగుతున్నదని అధికార ప్రతినిధి ఒకరు తెలియచేశారు.

సోవియట్ నుండి భార జలాన్ని కొనుగోలు చేసే విషయంలో ఇబ్బందులు ఎదురయ్యాయన్న వార్తపై వ్యాఖ్యానిస్తూ సోవియట్ యూనియన్‌తో భారతదేశానికున్న అవగాహన ప్రకారం వివరాలు రూపొందించబడుతున్నాయని ఆ ప్రతినిధి తెలిపారు.

రాజస్థాన్‌లోని రెండవ రియాక్టర్‌కు ఈ ఒప్పందంపై సంప్రదింపులు జరుగుతున్నాయని తెలియచేశారు

సాంకేతిక విద్యకు రు. 1.5 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 18

దేశంలోని 13 ఇంజనీరింగ్ కళాశాలలు, 18 పాలిటెక్నిక్ కళాశాలలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రు. 1.5 కోట్ల కేంద్ర సాయం అందనున్నది.

సాంకేతిక విద్యకు ఇప్పటికే ఉన్న సౌకర్యాలు పెంచి, దాని ప్రమాణాలు మెరుగు చేసేందుకు వచ్చే రెండేళ్లలో కూడా ఇలాంటి సాయమిస్తామని అధికార ప్రకటన పేర్కొంది.

రేడియో

సోమవారం . మార్చి 21
శక 1898 ·· ఫాల్గుణ 30

హైదరాబాద్—ఎ

ప్రసారము I

6 00 వందేమాతరం, 6 10 భక్తి రంజని 6 55 ప్రకాశం జిల్లా సమాచార లేఖ, 8.30 ఈదర నాగిరాజు గానం 9 00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

ప్రసారము II

12 05 ప్రాథమిక పాఠశాలలకు 1.00 చిత్రసీమ. 2 10 ప్రసారసమాప్తి,

ప్రసారము III

5.15 ఈదర నాగరాజు, గానం 5.30 సంస్కృత పరిచయం, 6.10 పద్య సౌరభం. 8 00 మళ్ళీ విందాం 9.30 ఎన్. సి. వి. జగన్నాథాచార్యులు. గానం. 10 30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం, శుభోదయం, 6.05 దేశభక్తి గేయం, 6.55 జిల్లా సమాచార లేఖ 8 30 కొకుమాను పుష్పవతి దేవి; గానం, 9 00 ప్రసారసమాప్తి.

ప్రసారము II

11 45 చిత్రతరంగిణి; 1 00 పొన్నా. పొగడ. 1 05 చిత్రతరంగిణి; 2.10 చిత్రతరంగిణి 2.30 ప్రసారసమాప్తి.



మార్చి 25 విడుదల! ఉదయం ఆటతో
ఉగాది శుభాకాంక్షలతో
కళింగ యుద్ధంలో
సామ్రాట్ అశోకుడు
అశోక చక్రవర్తిగా
శివాజీ అపూర్వ నటన!
ఫ్రెండ్స్ & చిత్రకళా కంబైన్స్
రాజా కోరిన రోజా
ఈస్ట్‌మన్ కలర్
ఆంధ్ర పూర్ణా రిలీజ్ ✣ నైజాం. విజయా సురేష్
వాణిశ్రీ శివాజీగణేశన్
కలసి జంటగా నటించిన
రంగుల పండుగ!
NAVRANG
నిర్మాతలు : పెండ్యాల సత్యనారాయణమూర్తి దేవరకొండ నరసింహ అప్పారావు.
బి వి ఎస్ భాస్కరరావు. దర్శకత్వం : విజయన్.



తప్పు చేసిన మనిషిని
చట్టం శిక్షిస్తుంది-
కానీ ఆ శిక్షకూడా
సాధించలేని మార్పు
మంచితనం
సాధిస్తుందనే సత్యాన్ని
పి. పి. ఆర్. ప్రొడక్షన్స్
సీత గీతదాటితే
చిత్రంలో చూడండి!
మార్చి 25 ఉదయం ఆటతో విడుదల!
LAKSHMI PUBS
లక్ష్మీ ఫిలింస్



ఉగాది శుభాకాంక్షలతో అతి త్వరలో!
శ్రీ అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్
కథ: కాంతికృష్ణ దర్శకత్వం: కె.రాఘవేంద్రరావు
కల్పన
NAVRANG
కృష్ణా, గుంటూరు జిల్లాలు : వెరైటి పిక్చర్స్; తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి : శ్రీనివాస ఫిలింస్
డిస్ట్రిబ్యూటర్స్; సీడెడ్ : జయలక్ష్మి పిక్చర్స్; నైజాం : S. N. A P. రిలీజ్.

ఉగాది శుభాకాంక్షలతో
అతి త్వరలో!
మాయని మమతల
మధురాను బంధం
SREE VENKATARAMANA PICTURES
శ్రీ వెంకటరమణా పిక్చర్స్
జన్మజన్మల బంధం
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి B.A.
నిర్మాతలు: యల్. భాస్కరరావు M.com., యస్. కనకసుందరరావు
మైసూరు
N.Y.K. కంబైన్స్
కథ: పి లలిత మాటలు: మహారథి సంగీతం: కె.వి.మహదేవన్ ఛాయాగ్రహణం: [illegible] కూర్పు: నాయని మహేశ్వర రావు కళ: B. చలం నృత్యం: శీను అసోసియేట్ డైరెక్టర్స్: వల్లవరపు బ్రహ్మానందరావు, ముత్యాల సుబ్బయ్య